


RNI TELTEL/2024/89620

తెలంగాణ

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక




ప్రచురణ : తెలంగాణ | సంపుటి 02 | సంచిక 355 | సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు | పేజీలు - 08 | శనివారం 03 - అక్టోబర్ - 2026 | వెల రూ. 5 /-

## పాఠశాలల్లో అల్పాహార పథకం..

**- సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు**

- డిసెంబర్ 9న రాష్ట్రవ్యాప్తంగా అల్పాహార పథకం ప్రారంభం
- సెంట్రలైజ్డ్ కిచెన్ల ఏర్పాటుకు హరేకృష్ణ ఫౌండేషన్‌తో ఒప్పందాలు
- నాగర్‌కర్నూల్, వికారాబాద్‌లలో వంటశాలల కోసం ముందుకొచ్చిన ప్రైవేటు సంస్థలు
- నవంబర్ 30 కల్లా ఏర్పాట్లు పూర్తి చేయాలని సీఎం రేవంత్ ఆదేశం
- ఆహార నాణ్యత పర్యవేక్షణకు కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేయాలని సూచన



**నేటి శుభోదయ, హైదరాబాద్ :** ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం అమలు చేయనున్న అల్పాహార పథకం ఏర్పాట్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేగవంతం చేశారు. డిసెంబర్ 9వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకాన్ని ప్రారంభించేందుకు వీలుగా నవంబర్ 30 నాటికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ పథకంలో భాగంగా సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ల ఏర్పాటుకు సంబంధించిన ఒప్పందాలు నేడు ముఖ్యమంత్రి సమక్షంలో జరిగాయి. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో, అత్యాధునిక వంటశాలల ఏర్పాటుకు హరేకృష్ణ ఫౌండేషన్‌కు మద్దతుగా జున్నా సోలార్ సిస్టమ్స్, చైన్ ల్యాబ్స్ ఇండియా సంస్థలు ముందుకొచ్చాయి. నాగర్‌కర్నూల్‌లో కిచెన్ ఏర్పాటుకు జున్నా సోలార్ సిస్టమ్స్ తరపున సీఎండీ శేఖర్ రెడ్డి, సీఈఓ అనిల్ బాబు రూ. 5.17 కోట్ల చెక్కును, వికారాబాద్‌లో కిచెన్ ఏర్పాటుకు చైన్ ల్యాబ్స్ ఇండియా తరపున ప్రతినిధి డి. సుమంత్, వైస్ ప్రెసిడెంట్ బుగత సంతోష్ కుమార్ రూ. 4 కోట్ల చెక్కును ముఖ్యమంత్రి చేతుల మీదుగా హరేకృష్ణ ఫౌండేషన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ .....

» 2

## తెలంగాణలో భారీగా పెరిగిన ఆటో ఛార్జీలు..
## 12 ఏళ్ల తర్వాత పెంపు

- తెలంగాణలో 12 ఏళ్ల తర్వాత సవరించిన ఆటో ఛార్జీలు
- కనీస ఛార్జీ రూ. 30, ఆ తర్వాత కిలోమీటరుకు రూ. 14 గా నిర్ధారణ
- రాత్రి 11 నుంచి ఉదయం 5 వరకు ఒకటిన్నర రెట్లు అధిక ఛార్జీ



» 2

## గాంధీకి వ్యతిరేకంగా ఉన్న గాడ్సే భావజాలాన్ని తిప్పికొట్టాలి : భట్టి విక్రమార్క

- గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి
- గాడ్సే భావజాలాన్ని ప్రతిఒక్కరూ తిప్పికొట్టాలని పిలుపు
- వివక్ష లేని సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టీకరణ



» 2

## కొడంగల్‌లో సభతో రేవంత్ రెడ్డికి చెమటలు పట్టిస్తాం

**- తలసాని**



- కొడంగల్‌లో బీఆర్ఎస్ సభ పెడతామన్న తలసాని
- సిరిసిల్లలో బలప్రదర్శన చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్న
- ఖైరతాబాద్ ఉపఎన్నికలో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని ధీమా

**నేటి శుభోదయ, హైదరాబాద్ :** తెలంగాణలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య రాజకీయ పోరు మరింత తీవ్రమైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గమైన కొడంగల్‌లోనే భారీ బహిరంగ సభ నిర్వహించి, కాంగ్రెస్ ప్రభుత్వానికి సవాల్ విసురుతామని బీఆర్ఎస్ ప్రకటించింది. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "కొడంగల్‌లో మేము పెట్టబోయే సభతో ముఖ్యమంత్రికి చెమటలు పట్టిస్తాం" అని .......

» 2



## ఇద్దరు పాక్ చొరబాటుదారులను కాల్చి చంపిన బీఎస్ఎఫ్ బలగాలు

- పంజాబ్ సరిహద్దులో ఇద్దరు పాకిస్థానీ చొరబాటుదారులు హతం
- టార్న్ టారన్ జిల్లాలో చొరబాటు యత్నాన్ని భగ్నం చేసిన బీఎస్ఎఫ్
- హెచ్చరికలు పట్టించుకోకపోవడంతో కాల్పులు జరిపిన దళాలు

» 2

## రాష్ట్రంలో విద్యుత్ కొరత ఉండదు

**- మంత్రి కోమటిరెడ్డి హామీ**

- ఇతర రాష్ట్రాల నుంచి 19,000 మెగావాట్ల విద్యుత్ కొనుగోలు చేస్తున్నట్లు వెల్లడి
- యాదాద్రి థర్మల్ ప్లాంట్‌ను పూర్తిస్థాయిలో నడిపేందుకు ప్రయత్నాలు
- కరవు పరిస్థితులపై ప్రతిపక్షాలు ఆనందపడుతున్నాయని విమర్శ



వివరాలు 2 లో

## గాంధీ జయంతి వేళ.. కాంగ్రెస్, బీఆర్ఎస్‌పై బండి సంజయ్ ఫైర్

- గాంధీ ఆరాధించిన రాముడు ధనికుల దేవుడా అని కాంగ్రెస్‌ను నిలదీత
- గాంధీ ఆశయాలను ప్రధాని మోదీ నెరవేరుస్తున్నారని, నిజమైన వారసులు బీజేపీయేనని వ్యాఖ్య
- ఓటమి తర్వాత ఫామ్‌హౌస్‌కే పరిమితమైన కేసీఆర్‌పై ఘాటు విమర్శలు



» 2



ముంబైలో పోటాపోటీ నిరసనలు..

## సీజేపీకి వ్యతిరేకంగా 'జెన్ నెక్ట్స్ ' ఆందోళన

- సీఈసీ రాజీనామాను డిమాండ్ చేస్తూ ముంబైలో కాక్రోచ్ జనతా పార్టీ ఆందోళన
- సీజేపీకి వ్యతిరేకంగా 'జెన్ నెక్ట్స్ ముంబై' గ్రూప్ కౌంటర్ నిరసన
- పోటాపోటీ ప్రదర్శనలతో ముంబైలో ఉద్రిక్త వాతావరణం
- సోషల్ మీడియాలోనూ ఇరువర్గాల మద్దతుదారుల మధ్య మాటల యుద్ధం

» 2



## హైదరాబాద్‌లో సంతోషిమాత విగ్రహంపై కర్రలతో దాడి

- హైదరాబాద్‌లోని సంతోషిమాత ఆలయంలో విగ్రహంపై దాడి
- పూజలు చేస్తుండగా కర్రలతో విగ్రహాన్ని కొట్టిన ఆగంతుకుడు
- నిందితుడిని అదుపులోకి తీసుకున్న చైతన్యపురి పోలీసులు
- ఘటనను ఖండించిన బీజేపీ నేతలు, దిల్‌సుఖ్‌నగర్‌లో ఆందోళన

» 2

## టీజీ ట్రాన్స్‌కోలో 26% వాటాల విక్రయాన్ని ఆపాలి

**- రాహుల్ గాంధీ కి హరీష్ రావు లేఖ**

- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి హరీశ్ రావు లేఖ
- టీజీ ట్రాన్స్‌కోలో 26% వాటాల విక్రయాన్ని ఆపాలని వినతి
- ఇది విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణకు తొలి అడుగని ఆందోళన
- కాంగ్రెస్ జాతీయ విధానాలకు ఇది విరుద్ధమని లేఖలో ప్రస్తావన



**నేటి శుభోదయ, డెస్క్ :** తెలంగాణలోని కీలక విద్యుత్ రంగ సంస్థల్లో వాటాల విక్రయం లేదా ప్రైవేటీకరణ ప్రయత్నాలను అడ్డుకోవాలని కోరుతూ బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి లేఖ రాశారు. టీజీ ట్రాన్స్‌కోలో 26 శాతం వాటాలను ఐపీఓ ద్వారా విక్రయించి నిధులు సమీకరించాలన్న రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంలో కాంగ్రెస్ జాతీయ నాయకత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజాధనంతో నిర్మితమైన టీజీ ట్రాన్స్‌కో, రాష్ట్ర విద్యుత్ సరఫరా వ్యవస్థకు వెన్నెముక వంటిదని హరీశ్ రావు తన లేఖలో పేర్కొన్నారు. వేలాది కిలోమీటర్ల మేర విస్తరించిన విద్యుత్ లైన్లు, హై-వోల్టేజ్ సబ్‌స్టేషన్లతో కూడిన ఈ సంస్థ అత్యంత విలువైన ఆస్తి అని .....

2

## పాఠశాలల్లో అల్పాహార పథకం

**మొదటిపేజీ తరువాయి..** విద్యార్థులకు అందించే ఆహారంలో కేలరీలను లెక్కించేందుకు ప్రత్యేక యాప్‌లను వినియోగించాలని సూచించారు. స్థానిక ఆహారపు అలవాట్లకు అనుగుణంగా మెనూ ఉండాలని, ఆహార నాణ్యతను నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం దీర్ఘకాలం కొనసాగేలా సెంట్రల్ కిచెన్లను కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానించాలని ఆదేశించారు. విద్యార్థుల్లో పోషకాహారం విలువలను పెంచి, హాజరుశాతాన్ని మెరుగుపరచడమే ఈ పథకం ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, హరేకృష్ణ ఫౌండేషన్ ప్రతినిధి సత్య గౌర చంద్రదాస్ స్వామీజీ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో విద్యుత్ కొరత ఉండదు

### - మంత్రి కోమటిరెడ్డి హామీ

**మొదటిపేజీ తరువాయి..** తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ కొరత లేకుండా ప్రజలకు నిరంతరాయంగా సరఫరా అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి భరోసా ఇచ్చారు. కరెంట్ కష్టాలు తలెత్తకుండా ప్రభుత్వం అప్రమత్తంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న అనంతరం, నల్గొండలోని తన క్యాంప్ కార్యాలయంలో మంత్రి మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నప్పటికీ, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఇతర రాష్ట్రాల నుంచి 19,000 మెగావాట్లకు పైగా విద్యుత్‌ను కొనుగోలు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గురువారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో సుమారు ఐదు గంటల పాటు విద్యుత్, కరవు పరిస్థితులపైనే కూలంకషంగా చర్చించినట్లు తెలిపారు. గతంలో తాను సబ్‌స్టేషన్లలోని లాగ్‌బుక్‌లను తనిఖీ చేసినప్పుడు, కొందరు ఆపరేటర్లు విద్యుత్ సరఫరాలో జరుగుతున్న వ్యత్యాసాలను అంగీకరించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌ను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. సింగరేణి బొగ్గు లింకేజీ, నైనీ బ్లాక్ సమస్యలను సత్వరమే పరిష్కరించి, బొగ్గు సరఫరాను పునరుద్ధరించేలా ప్రత్యేక దృష్టి సారించమన్నారు. నల్గొండ నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యమంత్రి ద్వారా నియోజకవర్గానికి 5,000 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. రాష్ట్రంలో కరవు పరిస్థితులు నెలకొనడంపై ప్రతిపక్షాలు రాజకీయానందం వ్యక్తం చేస్తున్నాయని ఆయన విమర్శించారు. రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులే విజయం సాధిస్తారని కోమటిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

## ఇద్దరు పాక్ చొరబాటుదారులను కాల్చి చంపిన బీఎస్ఎఫ్ బలగాలు

**మొదటిపేజీ తరువాయి..** పంజాబ్‌లోని అంతర్జాతీయ సరిహద్దు వెంబడి ఇద్దరు పాకిస్థానీ చొరబాటుదారులను సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) ఈరోజు కాల్చి చంపింది. భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించేందుకు వారు చేసిన ప్రయత్నాన్ని బీఎస్ఎఫ్ దళాలు సమర్థవంతంగా భగ్నం చేశాయి. ఈ ఘటనలో మరో చొరబాటుదారుడు పాకిస్థాన్ వైపు తిరిగి పారిపోయినట్లు అధికారులు తెలిపారు. వివరాల్లోకి వెళితే, టార్న్ టారన్ జిల్లాలోని ఖల్రా సెక్టార్ పరిధిలో ఉన్న రాజోకే బోర్డర్ అవుట్‌పోస్ట్ (బీఓపీ) సమీపంలో ఈ ఘటన జరిగింది. పాకిస్థాన్ వైపు నుంచి ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పదంగా భారత భూభాగం వైపు వస్తుండటాన్ని బీఎస్ఎఫ్ సిబ్బంది గుర్తించారు. వెంటనే అప్రమత్తమైన దళాలు, ముందుకు రావొద్దని వారిని హెచ్చరించాయి. అయితే, పలుమార్లు హెచ్చరించినా వారు పట్టించుకోకుండా ముందుకు సాగడంతో బీఎస్ఎఫ్ కాల్పులు జరిపింది. ఈ కాల్పుల్లో ఇద్దరు అక్కడికక్కడే మరణించారు. మరణించిన వారిని ఇంకా అధికారికంగా గుర్తించలేదు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం పంజాబ్ పోలీసులకు అప్పగించారు. ఈ ఘటనపై స్థానిక పోలీసులతో కలిసి బీఎస్ఎఫ్ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ఘటనా స్థలంలో సోదాలు కొనసాగుతున్నాయి.

## హైదరాబాద్‌లో సంతోషిమాత విగ్రహంపై కర్రలతో దాడి

**మొదటిపేజీ తరువాయి..** హైదరాబాద్‌లోని చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. భవానీ నగర్ కాలనీలోని శ్రీ సంతోషిమాత ఆలయంలో శుక్రవారం ఉదయం పూజలు జరుగుతుండగా ఒక వ్యక్తి అమ్మవారి విగ్రహంపై దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనతో భక్తులు, స్థానికులు తీవ్ర దిగ్భ్రాంతికి, ఆందోళనకు గురయ్యారు. వివరాల్లోకి వెళితే, ఆలయంలో పూజలు నిర్వహిస్తుండగా ఒక వ్యక్తి లోపలికి ప్రవేశించాడు. నేరుగా గర్భగుడిలోకి వెళ్లి తన చేతిలోని కర్రలతో విగ్రహంపై దాడి చేయడం ప్రారంభించాడు. ఈ హఠాత్పరిణామంతో భయాందోళనకు గురైన భక్తులు కేకలు వేశారు. వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలానికి చేరుకున్న చైతన్యపురి ఇన్‌స్పెక్టర్ సైదులు, ఎల్బీ నగర్ ఏసీపీ రవీంద్ర రెడ్డి నిందితుడిని అదుపులోకి తీసుకుని, పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆలయ ఛైర్మన్ శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. నిందితుడిని మహమ్మద్ అన్సారీగా పోలీసులు గుర్తించారు. అతను కొంతకాలంగా మానసిక సమస్యలతో బాధపడుతూ చికిత్స పొందుతున్నట్లు పోలీసు వర్గాల సమాచారం. నిందితుడు గర్భగుడిలోకి వెళ్లి విగ్రహంపై దాడి చేస్తున్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఈ ఘటనపై బీజేపీ నేతలు తీవ్రంగా స్పందించారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసులు నామమాత్రపు కేసు నమోదు చేశారని ఆరోపిస్తూ రంగారెడ్డి అర్బన్ బీజేపీ అధ్యక్షుడు వాణిపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి తదితరులు దిల్‌సుఖ్‌నగర్ ప్రధాన రహదారిపై ధర్నాకు దిగారు. ఆలయాలకు పూర్తిస్థాయిలో రక్షణ కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ క్రమంలో ఆందోళనకారుల్లో కొందరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం ఈ ఘటనపై పోలీసులు పూర్తిస్థాయిలో దర్యాప్తు జరుపుతున్నారు.

## తెలంగాణలో భారీగా పెరిగిన ఆటో ఛార్జీలు..

### 12 ఏళ్ల తర్వాత పెంపు

**మొదటిపేజీ తరువాయి..** తెలంగాణలో సామాన్యులపై మరో భారం పడింది. రాష్ట్రవ్యాప్తంగా ఆటో రిక్షా ఛార్జీలను పెంచుతూ రవాణా శాఖ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. దాదాపు 12 ఏళ్ల విరామం తర్వాత ఈ ఛార్జీలను సవరించడం గమనార్హం. నూతన ఛార్జీల ప్రకారం, కనీస ఛార్జీని (తొలి 1.6 కిలోమీటర్లకు) రూ.30గా నిర్ణయించారు. ఆ తర్వాత ప్రయాణించే ప్రతి అదనపు కిలోమీటరుకు రూ.14 చొప్పున వసూలు చేయనున్నారు. ఈ ఉత్తర్వుల ప్రకారం, రాత్రి సమయ ఛార్జీలను కూడా సవరించారు. రాత్రి 11 గంటల నుంచి తెల్లవారుజామున 5 గంటల మధ్య సాధారణ ఛార్జీపై ఒకటిన్నర రెట్లు అధికంగా వసూలు చేస్తారు. ప్రయాణికుల కోసం వేచి ఉండే సమయానికి (వెయిటింగ్ ఛార్జీలు) నిమిషానికి 75 పైసలుగా ఖరారు చేశారు. ప్రస్తుతం ఉన్న డిజిటల్ మీటర్లను కొత్త ఛార్జీలకు అనుగుణంగా మార్చుకునేందుకు ఆటో డ్రైవర్లకు మూడు నెలల గడువు ఇచ్చారు. ఈలోగా పాత, కొత్త ఛార్జీల వివరాలతో కూడిన టారిఫ్ కార్డులను ఆటోల్లో తప్పనిసరిగా ప్రదర్శించాలని ప్రభుత్వం ఆదేశించింది. చివరిసారిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ హయాంలో 2014 ఫిబ్రవరిలో ఆటో ఛార్జీలను సవరించారు. వాహనాల కొనుగోలు వ్యయం, ఇంధన ధరలు, నిర్వహణ ఖర్చులు, బీమా, డ్రైవర్ల జీవన వ్యయం పెరిగిన నేపథ్యంలో ఛార్జీలు పెంపును సిఫారసు చేస్తూ ప్రభుత్వ నియమించిన కమిటీ నివేదిక సమర్పించింది. ఈ సిఫారసుల మేరకే ప్రభుత్వం తాజా నిర్ణయం తీసుకుంది.

## టీజీ ట్రాన్స్‌కోలో 26% వాటాల విక్రయాన్ని ఆపాలి

### - రాహుల్ గాంధీ కి హరీష్ రావు లేఖ

**మొదటిపేజీ తరువాయి..** వివరించారు. ట్రాన్స్‌కోలో ప్రైవేట్ వాటాలకు అనుమతినిస్తే, భవిష్యత్తులో టీజీ జెన్‌కో, సింగరేణి, డిస్కమ్‌ల ప్రైవేటీకరణకు కూడా ఇది మార్గం సుగమం చేస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం కాంగ్రెస్ పార్టీ 2019 ఎన్నికల మేనిఫెస్టో, 2023 రాయ్‌పూర్ తీర్మానాలకు విరుద్ధమని హరీశ్ రావు ప్రశ్నించారు. వ్యూహాత్మకంగా ప్రాధాన్యత లేని, నష్టాల్లో ఉన్న సంస్థల్లో మాత్రమే పెట్టుబడుల ఉపసంహరణకు కట్టుబడి ఉన్నామని గతంలో కాంగ్రెస్ ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం ఎల్ఐసీ వంటి సంస్థలను ప్రైవేటీకరిస్తుంటే తీవ్రంగా వ్యతిరేకించిన కాంగ్రెస్, రాష్ట్రంలో అధికారంలోకి రాగానే అందుకు భిన్నంగా వ్యవహరించడం ద్వంద్వ ప్రమాణాలకు నిదర్శనమని నిలదీశారు. విద్యుత్ సంస్థల యాజమాన్య హక్కులపై ప్రభుత్వం వెంటనే స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కాగా, ప్రైవేటీకరణ, వాటాల విక్రయం లేదా పబ్లిక్ ఇష్యూపై ఇప్పటి వరకు ఎలాంటి తుది నిర్ణయం తీసుకోలేదని టీజీ ట్రాన్స్‌కో వర్గాలు వెల్లడించాయి.

## కొడంగల్‌లో సభతో రేవంత్ రెడ్డికి చెమటలు పట్టిస్తాం - తలసాని

**మొదటిపేజీ తరువాయి..**
ఆయన హెచ్చరించారు. సిద్దిపేటలో సీఎం రేవంత్ రెడ్డి సభ ముగిసిన తర్వాత కొడంగల్‌లో బీఆర్ఎస్ సభ ఉంటుందని తలసాని స్పష్టం చేశారు. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి... బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నియోజకవర్గమైన సిరిసిల్లలో సభ నిర్వహించడాన్ని ఆయన ప్రస్తావించారు. సిరిసిల్ల ఏమైనా పక్క రాష్ట్రంలో ఉందా? అని ప్రశ్నిస్తూ... సిరిసిల్లలో బలప్రదర్శన చేయాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. ఆ సభ వల్ల సీఎంకు రాజకీయంగా నష్టమే జరిగిందని అన్నారు. ఇదే సందర్భంగా, ఖైరతాబాద్ ఉపఎన్నికపై తలసాని పూర్తి ధీమా వ్యక్తం చేశారు. ఆ ఎన్నికలో బీఆర్ఎస్ వందకు వంద శాతం గెలుస్తుందని జోస్యం చెప్పారు. పార్టీ మారిన దానం నాగేందర్‌పై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని, ఈసారి ఓటింగ్ శాతం కూడా పెరుగుతుందని అన్నారు. డబ్బులు ఇచ్చినా ప్రజలు కాంగ్రెస్‌కు ఓటు వేయరని వ్యాఖ్యానించారు. అసెంబ్లీ నుంచి తమ పార్టీ ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయడాన్ని కూడా తలసాని తప్పుబట్టారు. సభలో తాము చేయని దానికి, బయట జరిగిన వివాదానికి స్పీకర్‌కు ఏం సంబంధమని ఆయన ప్రశ్నించారు.

## ముంబైలో పోటాపోటీ నిరసనలు.. సీజేపీకి వ్యతిరేకంగా 'జెన్ నెక్ట్స్ ' ఆందోళన

**మొదటిపేజీ తరువాయి..**
ముంబైలో శుక్రవారం ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఓవైపు నిరసనలు చేపట్టగా, మరోవైపు ఆ పార్టీకి వ్యతిరేకంగా 'జెన్ నెక్ట్స్ ముంబై' బృందం కౌంటర్ ప్రదర్శన నిర్వహించింది. ఈ పోటాపోటీ ఆందోళనల కారణంగా నగరంలోని పలు ప్రాంతాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గాంధీ జయంతి సందర్భంగా సీఈసీ రాజీనామాను డిమాండ్ చేస్తూ దేశవ్యాప్త నిరసనలకు సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే పిలుపునిచ్చారు. ఈ క్రమంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద, ముంబైలోని శివాజీ పార్క్ పరిసర ప్రాంతాల్లో ఆందోళనలు జరిగాయి. తమ నిరసనకు ప్రజలు మద్దతు ప్రకటించాలని పార్టీ ప్రతినిధి సౌరవ్ దాస్ విజ్ఞప్తి చేశారు. వీరికి ప్రతిగా జెన్ నెక్ట్స్ ముంబై సభ్యులు అంబేద్కర్ విగ్రహం వద్ద శాంతియుతంగా నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఒక నిరసనకారుడు మాట్లాడుతూ, "అభిజీత్ దీప్కే వంటి వ్యక్తులు రాజ్యాంగాన్ని అస్థిరపరచాలని చూస్తున్నారు. కానీ రాజ్యాంగాన్ని ఎలా కాపాడుకోవాలో, ఎలా గౌరవించాలో మాకు తెలుసు. అందుకే మేం బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్నాం. కాక్రోచ్ జనతా పార్టీ వైఖరిని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోం" అని స్పష్టం చేశారు. ఈ పోటాపోటీ ప్రదర్శనల ప్రభావంతో సోషల్ మీడియాలోనూ ఇరు వర్గాల మద్దతుదారుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. కొందరు జెన్ నెక్ట్స్ మద్దతుదారులు సీజేపీ సభ్యులను 'దిమాగీ నక్సల్స్'గా అభివర్ణించగా, జెన్ నెక్ట్స్ నిరసనల వెనుక బీజేపీ హస్తం ఉందని సీజేపీ వర్గాలు ఆరోపించాయి. పరిస్థితి అదుపు తప్పకుండా పోలీసులు, భద్రతా బలగాలు భారీగా మోహరించాయి. ఓటర్ల జాబితా సవరణ అంశంపై ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా సీజేపీ చేస్తున్న ప్రచారం ఏ స్థాయిలో విభేదాలకు దారితీసిందో ఈ ఘటనలు అద్దం పడుతున్నాయి.

## గాంధీకి వ్యతిరేకంగా ఉన్న గాడ్సే భావజాలాన్ని తిప్పికొట్టాలి : భట్టి విక్రమార్క

**మొదటిపేజీ తరువాయి..**
గాంధీ జయంతిని పురస్కరించుకుని జాతిపిత మహాత్మా గాంధీకి తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఘన నివాళులర్పించారు. గాంధీజీ ఆశయాల స్ఫూర్తితోనే రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని, వివక్ష లేని సమాజ నిర్మాణమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. గాడ్సే భావజాలాన్ని వ్యాప్తి చేస్తూ, స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రను వక్రీకరించేందుకు జరుగుతున్న ప్రయత్నాలను ప్రతి ఒక్కరూ ఐక్యంగా తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో టీపీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన గాంధీ జయంతి వేడుకల్లో ఉపముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి ఆయన శ్రద్ధాంజలి ఘటించారు. సత్యం, అహింస, శాంతి మార్గాల ద్వారా దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించేలా చేసిన గాంధీజీ ఆశయాలు సదా స్ఫూర్తిదాయకమని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ, గాంధీజీ చూపిన మార్గంలోనే తమ ప్రభుత్వం పయనిస్తోందని పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా విద్యార్థులందరికీ అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో విద్యను అందించాలనే ఉద్దేశంతో 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల'ను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. వివక్షకు తావులేని సమసమాజ నిర్మాణమే ప్రజా పాలన అంతిమ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.

## గాంధీ జయంతి వేళ.. కాంగ్రెస్, బీఆర్ఎస్‌పై

## బండి సంజయ్ ఫైర్

**మొదటిపేజీ తరువాయి..** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ శుక్రవారం గాంధీ జయంతి వేడుకల సందర్భంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జమ్మికుంటలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. గాంధీ వారసత్వం తమదేనని చెప్పుకునే నైతిక అర్హత ఆ పార్టీలకు లేదని ఆయన విమర్శించారు. శ్రీరాముడిని "ధనికుల దేవుడు"గా అభివర్ణించిన కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. నిత్యం 'రామ' నామాన్ని జపించిన గాంధీ ఆరాధించిన రాముడు, కేవలం ధనికులకే దేవుడా, లేక ప్రజలందరి దేవుడా? అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా కాంగ్రెస్ నేతలను బండి సంజయ్ ప్రశ్నించారు. గాంధీజీ సత్యం, ధర్మం, న్యాయంతో కూడిన సనాతన ధర్మాన్ని పాటించారని ఆయన గుర్తుచేశారు. ప్రస్తుత కాంగ్రెస్, వారసత్వ రాజకీయాలు, అవినీతి, హిందూత్వ వ్యతిరేకత విధానాలతో నడిచే "ఇటలీ నేషనల్ కాంగ్రెస్" అని, దీనిని నడిపిస్తున్నది "డూప్లికేట్ గాంధీ కుటుంబం" అని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, ప్రజల దృష్టిని మళ్లించేందుకే హిందూ సమాజాన్ని విభజించే కుట్రలు చేస్తోందని విమర్శించారు. మరోవైపు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై కూడా బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ఫామ్‌హౌస్‌కే పరిమితమై గాంధీ, అంబేద్కర్ వంటి జాతీయ నేతల జయంతి కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారని విమర్శించారు. ఎన్నికల్లో ఓటమి అనంతరం ప్రజా జీవితానికి దూరమైన కేసీఆర్, ప్రపంచంలోనే అత్యంత అహంకారపూరిత నాయకుడని దుయ్యబట్టారు. గాంధీ కలలు కన్న రామరాజ్యం, స్వచ్ఛ భారత్ వంటి ఆశయాలను ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం నెరవేరుస్తోందని, గాంధీకి నిజమైన వారసులు తామేనని ఆయన స్పష్టం చేశారు. త్వరలో జరగనున్న ఖైరతాబాద్ అసెంబ్లీ ఉపఎన్నికను ప్రస్తావిస్తూ, ఈ ఎన్నిక రావడానికి కాంగ్రెస్ పార్టీయే కారణమని సంజయ్ ఆరోపించారు. ఆ నియోజకవర్గంలోని 2 లక్షల మంది హిందూ ఓటర్లను విస్మరించి, కేవలం 32,000 ముస్లిం ఓట్లపైనే కాంగ్రెస్ ఆశలు పెట్టుకుందని విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కలిసినా ప్రజలు వారిని తిరస్కరిస్తారని, ఖైరతాబాద్‌లో హిందూ ఓటర్లను ఏకం చేసి బీజేపీని గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. "డబుల్ ఇంజిన్" సర్కారుతోనే తెలంగాణ సమగ్రాభివృద్ధి సాధ్యమని ఆయన పునరుద్ఘాటించారు.

# ఉద్యమకారులకు ప్రభుత్వం న్యాయం చేస్తుంది

- ఉద్యమకారులను గుర్తించడానికి ప్రభుత్వం కమిటీ నియమించింది
- ఇప్పటికే పలు సమావేశాలు నిర్వహించారు
- ఇప్పటికే పలు సమావేశాలు నిర్వహించారు
- కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్

**కూకట్పల్లి, అక్టోబర్ 02, నేటి శుభోదయ :** తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం న్యాయం చేస్తుందని కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ స్నేహ వేదిక ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం వద్ద నిరాహార దీక్ష చేశారు. తెలంగాణ స్నేహ వేదిక అధ్యక్షుడు కక్కర్ల మధు గౌడ్, హైమావతి, రాంప్రసాద్, గణేష్, రాజయ్య, పద్మ, చిట్టిబాబు, డాకూరి శ్రీనివాస్, చంద్రశేఖర్, గుండు శేఖర్, వాసు, రవితేజలకు పూల మాలలు వేసి దీక్షను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడానికి కమిటీని ఏర్పాటు చేసిందని ఆ కమిటీ ఉద్యమకారులను గుర్తించేందుకు సమావేశాలు ఏర్పాటు చేసిందన్నారు. త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన 250 చదరపు గజాల స్థలాన్ని ఉద్యమకారులకు ఇస్తుందన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కక్కెర్ల మధు గౌడ్ మాట్లాడుతూ ఇప్పుడున్న ప్రభుత్వం ఉద్యమ కార్లను గుర్తించ డమే కాకుండా 250 గజాల ఇండ్ల స్థలం, పెన్షన్, గౌరవ స్థానం కల్పిస్తామని ఒక్క కమిటీ కూడా వేశారు అని అన్నారు. బతికి ఉన్నప్పుడే హామీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కూకట్



పల్లి జేఏసీ చైర్మన్ విద్య వెంకట్ మాట్లాడుతూ ఉద్యమకారులను గుర్తించడానికి రాష్ట్ర ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. వీలైనంత త్వరగా ఉద్యమకారులకు ఇచ్చిన ఆమెని నెరవేర్చాలని కోరారు. బిజెపి నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, జేఏసీ నాయకులు డి శ్రీనివాసులు, ఝాన్సీ, సముద్రాల కిరణ్, నరసింహ, జస్వంత్ పి. రవీందర్ రెడ్డి లు సంఘీభావం తెలిపారు.

# గాంధీజీ సిద్ధాంతాలు సమాజానికి మార్గదర్శకం: కలెక్టర్ అంకిత్.



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 02, నేటి శుభోదయ :** మహాత్మా గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాల్లో ప్రతి ఒక్కరూ పయనించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఐడీఓసీలో గాంధీ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్‌తో కలిసి గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సత్యాగ్రహం, అహింసా మార్గాలతో స్వాతంత్ర్య సాధనకు గాంధీజీ మార్గం సుగమం చేశారని తెలిపారు. ఆయన సిద్ధాంతాలు నేటికీ సమాజానికి మార్గదర్శకమని అన్నారు. యువత క్రమశిక్షణ, నిజాయితీ, సేవాభావం, సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని సూచించారు. స్వచ్ఛత, పారదర్శకత, మానవతా విలువలను పాటిస్తూ గాంధీజీ కలలుగన్న సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విద్యాచందన, సీపీఓ సునీత, ఏవో అనంత రామకృష్ణ, డీపీవో అనూష, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎల్‌నినోతో ఏర్పడిన కరువు పరిస్థితుల నేపథ్యంలో వ్యవసాయ కూలీలకు ఉపాధి పెంపు కోసం కేంద్రం రూ.2 లక్షల కోట్లు కేటాయించాలి

- ఏఐపీకెఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ రమేష్

**నిజామాబాద్ రూరల్ సిరికొండ, అక్టోబర్ 02, నేటి శుభోదయ :** వర్షాభావ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావంతో గ్రామీణ ప్రాంతాల్లో కరువు పరిస్థితులు ఏర్పడుతున్న నేపథ్యంలో వ్యవసాయ కార్మికులకు ఉపాధి కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం వెంటనే రూ.2 లక్షల కోట్లు అదనంగా కేటాయించాలని ఏఐపీకెఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ రమేష్★ డిమాండ్ చేశారు. కేంద్రం ప్రభుత్వం ఉపాధి హామీ పథకం నిర్వీర్యం చేయడాన్ని నిరసిస్తూ సిరికొండ మండల కేంద్రం లో గాంధీ విగ్రహం కు అఖిల భారత ప్రగతి శీల వ్యవసాయ కార్మిక సంఘం (AIPKMS ) ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన తెలిపి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, కరువు పరిస్థితుల కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కార్మికులకు ఉపాధి అవకాశాలు తగ్గుతున్నాయని పేర్కొన్నారు. పని కోరుతున్న ప్రతి గ్రామీణ కుటుంబానికి ఉపాధి హామీ పనులు కల్పించాలని డిమాండ్ చేశారు.వారు ప్రధానంగా ఈ క్రింది డిమాండ్లను ముందుకు తెచ్చారు:ఉపాధి హామీ పనులకు కేంద్ర ప్రభుత్వం అదనంగా రూ.2 లక్షల కోట్లు కేటాయించాలి.పని కోరిన ప్రతి గ్రామీణ కార్మికుడికి ఉపాధి కల్పించాలి.సంవత్సరానికి 200 రోజుల పని కల్పించాలి.ఉపాధి హామీ కూలీని రోజుకు రూ.700కు పెంచాలి.రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు గ్రామీణ ప్రాంతాల్లో 150 రోజుల ఉపాధి కల్పించాలి.రాష్ట్రంలో ఉపాధి హామీ కూలీని రోజుకు రూ.600కు పెంచాలి.ఇందిరమ్మ భరోసా పథకం కింద సంవత్సరానికి రూ.12,000 వెంటనే అమలు చేయాలి.అందులో భాగంగానే ఈ డిమాండ్ల సాధన కోసం అక్టోబర్ 2న దేశవ్యాప్తంగా చేపట్టే నిరసన కార్యక్రమాల్లో ఏఐపీకెఎంఎస్ పాల్గొంటుం



దని వారు తెలిపారు. వ్యవసాయ కార్మికుల సమస్యలపై జరిగే ఈ ఆందోళనలను జయప్రదం చేయాలని, అక్టోబర్ 2న వ్యవసాయ కార్మికులు పెద్ద సంఖ్యలో నిరసన కార్యక్రమాల్లో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.కార్యక్రమం లో AIUKS జిల్లా ప్రధాన కార్యదర్శి B బాబన్న,సహాయ కార్యదర్శి R దామోదర్, AIPKMS జిల్లా నాయకులు బాల్ రెడ్డి, రాజ పండరి, నాగన్న, షాదుల్లా, బట్టు సాయిలు, రాజ్ పాల్ రెడ్డి, చిన్న రాజన్న, పాల్గొన్నారు

# వైద్యుల టీమ్ వర్క్‌తో తల్లి, కవలలకు పునర్జన్మ!




**మణుగూరు, అక్టోబర్ 02, నేటి శుభోదయ :** వైద్యులు, 108 సిబ్బంది సమన్వయంతో వ్యవహరించి ఒకే కుటుంబంలో ముగ్గురి (తల్లి, కవల పిల్లలు) ప్రాణాలను కాపాడారు.పగడేరు పంచాయతీకి చెందిన గర్భిణి బాడిషా భీమా మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రిలో మొదటి శిశువుకు సాధారణ ప్రసవం ద్వారా జన్మనిచ్చారు. అయితే రెండో శిశువు ప్రసవం క్లిష్టంగా మారడంతో, సూపరింటెండెంట్ డాక్టర్ రామకృష్ణ, నర్సింగ్ సిబ్బంది అప్రమత్తమై అర్ధరాత్రి 108 వాహనంలో ఆమెను భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు.అక్కడ డాక్టర్ మల్లేష్ బృందం తక్షణమే అత్యవసర సిజేరియన్ చేసి తల్లి, రెండో శిశువును సురక్షితంగా కాపాడారు. సకాలంలో స్పందించి ఒక కుటుంబంలో వెలుగులు నింపిన వైద్య బృందానికి, 108 సిబ్బందికి సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నే రవి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# బాపూజీ మార్గంలో సేవా సంకల్పం.

- ఏఐపీకెఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ రమేష్

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 02, నేటి శుభోదయ :** మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా భద్రాచలం మార్కెట్ సెంటర్‌లోని గాంధీజీ విగ్రహం వద్ద వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు వనమా కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ చారుగుళ్ల శ్రీనివాస్, ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, పట్టణ సర్పంచ్ పూనెం కృష్ణ తదితరులు గాంధీజీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ సత్యం, అహింస, నిస్వార్థ సేవ వంటి గాంధేయ సిద్ధాంతాలను పుస్తకాల్లో కాకుండా ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించడమే బాపూజీకి నిజమైన నివాళి అన్నారు. గవర్నర్ చారుగుళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ గాంధీజీ స్ఫూర్తితో వాసవి




క్లబ్ ప్రజాహిత కార్యక్రమాలను కొనసాగిస్తోందన్నారు. గత తొమ్మిది నెలల్లో సుమారు రూ.3 లక్షల విలువైన సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రతినిధులు, సభ్యులు, ఆర్యవైశ్య సంఘ నాయకులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల నిరసనకు కూకట్పల్లి ప్రెస్ క్లబ్, (టిడబ్ల్యూజేఎఫ్) అధ్యక్షులు ఎర్ర యాకయ్య సంపూర్ణ మద్దతు



**కూకట్‌పల్లి, అక్టోబర్ 02, నేటి శుభోదయ :** కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని కేపీహెచ్‌బీ రోడ్ నంబర్ వన్ లో తమకు కేటాయించాల్సిన స్థలాలు, ఇళ్ల కోసం తెలంగాణ ఉద్యమకారులు చేపట్టిన నిరసన కార్యక్రమానికి కూకట్పల్లి ప్రెస్ క్లబ్, (టిడబ్ల్యూజేఎఫ్) అధ్యక్షులు ఎర్ర యాకయ్య, ప్రధాన కార్యదర్శి నాగుల అంజిబాబు హాజరై వారికి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కూకట్పల్లి ప్రెస్ క్లబ్, (టిడబ్ల్యూజేఎఫ్) అధ్యక్షులు ఎర్ర యాకయ్య మాట్లాడుతూ ఉద్యమకారులతో మాట్లాడి వారి సమస్యలను, అలాగే డిమాండ్లను అడిగి వివరంగా తెలుసుకున్నారు. తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను ప్రభుత్వం వెంటనే దృష్టి పెట్టి వారికి న్యాయం జరిగేలా చూడాలని ఆయన స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, తక్షణమే చట్ట పరమైన సబ్ కమిటీ వేసి తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి, ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఉద్యమకారులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పడి సుమారు రెండున్నర సంవత్సరాలు పూర్తి అవుతున్నా నేటికీ తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ తెలంగాణ ఉద్యమకారులు మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నిరసన చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ విద్యా వెంకట్, రామారావు, కోశాధికారి పుట్టి నగేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

# గుర్రంపోడు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**గుర్రంపోడు, అక్టోబర్ 02, నేటి శుభోదయ :** నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొమ్ము శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం గాంధీ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు బొమ్ము శ్రీనివాస్ కాంగ్రెస్ సీనియర్ నాయకులతో కలిసి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ..మహాత్మా గాంధీ దేశ స్వాతంత్ర్యం కోసం చేసిన కృషిని గురించి కొనియాడారు. సమాజంలోని అందరూ మహాత్ముని అడుగుజాడల్లో నడుచుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చనమల్ల మాధవి జగదీశ్వర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ చనమల్ల యాదవ రెడ్డి, దేవరకొండ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తగుళ్ల సర్వయ్య, మాజీ మండల పార్టీ అధ్యక్షులు జాల చిన్న సత్తయ్య, కాంగ్రెస్ నాయకులు కుప్ప అమరేందర్ గౌడ్, వెలుగు యాదయ్య, మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు మేడి వెంకన్న,కుప్ప ఎల్లేష్ గౌడ్,కన్నెబోయిన సత్తయ్య,సీతా



భగవంతు, వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ అహింసా మార్గం అందరికీ ఆదర్శనీయం : సర్పంచ్ అరిగెల అలివేలు.



**పినపాక, అక్టోబర్ 02, నేటి శుభోదయ :** భారత స్వాతంత్ర ఉద్యమంలో కీలక నాయకుడిగా, అహింసా తత్వానికి మార ్గద ర ్శకుడిగా మహాత్మా గాంధీ జన్మది నాన్ని పురస్కరించుకొని పినపాక మండల కేంద్రంలోని మోహన్ దాస్ కరంచంద్ గాంధీ విగ్రహానికి స్థానిక సర్పంచ్ అరిగెల అలివేలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ యువత ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ అరిగేల అలివేలు మాట్లాడుతూ గాంధీజీ జయంతి రోజున ఐక్యరాజ్యసమితి అహింసా దినోత్సవం గా ప్రకటించడం జరిగిందని జాతీయ పితామహుడుగా అభివర్ణించిన గాంధీ జయంతిని జరుపుకోవడం గర్వకారణంగా ఉందని అన్నారు. గాంధీజీ ఆశ యాలను, బ్రిటిష్ వలస పాలకుల నుండి భారతదేశానికి స్వాతంత్రాన్ని తీసుకువచ్చిన విజయ పోరాటాన్ని ప్రతి ఒక్క పౌరుడు ఆదర్శంగా తీసుకొని సమాజానికి తన వంతు బాధ్యతగా మహాత్మా గాంధీ ఆశయాలని ఆచరణలో పెట్టాలని గ్రామ యువతను కోరారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల స్వతంత్ర రెడ్డి, మహమ్మద్ యాకుబ్ పాషా, సోంబోయిన ప్రసాద్,గోగ్గల చిట్టెమ్మ, జి. సురేష్ ,గ్రామస్తులు, గ్రామ యువత తదిత రులు పాల్గొన్నారు.

## పాత్రికేయుల రక్షణకు సమగ్ర చట్టం తీసుకురావాలి.



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 02, నేటి శుభోదయ :** జర్నలి స్టుల భద్రత, సంక్షేమం కోసం జాతీయ చట్టం తీసుకురావాలని, హెల్త్ కార్డులు, పక్కా గృహాలు కల్పించాలని, జర్నలిస్టుల పిల్లలకు పాఠశాల ఫీజులో 50 శాతం రాయితీ ఇవ్వాలని టి యు డబ్ల్యు జే – ఐజేయు భద్రాచలం డివిజన్, పట్టణ కమిటీలు డిమాండ్ చేశాయి. శుక్రవారం అంబేద్కర్ సెంటర్‌లో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్, గాంధీ విగ్రహా లకు పూలమాలలు వేసి వినతిపత్రాలు సమర్పించారు. అనంతరం ర్యాలీ నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యులు బి.వి. రమణారెడ్డి, పట్టణ అధ్యక్షులు విజ్జిగిరి రాజా కిరణ్ మాట్లాడుతూ జర్నలిస్టుల రక్షణకు నూతన మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, రద్దైన వర్కింగ్ జర్నలిస్టుల చట్టాల కింద హక్కులను పునరుద్ధరించాలని, కొత్త వేతన మండలి ఏర్పాటు చేయాలని కోరారు. జర్నలిస్టులపై దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## చేబర్తి లో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు: గ్రామసభ అనంతరం శ్రమదానం





**మర్కుక్, అక్టోబర్ 02, నేటి శుభోదయ :** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం చేబర్తి గ్రామంలో మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వ హించారు. గ్రామ సర్పంచ్ ర్యాకం యాదగిరి, పాలకవర్గం ఆధ్వర్యంలో మొదట గ్రామసభను ఏర్పాటు చేశారు. అనంతరం గ్రామంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రత్యేక శ్రమదాన కార్యక్ర మాన్ని చేపట్టారు.ఈ వేడుకల్లో ముఖ్య అతిథులుగా మాజీ జెడ్పీటీసీ రామచంద్రం, వంటిమామిడి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బబ్బూరి రామదాస్ గౌడ్ హాజరై మాట్లాడారు. గ్రామ ప్రజలందరికీ గాంధీ, శాస్త్రి జయంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ, మహనీయులు చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. చేబర్తి గ్రామ సమగ్ర అభివృద్ధిలో ప్రజలంతా భాగస్వాములు కావాలని వారు కోరారు. అనంతరం సర్పంచ్ ర్యాకం యాదగిరి మాట్లాడుతూ సత్యం, అహింస మార్గాల్లో పోరాడి దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో మహాత్మా గాంధీ ముఖ్య భూమిక పోషించారని కొనియాడారు. దేశ ప్రగతికి, యువతకు మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రామకృష్ణారెడ్డి, ఉప సర్పంచ్ శ్రీకాంత్, వార్డు సభ్యులు, పీఏసీఎస్ డైరెక్టర్ సంజీవ్, వీడీసీ చైర్మన్ బబ్బూరి రాములు గౌడ్, సారథి ఫౌండేషన్ చైర్మన్ గుడాల శేఖర్ గుప్తా, మాజీ సర్పంచ్ ఎర్రబాగు అశోక్ పాల్గొన్నారు. అలాగే స్థానిక నాయకులు పోయిల మల్లేశం, ఆంజనే యులు, బబ్బూరి నర్సింలు, గుడాల నరేష్, బాల నరసయ్య, జగతి, బలరాం, స్వామిలతో పాటు అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓబీసీ కులగణనపై సమరశంఖం.. శంషాబాద్ సభకు కేశంపేట నుంచి వెయ్యి మందికి పైగా





**కేశంపేట, అక్టోబర్ 2, నేటి శుభోదయ :** ఓబీసీ కులగణన సాధన కోసం ఈ నెల 4న శంషాబాద్ గొల్లపల్లి రోడ్డులో నిర్వహించ నున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కేశంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనుమగల్ల రమేష్ పిలుపుని చ్చారు. సభకు కేశంపేట మండలం నుంచి వెయ్యి మందికి పైగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా కేశంపేట మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్త లతో సమావేశం నిర్వహించారు. శంషాబాద్‌లో నిర్వహించనున్న ఓబీసీ కుల గణన సభకు సంబంధించిన కార్యక్రమాలపై చర్చించారు. ప్రతి గ్రామం నుంచి నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పెద్ద సంఖ్యలో సభకు తరలిం చాలని నిర్ణయించారు.ఓబీసీలకు సామాజిక న్యాయం కల్పించడంలో కులగణన కీలకమైన అంశమని నాయకులు పేర్కొన్నారు. బీసీల జనాభా, సామాజిక, ఆర్థిక పరిస్థితులకు సంబంధించిన స్పష్టమైన గణాంకాలు అందు బాటులో ఉంటే జనాభా ప్రాతిపదికన హక్కులు, అవకాశాలపై విధాన నిర్ణయాలు తీసుకోవడానికి ఉపయోగపడతాయని తెలిపారు. ఓబీసీల హక్కులు, సామాజిక న్యాయం కోసం నిర్వహిస్తున్న ఈ కార్యక్ర మంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అనుమగల్ల రమేష్ మాట్లాడుతూ,, ఓబీసీ కులగణన సాధన కోసం నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు కేశంపేట మండలం నుంచి వెయ్యి మందికి పైగా తరలివచ్చి విజ యవంతం చేయాలని కోరారు. గ్రామాల వారీగా నాయకులు, కార్యకర్తలు సమన్వ యంతో పనిచేసి జనసమీకరణకు కృషి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వర్ అప్పా, మాజీ మండల అధ్యక్షుడు గూడ విరేష్, మాజీ జెడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి, గ్రామాల సర్పంచులు కొండారెడ్డిపల్లి పల్లె ఆనంద్ కుమార్, అల్వాల్ సురేష్ రెడ్డి, తొమ్మిదిరేకుల బీసా కవిత, కరుణాకర్ రెడ్డి, నిర్దవెల్లి భాస్కర్ గౌడ్, బోదనంపల్లి నగేష్, దత్తాయపల్లి భాస్కర్, మంగలిగూడ నరేందర్ రెడ్డి, ఓబీసీ సెల్ అధ్యక్షుడు రావుల పెంటయ్య, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాణి, అనసూయమ్మ, కిసాన్ సెల్ అధ్యక్షుడు కోడూరు రాములు, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఇబ్రహీం, పీఏసీఎస్ డైరెక్టర్ రాజేందర్ రెడ్డి, మనోహర్, ఏఎంసీ డైరెక్టర్ సాయిలు, వేములనర్వ మల్లేష్, ఆనంద్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు రూప్లా నాయక్, తైద్ద పార్వతలు, ప్రకాష్ గౌడ్, నాగిళ్ల భాస్కర్, గ్యార సురేష్, చేవెళ్ల నర్సింహా, జంగయ్య, రాజు, మాజీ సర్పంచ్ వెంకటేష్, యాదగిరి చారి, అంజయ్య, మల్లేష్, నరేష్, శ్రీశైలం, సచిన్, రాజేష్, బాలాజీ, సొప్పరి జంగయ్య తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యక ర్తలు పాల్గొన్నారు

## భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు ను కలిసిన

- **సహారా ఇండియా బాధితుల సంక్షేమ సంఘం నాయకులు**





**నిజామాబాద్ రూరల్ ధర్పల్లి, అక్టోబర్ 02, నేటి శుభోదయ :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు గారిని వాసం హైదరాబాద్ లో శుక్రవారం సహారా ఇండియా బాధితుల మరియు కార్యకర్తల సంక్షేమ సంఘం తరపున వినతి పత్రం ఇవ్వడం జరిగింది.గత 14 సంవత్సరాలుగా సహారా సెబీ కేసు పరిష్కారం కాక దేశంలో 13 కోట్ల ఖాతాదారుల మరియు 12లక్షల కార్యకర్తలు వీధిపాలు కావలసి వచ్చింది,12 లక్షల కుటుంబాలు వీధిన పడ్డాయి.ఇలాంటి ఎన్నో సమస్యలు రోజు రోజుకు తీవ్రరూపం దాల్చడంతో దిక్కుతోచక తెలంగాణ రాష్ట్రంలో సహారా ఇండియా బాధితుల మరియు కార్యకర్తల సంక్షేమ సంఘం స్థాపించి,అన్ని రాజకీయ పార్టీల నాయకులకు సహారా ఖాతాదారుల మరియు కార్య కర్తల సాధక బాధకాలను వివరించడం జరుగుతుంది. ఖాతాదారుల మరియు ఏజెంట్ల మరణాలు వివరించడం జరిగింది.సమయానికి ఖాతాదారుల డబ్బులు రాక ఆడ పిల్లల పెళ్లిళ్లు ఆగిపోయాయి,పిల్లల చదువులు మధ్యలోనే ఆగిపోయాయి,ఇంటి నిర్మాణాలు అసంపూర్తిగా మిగిలిపోయాయి, ఇప్పటి వరకు పదివేలకుపైగా ఏజంట్లు మరణిం చారు.లక్షలకు పైగా ఖాతాదారులు మరణించారు, ఈ విధమైన పలు సమస్యలను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది.దీ నికి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు స్పందిస్తూ ఈ సమస్యను అమిత్ షా గారి దృష్టికి తీసుకెళ్తానని వ్రాతపూర్వకంగా లెటర్ కూడా పెడతానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ సమస్య పరిష్కారం కొరకు నా వంతు కృషి చేస్తానని అట్లాగే హైదరాబాదుకు అమిత్ షా గారు వచ్చే ప్రోగ్రాం కి మిమ్మల్ని కల్పిస్తానని మాకు హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు వి బాలయ్య,ఉపాధ్య క్షులు గుండేటికుమార్,పారనేం రవీందర్ రెడ్డి,కోశాధికారి దక్క సుధాకర్ సలహాదారులు d శంకర్, డి నరేందర్ బాబు, జమ్మికుంట ఎఫ్ సి మేనేజర్ తిరుపతి,తూప్రాన్ ఎఫ్ సి మేనేజర్ వెంకటేశం, మేడం కూకట్పల్లి స్వప్న, కామారెడ్డి బ్రాంచ్ మేనేజర్ పూర్ణ, కల్వకుర్తి బ్రాంచ్ శ్రీనివాసులు, జి నారాయణ,శ్రీనివాసులు, జమ్మికుంట రఘుపతి, భద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సిరికొండలో జాతీయ వన్యప్రాణి వారోత్సవాలు

- **వన్యప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత – ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ K. నర్సింగరావు**





**నిజామాబాద్ రూరల్ సిరికొండ, అక్టోబర్ 02, నేటి శుభోదయ :** జాతీయ వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా (అక్టోబర్ 02 నుండి 08 వరకు) సిరికొండ గ్రామంలో వన్యప్రాణుల సంరక్షణ మరియు 'వన్యప్రాణి (సంరక్షణ) చట్టం 1972' పై స్థానిక ప్రజలకు సమగ్ర అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సిరికొండ ఫారెస్ట్ రేంజ్ అధికారి శ్రీ K. నర్సింగ రావు గారు మాట్లాడుతూ... వన్యప్రాణులు అడవులలో సహజ సిద్ధంగా జీవించడం వల్ల పరోక్షంగా అడవుల సంరక్షణ జరుగు తుందని తెలిపారు. అడవులు సురక్షితంగా ఉంటేనే వర్షాలు సమృద్ధిగా కురిసి, మానవ మనుగడకు మరియు పర్యావరణ సమతుల్యతకు తోడ్పడతాయని ఆయన పేర్కొన్నారు.గాంధీ జయంతి (అక్టోబర్ 2) స్ఫూర్తితో సకల జీవుల పట్ల అహింసను పెంపొందించడం, జీవవైవిధ్యాన్ని పరిరక్షించడమే ఈ వారోత్స వాల ముఖ్య ఉద్దేశమని ఆయన తెలిపారు. మానవులు అక్రమ వేటను పూర్తిగా మానుకోవాలని, అంతరించిపోతున్న అరుదైన పక్షులు మరియు జంతువుల మనుగడకు ప్రజలందరూ సహక రించాలని కోరారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతతో పునరంకితం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

# తీర్మానలకే పరిమితం కాకుండా గ్రామ సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యత ఇవ్వాలి: 6వ వార్డు సభ్యులు మంచికంటి ప్రశాంత్





**నిజామాబాద్ రూరల్ ధర్పల్లి, అక్టోబర్ 2, నేటి శుభోదయ :** గ్రామ పంచాయతీ సమావేశాలు, గ్రామ సభల్లో ఊరి అభివృద్ధికి సంబంధించి చేసే తీర్మానాలు కేవలం రికార్డులకే పరిమితం కాకుండా, వాటిని తక్షణమే అమలు చేయాలని ధర్పల్లి 6వ వార్డు సభ్యులు మంచికంటి ప్రశాంత్ అధికారులను, పాలకవర్గాన్ని డిమాండ్ చేశారు. గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం నిర్వహించిన ధర్పల్లి గ్రామ సభలో ఆయన మాట్లాడారు. ముందుగా గ్రామాభివృద్ధికి విచ్చేసిన ప్రజాప్రతినిధులకు, అధికారులకు, గ్రామ పెద్దలకు గాంధీ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన వార్డులోని పలు కీలక సమస్యలను గ్రామ సభ దృష్టికి తీసుకువచ్చారు:గల్లీల్లో చెత్త సేకరణకు వచ్చే ట్రాక్టర్ సమయానికి ప్రజలకు తెలిసేలా మైక్ (స్పీకర్) సౌకర్యం కల్పించాలని, చెత్త వేయడానికి ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ట్రాక్టర్‌తో పాటు ఒక సఫాయి కార్మికుడిని కేటాయించాలని కోరారు. ప్రభుత్వ జూనియర్ కాలేజ్ రోడ్డులోని ముదిరాజ్ కాలనీలో గత 8 ఏళ్లుగా డ్రైనేజీ వ్యవస్థ లేక మురికి నీరు రోడ్డుపైనే నిలుస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల కాలేజీ విద్యార్థులు, స్థానికులు తీవ్ర అనారోగ్యాల పాలయ్యే ప్రమాదం ఉందని, వెంటనే నూతన డ్రైనేజీ నిర్మించాలని కోరారు.పోలీస్ స్టేషన్ పక్కన, ప్రవీణ్ మిర్చి సెంటర్ సమీపంలో సగం లోనే ఆగిపోయిన డ్రైనేజీ కల్వర్టు నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు.అమలు కాని తీర్మానాలపై అసహనం గ్రామ సభల్లో తీర్మానాలు రాసుకోవడం తప్ప, అధికారులు అమలు చేయకపోతే గ్రామ సభల లక్ష్యం దెబ్బతింటుందని ప్రశాంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, సంబంధిత అధికారులు స్పందించి వార్డు సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, వివిధ శాఖల అధికారులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఎస్సీ బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేసిన ఏడిఏ తాతారావు



**పినపాక, అక్టోబర్ 02, నేటి శుభోదయ :** పినపాక మండల కేంద్రంలోని ఎస్సి బాలుర వసతి గృహాన్ని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఏడిఏ తాతారావు, స్థానిక సర్పంచ్ అరిగేలా అలివేలుతో కలిసి సందర్శించి, వసతి గృహంలోని విద్యార్థులతో సహపంక్తి భోజనం చేయడం చేసి సంతృప్తిని వ్యక్తం చేయడం జరిగింది.అనంతరం విద్యార్థుల వసతి, భోజనం, తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ తదితర సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు, ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందుతున్న తీరును పరిశీలించి, వసతి గృహ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు.విద్యార్థుల ఆరోగ్యం, భద్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఏడిఏ తాతారావు సూచించారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని స్లాబ్ లీకేజీ, స్నానాలు గదుల సమస్య, ప్రహరీ గోడ లేకపోవడం, ఫ్లోరింగ్ శిధిలావస్థకు చేరటం ఇతర సమస్యలను పరిశీలించిన వారు వెంటనే అధికారుల దృష్టికి తీసుకువెళ్తానని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని విద్యార్థులకు తెలిపారు. అనంతరం వసతి గృహ రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.

# గజ్వేల్‌లో విద్యార్థులకు వరం 'టి.వై. రాజు ఫౌండేషన్

- గత నాలుగేళ్లుగా ఉచిత సేవలు
- పోటీ పరీక్షల పుస్తకాలు, ఉచిత కంప్యూటర్ శిక్షణ, స్కాలర్‌షిప్ గైడెన్స్ లభ్యం
- వెబ్‌సైట్ www.tyrajufoundation.org ద్వారా వేలాది స్కాలర్‌షిప్‌ల వివరాలు









**గజ్వేల్, అక్టోబర్ 02, నేటి శుభోదయ :** గజ్వేల్ పట్టణంలోని 'టి.వై.ఆర్ ప్రైడ్' భవనంలో నిర్వహిస్తున్న టి.వై. రాజు ఫౌండేషన్ గ్రంథాలయం మరియు విజ్ఞాన కేంద్రం గత నాలుగు సంవత్సరాలుగా విద్యార్థులకు, నిరుద్యోగ యువతకు ఉచిత సేవలను అందిస్తూ ఒక గొప్ప విద్యా కేంద్రంగా విరాజిల్లుతోంది. ఉన్నత చదువులు చదవాలనుకునే నిరుపేద విద్యార్థులకు ఈ సంస్థ ఒక వరంగా మారింది. ఈ కేంద్రంలో పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థుల కోసం వేలాది పుస్తకాలు, లక్షలాది ఈ-బుక్స్ అందుబాటులో ఉంచారు. విశాలమైన రీడింగ్ రూమ్‌లు, కూలర్ల సౌకర్యంతో కూడిన పెద్ద సమావేశ మందిరాన్ని అభ్యర్థులు ఉచితంగా ఉపయోగించుకుంటున్నారు. దీనితో పాటు ఉచిత కంప్యూటర్ శిక్షణ, ఉచిత జిరాక్స్ మిషన్ ఆపరేటింగ్ శిక్షణ కూడా ఇక్కడ ఇస్తున్నారు. ఈ సంస్థలో శిక్షణ పొందిన వందలాది మంది యువతీ యువకులు ఇప్పటికే ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో ఉద్యోగాలు సాధించడం విశేషం. కేవలం ఈ కేంద్రంలోనే కాకుండా, సంస్థ ఆధ్వర్యంలో 32 ప్రభుత్వ పాఠశాలలు, యువజన సంఘాలలో గ్రంథాలయాలను స్థాపించి విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ప్రస్తుత రోజుల్లో ప్రాథమిక విద్య నుండి ఉన్నత విద్య వరకు చదువుకోవడం ఆర్థికంగా భారంగా మారిన నేపథ్యంలో, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు, వివిధ ప్రైవేట్ ట్రస్టులు, బ్యాంకులు, కార్పొరేట్ కంపెనీలు అందించే ఫ్రీ స్కాలర్‌షిప్‌ల వివరాలను ఫౌండేషన్ సేకరించింది. ఈ వేలాది స్కాలర్‌షిప్‌ల సమాచారాన్ని తమ అధికారిక వెబ్‌సైట్ www.tyrajufoundation.org ద్వారా ఉచితంగా అందిస్తున్నారు. ముఖ్యమైన స్కాలర్‌షిప్‌ల వివరాలను కరపత్రాల రూపంలో ముద్రించి పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కల్పిస్తున్నారు. అర్హులైన విద్యార్థులకు ఈ స్కాలర్‌షిప్‌లను టి.వై. రాజు ఫౌండేషన్ కేంద్రంలో ఉచితంగా అప్లై చేసి ఇస్తామని నిర్వాహకులు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అన్ని రకాల పోటీ పరీక్షలకు ఉపయోగపడేలా 'బేసిక్ ఫౌండేషన్ కోర్స్' ఉచిత కోచింగ్ క్లాసులను త్వరలోనే ప్రారంభించనున్నారు. ప్రాంతీయ విద్యార్థులు, నిరుద్యోగులు ఈ ఉచిత సేవలను, స్కాలర్‌షిప్ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థిక భారం లేని విద్యను అభ్యసించాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఫౌండేషన్ ప్రతినిధులు కోరారు.

# గజ్వేల్‌లో వైభవంగా మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు

- ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళులు
- హాజరైన ఎఫ్డీసీ మాజీ చైర్మన్ ప్రతాపరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ చందన రవీందర్, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు





**గజ్వేల్, అక్టోబర్ 02, నేటి శుభోదయ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ, దేశ మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ చందన రవీందర్, వైస్ చైర్‌పర్సన్ పద్మబాయి నర్సింగరావు, మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి, మున్సిపల్ పాలకవర్గ సభ్యులతో పాటు పట్టణ ప్రముఖులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ చైర్మన్ ఎన్ సి రాజమౌళి, కొమురవెల్లి ఆలయ డైరెక్టర్ నంగునూరు సత్యనారాయణ, నాచారం దేవస్థానం డైరెక్టర్ జగ్గయ్యగారి శేఖర్, సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్.సి. సంతోష్ ప్రసంగించారు. శాంతి, అహింసా మార్గాల్లో దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిన జాతిపిత మహాత్మా గాంధీ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని వారు కోరారు. అలాగే, దేశ రక్షణ, రైతాంగ శ్రేయస్సు కోసం 'జై జవాన్ జై కిసాన్' అనే నినాదంతో ముందుకు సాగిన మహోన్నత నాయకుడు, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి నేటి యువతకు ఆదర్శప్రాయుడని కొనియాడారు. మహనీయులు చూపిన బాటలో నడుస్తూ దేశ ప్రగతికి ప్రతి ఒక్కరూ తోడ్పడాలని వారు ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో ఆర్యవైశ్య సంఘం ముఖ్య నాయకులు, కార్యవర్గ సభ్యులు, పట్టణ ప్రముఖులు, వివిధ పార్టీల ప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ధర్పల్లి సీఐగా ఎస్. రామన్ బాధ్యతల స్వీకరణ

**నిజామాబాద్ రూరల్ ధర్పల్లి, అక్టోబర్ 02, నేటి శుభోదయ :** ధర్పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా (సీఐ) ఎస్. రామన్ శుక్రవారం సర్కిల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు సీఐగా విధులు నిర్వహించిన భిక్షపతి జిల్లా కేంద్రానికి బదిలీ కావడంతో, ఆయన స్థానంలో రామన్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ రామన్ మాట్లాడుతూ, ధర్పల్లి, సిరికొండ మండలాల ప్రజలు మరియు పోలీసు సిబ్బంది సహకారంతో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తానని పేర్కొన్నారు.



## భైర్ఖాన్‌పల్లిలో గ్రామసభ.. గ్రామీణ ఉపాధి పనులపై అవగాహన



**కేశంపేట, అక్టోబర్ 2, నేటి శుభోదయ :** కేశంపేట మండల పరిధిలోని భైర్ఖాన్‌పల్లి గ్రామంలో గ్రామసభ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలుపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. గ్రామంలో అవసరమైన అభివృద్ధి పనులను గుర్తించడం, కూలీలకు ఉపాధి కల్పించడం, చేపట్టిన పనుల పురోగతిని పర్యవేక్షించడం వంటి అంశాలపై వివరించారు. గ్రామ అవసరాలకు అనుగుణంగా పనులను ఎంపిక చేసి, అర్హులైన కూలీలకు ఉపాధి అవకాశాలు కల్పించే విధానాన్ని వివరించారు. గ్రామాభివృద్ధి పనుల్లో ప్రజల భాగస్వామ్యం, ప్రభుత్వ పథకాల సద్వినియోగం, పనుల నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గ్రామసభలో ప్రజలు తమకు అవసరమైన పనులు, సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్, మండల పర్యవేక్షణ అధికారి, వార్డు సభ్యులు,వివోఎలు ,ఆశా కార్యకర్తలు, బిఎల్ఓ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గాంధీజీ ఆశయాలను ఆచరించాలి - మైలారం ప్రవీణ్ కుమార్



**శంషాబాద్, అక్టోబర్ 2, నేటి శుభోదయ :** జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆయన చూపిన సత్యం, అహింస, శాంతి, సామాజిక న్యాయం మార్గాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని డీవైఎఫ్ఐ మండల అధ్యక్షులు మైలారం ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. గాంధీజీ చిత్రపటానికి నివాళులర్పించి ఆయన దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం మహాత్మా గాంధీ సాగించిన పోరాటం, సమాజంలో సమానత్వం, శాంతి, ఐక్యత కోసం ఆయన చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. యువత గాంధీజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంతో పాటు సమాజంలో నెలకొన్న సమస్యలపై చైతన్యంతో పోరాడాలని సూచించారు. కుల, మత భేదాలకు అతీతంగా ప్రజల మధ్య ఐక్యతను పెంపొందించి సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. గాంధీజీ బోధించిన అహింస, సత్యం, సహనం వంటి విలువలను జీవితంలో ఆచరించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు శేఖర్, సీఐటీయూ మండల అధ్యక్షులు జగ్గల శామ్యూల్, సీఐటీయూ నాయకులు ఏపూరి పవన్, మున్సిపల్ నాయకులు డి. నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ శాంతియుత మార్గం యావత్ మానవాళికి ఆదర్శం - జల్ పల్లి నరేందర్



**శంషాబాద్, అక్టోబర్ 2, నేటి శుభోదయ :** జాతిపిత మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతియుత పోరాట మార్గాలు ప్రపంచ మానవాళికి స్ఫూర్తిదాయక మని టీపీసీసీ సీనియర్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జలపల్లి నరేందర్ అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా లంగర్‌హౌస్‌లోని బాపూఘాట్‌లో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జలపల్లి నరేందర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం మహాత్మా గాంధీ నాయకత్వంలో సాగిన ఉద్యమం భారత చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని పేర్కొన్నారు. అహింస, సత్యాగ్రహం వంటి ఆయుధాలతో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా గాంధీజీ సాగించిన పోరాటం ప్రపంచవ్యాప్తంగా ప్రజా ఉద్యమాలకు స్ఫూర్తినిచ్చిందన్నారు. ప్రస్తుత సమాజంలో గాంధీజీ ఆశయాలు మరింత ప్రాధాన్యత సంతరించుకున్నాయని తెలిపారు. కుల, మత, ప్రాంతీయ భేదాలకు అతీతంగా ప్రజల మధ్య ఐక్యతను పెంపొందించడంతో పాటు శాంతి, సామరస్యం, సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. గాంధీజీ సిద్ధాంతాలను కేవలం జయంతి రోజున స్మరించుకోవడమే కాకుండా నిత్య జీవితంలో ఆచరించాలని సూచించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్‌ను జలపల్లి నరేందర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని మహాత్మా గాంధీకి నివాళులర్పించారు.

## నా గ్రామ రహదారే రాజకీయాల్లోకి రావడానికి స్ఫూర్తి జర్పుల భాస్కర్ నాయక్

- శవ రాజకీయాలు నాకు రావు.. సేవా రాజకీయాలే తెలుసు
- లక్ష మందికి అండగా నిలవడమే లక్ష్యం.. పేదలకు విద్య, వైద్యం నా తొలి ప్రాధాన్యత
- జడ్చర్లను ప్రమాద రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే ధ్యేయం



**జడ్చర్ల, అక్టోబర్ 2, నేటి శుభోదయ :** ఒక గ్రామ రహదారి సమస్య.. ఒక ప్రజా సమస్యపై కలిగిన ఆలోచన.. అదే తన రాజకీయ ప్రయాణానికి స్ఫూర్తిగా మారిందని జర్పుల భాస్కర్ నాయక్ తెలిపారు. రాజకీయాలు అంటే పదవులు, అధికారం మాత్రమే కాదని.. ప్రజల కష్టాల్లో భాగస్వామిగా నిలిచి, వారికి అండగా ఉండటమే నిజమైన ప్రజా సేవ అని ఆయన పేర్కొన్నారు. గురువారం 'మహా న్యూస్'కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో రాజకీయాల్లోకి రావడానికి గల కారణాలు, తన సేవా కార్యక్రమాలు, భవిష్యత్ లక్ష్యాలను ఆయన వివరించారు.

**రహదారి సమస్య నుంచి రాజకీయ ఆలోచన వరకు..**

తన గ్రామంలో రహదారి సమస్యను ఎదుర్కొన్న సందర్భాలు తనను తీవ్రంగా ఆలోచింపజేశాయని భాస్కర్ నాయక్ తెలిపారు. ప్రజలు ప్రతిరోజూ ఎదుర్కొంటున్న సమస్యలను చూస్తూ వాటికి శాశ్వత పరిష్కారం చూపించాలంటే వ్యవస్థలో భాగస్వామి కావాల్సిన అవసరం ఉందనే ఆలోచన కలిగిందన్నారు. ఒక రహదారి సమస్య తనలో మొదలైన ఆలోచనను క్రమంగా ప్రజా సేవ దిశగా మలిచిందని చెప్పారు.

**'శవ రాజకీయాలు కాదు.. సేవా రాజకీయాలే**

శవ రాజకీయాలు చేయడం నాకు రాదు.. సేవా రాజకీయాలు మాత్రమే వచ్చు'' అంటూ భాస్కర్ నాయక్ తన రాజకీయ విధానాన్ని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకోవడం కాకుండా.. వాటి పరిష్కారానికి చొరవ చూపడమే తన ఉద్దేశమన్నారు. పేదల కష్టాలను రాజకీయ అంశాలుగా మాత్రమే చూడకుండా, మానవతా దృక్పథంతో స్పందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

**లక్ష మందికి అండగా..**

తన జీవితంలో సుమారు లక్ష మందికి సహాయం చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నట్లు భాస్కర్ నాయక్ తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు, విద్యార్థులు, వైద్య అవసరాలు ఉన్నవారు, అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారికి తన వంతు సహాయం అందించడమే లక్ష్యమన్నారు. ఇప్పటికే చేపట్టిన సేవా కార్యక్రమాలను మరింత విస్తరించాలనే ఆలోచన ఉందని చెప్పారు.

**పేదలకు విద్య.. వైద్యం తొలి ప్రాధాన్యత**

జడ్చర్ల నియోజకవర్గంలోని పేద ప్రజలకు విద్య, వైద్యం అందుబాటులోకి తీసుకురావడమే తన మొదటి ప్రాధాన్యతగా భాస్కర్ నాయక్ పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ విద్యార్థి చదువు ఆగిపోకూడదని, వైద్య ఖర్చులు భరించలేక ఏ పేద కుటుంబం ఇబ్బంది పడకూడదన్నదే తన ఆలోచనగా వివరించారు. ఈ రెండు రంగాల్లో అవసరమైన వారికి తన వంతు సహకారం అందించేందుకు కృషి చేస్తానన్నారు.

**ప్రమాద రహిత జడ్చర్లే లక్ష్యం**

జడ్చర్ల నియోజకవర్గాన్ని ప్రమాద రహిత నియోజకవర్గంగా మార్చడమే తన మరో ప్రధాన లక్ష్యమని భాస్కర్ నాయక్ తెలిపారు. రహదారుల పరిస్థితి, ప్రమాదకర మలుపులు, అవసరమైన చోట్ల భద్రతా చర్యలు, ప్రజల్లో రహదారి భద్రతపై అవగాహన వంటి అంశాలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. రహదారి ప్రమాదం ఒక వ్యక్తి ప్రాణాన్ని మాత్రమే కాకుండా మొత్తం కుటుంబ భవిష్యత్తును ప్రభావితం చేస్తుందని పేర్కొన్నారు.

**సేవే రాజకీయాలకు పునాది**

రాజకీయాల్లోకి వచ్చినా.. ప్రజలకు దూరంగా ఉండే రాజకీయాలు తనకు అవసరం లేదని భాస్కర్ నాయక్ అన్నారు. గ్రామాల్లో తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకోవడం, అవసరమైన చోట తక్షణం స్పందించడం, సమస్యలకు పరిష్కారం చూపేందుకు సంబంధిత వ్యవస్థలతో కలిసి పనిచేయడమే తన విధానమని తెలిపారు.ప్రజల నుంచి వచ్చిన స్ఫూర్తితోనే తన రాజకీయ ప్రయాణం ప్రారంభమైందని, భవిష్యత్తులోనూ ప్రజల మధ్యే ఉంటూ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తానని ఆయన స్పష్టం చేశారు. "రాజకీయాల్లోకి రావడం నా కోసం కాదు.. ప్రజల కోసం. నా గ్రామ రహదారి నాకు స్ఫూర్తినిచ్చింది. ఇక జడ్చర్ల నియోజకవర్గ ప్రజల సమస్యలే నా దిశను నిర్ణయిస్తాయి'' అని భాస్కర్ నాయక్ పేర్కొన్నారు.

## పరుగులో వేగం.. విజయంపై గురి.. రాష్ట్రస్థాయికి అక్షయ

- శహై జంప్ లోను ప్రతిభ
- క్రీడా స్ఫూర్తితో లక్ష్యంవైపు మరో అడుగు





**కేశంపేట, అక్టోబర్ 2, నేటి శుభోదయ :** కేశంపేట మండలం కాకునూరుకు చెందిన అక్షయ క్రీడా రంగంలో ప్రతిభ చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చింది. కనకలక్ష్మి , లక్ష్మణ్ ముదిరాజ్ దంపతుల కుమార్తె అయిన అక్షయ పాలమాకులలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 10వ తరగతి చదువుతోంది.ఇటీవల నిర్వహించిన క్రీడా పోటీల్లో 3 కిలోమీటర్ల పరుగు పందెంలో అక్షయ అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైంది. పరుగు పందెంతో పాటు ఎత్తు దూకుడు పోటీలోనూ ప్రతిభను ప్రదర్శించింది. పట్టుదల, క్రమశిక్షణ, నిరంతర సాధనతో అక్షయ ఈ విజయాన్ని సాధించడం అభినందనీయమని పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు.అక్షయ రాష్ట్రస్థాయి పోటీల్లోనూ అత్యుత్తమ ప్రదర్శన చేసి పతకాలు సాధించాలని, భవిష్యత్తులో జాతీయస్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి. అనిత అక్షయను అభినందిస్తూ, క్రీడల్లో చూపిన పట్టుదల ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు.అక్షయ రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల తోటి విద్యార్థినులు, ఉపాధ్యాయులు, కాకునూరు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. తన ప్రతిభను గుర్తించి ప్రోత్సహించిన పాఠశాల క్రీడా ఉపాధ్యాయులు, ఇతర ఉపాధ్యాయులకు అక్షయ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రస్థాయిలోనూ రాణించి తల్లిదండ్రులకు, గురువులకు, గ్రామానికి గర్వ కారణంగా నిలవాలని పలువురు ఆకాంక్షించారు.సమస్యను పరిష్కరించి నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని మండల రైతులు, వ్యాపారులు, ప్రజలు కోరుతున్నారు.

## పాల్వాయి గ్రామంలో సీసీ కెమెరాలను ప్రారంభించిన బుసిరెడ్డి పాండురంగారెడ్డి



**గుర్రంపోడు, అక్టోబర్ 2, నేటి శుభోదయ :** నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలంలోని పాల్వాయి గ్రామపంచాయతీలో గ్రామస్తుల సహకారంతో మరియు బుసి రెడ్డి ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలను శుక్రవారం బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బు సిరెడ్డి పాండురంగారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామాలలో శాంతి భద్రతల పరిరక్షణకు,నేరాలను నియంత్రించడానికి సీసీ కెమెరాలు దోహద పడతాయని అన్నారు. గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం గ్రామస్తుల సహకారం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బైరెడ్డి సత్యనారాయణ, గుర్రంపోడు మండలం ఉప సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు మంచికంటి ప్రసాద్, నాయకులు వెంకటాపురం అ చ్చాలు,టీఆర్ఎస్ డెమోక్రటిక్ పార్టీ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంచార్జ్ మేకల వెంకన్న ముదిరాజ్, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి రెండు ఆసుపత్రుల సమన్వయం.. తల్లి, కవల శిశువుల ప్రాణరక్షణ.

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 02, నేటి శుభోదయ :** అత్యంత ప్రమాదకర పరిస్థితుల్లో మణుగూరు, భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రుల వైద్య బృందాలు సమన్వయంతో సకాలంలో స్పందించి గిరిజన కవలల గర్భిణికి సురక్షిత ప్రసవం నిర్వహించారు. తల్లి, ఇద్దరు శిశువులు ప్రస్తుతం క్షేమంగా ఉన్నారు.మణుగూరు మండలం పగిడేరు గ్రామానికి చెందిన బి. భీమమ్మ అక్టోబర్ 1న రాత్రి ప్రసవం కోసం మణుగూరు ఆసుపత్రికి చేరుకున్నారు. పరీక్షల్లో తీవ్ర రక్తహీనత (హెచ్‌బీ 6 గ్రా.%), అధిక రక్తపోటు (180/120)తో పాటు హైరిస్క్ ట్విన్ ప్రెగ్నెన్సీ, సివియర్ ప్రీ-ఎక్లాంప్సియా ఉన్నట్లు గుర్తించారు. రాత్రి 11 గంటలకు తొలి శిశువు మగబిడ్డ సాధారణ ప్రసవం ద్వారా జన్మించాడు. 1.6 కిలోల బరువున్న శిశువును SNCUలో పర్యవేక్షణకు తరలించారు.అనంతరం రెండో శిశువు అబ్స్ట్రక్టెడ్ లేబర్‌లో ఉన్నట్లు గుర్తించడంతో అత్యవసర సిజేరియన్ అవసరమైంది. మణుగూరులో అవసరమైన రక్తం, ఐసీయూ , ఎస్ ఎన్ సి యు/ ఎన్ఐసీయూ సదుపాయాలు పరిమితంగా ఉండటంతో భద్రాచలం ఏరియా ఆసుపత్రికి అత్యవసరంగా రిఫర్ చేశారు. అక్కడ అక్టోబర్ 2న అర్ధరాత్రి 12.30 గంటలకు అత్యవసర ఎల్ ఎస్ సి ఎస్ నిర్వహించి 2.2 కిలోల ఆడశిశువును సురక్షితంగా



ప్రసవించారు.రెండు ఆసుపత్రుల మధ్య సమాచార మార్పిడి, వేగవంతమైన రిఫరల్, వైద్య-నర్సింగ్ బృందాల సమన్వయం తల్లి, ఇద్దరు శిశువుల ప్రాణరక్షణలో కీలకంగా నిలిచాయి. జిల్లా వైద్య సేవల సమన్వయకర్త డాక్టర్ జి. రవి బాబు వైద్య బృందాలను అభినందించారు.

# సంకేపల్లిగూడ లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

- **గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన సర్పంచ్ కుమ్మరి లావణ్య చెన్నయ్య**



**షాబాద్ , అక్టోబర్ 2, నేటి శుభోదయ :** మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని షాబాద్ మండలం సంకేపల్లిగూడ గ్రామంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కుమ్మరి లావణ్య చెన్నయ్య ఆధ్వర్యంలో గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని, గ్రామాల అభివృద్ధే దేశ ప్రగతికి మూలమని నమ్మిన మహనీయుడు గాంధీజీ అని, ఆయన ఆశయాలకు అనుగుణంగా గ్రామ సమగ్రాభివృద్ధికి, స్వచ్ఛతకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య, వార్డు సభ్యులు సంతోష, జయమ్మ, శ్రీనివాస్ రెడ్డి, సత్తయ్య, కార్యదర్శి ఫయాజ్, మహిళా సంఘాల నాయకులు, గ్రామ పెద్దలు మరియు యువత పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ జయంతి రోజే గ్రామసభపై వివాదం.

- **ముందస్తు సమాచారం లేకుండానే నిర్వహించారంటూ స్థానికుల ఆరోపణలు.**
- **'కోరం' పేరుతో తూతూమంత్రంగా సభ నిర్వహించారంటూ విమర్శలు.**



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 2, నేటి శుభోదయ :** భద్రాచలం పట్టణంలో శుక్రవారం నిర్వహించిన గ్రామపంచాయతీ గ్రామసభపై వివాదం నెలకొంది. గ్రామసభ నిర్వహణకు ముందస్తు సమాచారం ఇవ్వలేదని, విస్తృత ప్రచారం చేపట్టలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రజల భాగస్వామ్యంతో పారదర్శకంగా నిర్వహించాల్సిన గ్రామసభను కొద్దిమందితోనే నిర్వహించి ముగించారని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పంచాయతీ రాజ్ నిబంధనల ప్రకారం గ్రామసభకు ముందుగా ప్రజలకు సమాచారం అందించడంతో పాటు, ఎజెండాను ప్రజలకు తెలియజేయాల్సి ఉంటుందని స్థానికులు పేర్కొన్నారు. అయితే భద్రాచలం గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజలకు, మీడియాకు కనీస సమాచారం ఇవ్వకుండానే సభ నిర్వహించడంపై వారు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.'కోరం' పేరుతో సభ నిర్వహించారంటూ ఆరోపణలు|గ్రామసభకు అవసరమైన కోరం కోసం ముందుగానే కొంతమందిని సమీకరించి, వారి హాజరుతో కోరం పూర్తయినట్లు చూపించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజలందరికీ సమాచారం అందించి వారి అభిప్రాయాలను స్వీకరించాల్సిన సభను పరిమిత సంఖ్యలో వ్యక్తులతో నిర్వహించడం ఎంతవరకు సమంజసమని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.గ్రామాభివృద్ధి, సంక్షేమ పథకాలు, ఇతర ప్రజా అంశాలపై నిర్ణయాలు తీసుకునే గ్రామసభను పారదర్శకంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని వారు పేర్కొంటున్నారు. ప్రజల భాగస్వామ్యం లేకుండా తీసుకున్న తీర్మానాలపై అధికారులు పునఃపరిశీలన చేయాలని డిమాండ్ చేస్తున్నారు.తీర్మానాలపై పునఃపరిశీలన చేయాలి|గ్రామసభ నిర్వహణలో నిబంధనలు పాటించకపోతే ఉంటే సంబంధిత అధికారులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. శుక్రవారం నిర్వహించిన సభపై సమగ్ర విచారణ చేపట్టి, నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించినట్లు తేలితే అందులో తీసుకున్న తీర్మానాలను రద్దు చేసి, గ్రామంలోని ప్రజలందరికీ ముందస్తు సమాచారం అందించి మరోసారి గ్రామసభ నిర్వహించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.మీడియాకు సమాచారం ఇవ్వకపోవడంపై అభ్యంతరం|గ్రామసభ నిర్వహణకు సంబంధించి మీడియాకు కూడా ముందస్తు సమాచారం అందలేదని స్థానిక పాత్రికేయులు పేర్కొంటున్నారు. గురువారం రాత్రి, శుక్రవారం ఉదయం కొంతమంది వార్డు సభ్యులను సంప్రదించి సభకు సంబంధించిన ఏర్పాట్లు చేసినట్లు పట్టణంలో చర్చ జరుగుతోందని స్థానికులు చెబుతున్నారు. ఈ అంశంపై అధికారికంగా స్పష్టత ఇవ్వాలని వారు కోరుతున్నారు.గ్రామసభ నిర్వహణపై జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెల్లడించాలని, ప్రజల భాగస్వామ్యంతో పారదర్శకంగా గ్రామసభను తిరిగి నిర్వహించాలని పట్టణ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## గాంధీజీ ఆశయాలను ఆచరించాలి: చైర్మన్ జాము రవి



**శామీర్ పేట, అక్టోబర్ 2, నేటి శుభోదయ :** మహాత్మా గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని మూడుచింతలపల్లి మున్సిపల్ చైర్మన్ జాము రవి అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా గురువారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించి, గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా దేశ స్వాతంత్య్ర సాధనలో మహాత్మా గాంధీజీ అందించిన సేవలను, అహింసా సిద్ధాంతం ద్వారా ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చిన తీరును స్మరించుకున్నారు. సత్యం, శాంతి, అహింసా మార్గాల్లో గాంధీజీ చూపిన బాట నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నీరజ్ గౌడ్, నవీన్, అజయ్ కుమార్, ప్రభాకర్, రాజు, గోవర్ధన్ రెడ్డి, లత, శ్రీలత, నాయకులు వెంకట నరసింహారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, నర్సింలుతో పాటు మున్సిపల్ సిబ్బంది రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వర్ రెడ్డి, గౌతమి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ మోహన్ సింగ్, బిల్ కలెక్టర్లు, జవాన్లు తదితరులు పాల్గొని గాంధీజీకి నివాళులర్పించారు.

# అన్నదానం మహాదానం - మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి

- **కైలాస ప్రభాకర్ – పద్మ దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం**
- **పితృపక్షాల సందర్భంగా అన్నదానం: నంగునూరు సత్యనారాయణ**





**గజ్వేల్, అక్టోబర్ 02, నేటి శుభోదయ :** పితృపక్షాల పుణ్యదినాలను పురస్కరించుకుని సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని అంగడిపేట ఆంజనేయస్వామి ఆలయం వద్ద శుక్రవారం మహాలయ అమావాస్య సందర్భంగా ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అమావాస్య అన్న ప్రసాద వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ పట్టణ అధ్యక్షులు కైలాస ప్రభాకర్ – పద్మ దంపతుల ఆర్థిక సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి, మాజీ కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, కొమరవెల్లి ఆలయ డైరెక్టర్ నంగునూరు సత్యనారాయణ హాజరై భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దానాలన్నింటిలోకి అన్నదానం మహాదానమని కొనియాడారు. పితృపక్షాల పుణ్యకాలంలో ప్రతిరోజూ వివిధ దాతల ఉదార స్వభావంతో, సహకారంతో ఇక్కడ అన్నదాన కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరూ దైవభక్తిని, సేవాగుణాన్ని అలవర్చుకోవాలని, పేదలకు సహాయం చేయడంలో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న వాసవి సేవా సమితి సభ్యులకు, దాతలైన కైలాస ప్రభాకర్ దంపతులకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి అయిత సత్యనారాయణ, అత్తెల్లి లక్ష్మయ్య, దొంతుల సత్యనారాయణ, మల్యాల భద్రయ్య, కాశీనాథ్, కైలాస ప్రశాంత్, ఉమేష్, గందె సంతోష్‌లతో పాటు పలువురు వైశ్య ప్రముఖులు, ఆలయ అర్చకులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## శంషాబాద్ సమస్యలపై ఎమ్మెల్యే స్పందించాలి - రామునాయక్



**శంషాబాద్, అక్టోబర్ 02, నేటి శుభోదయ :** శంషాబాద్ ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు మరింత చొరవ చూపాలని తెలంగాణ రాష్ట్ర లంబాడి సేన అధ్యక్షుడు కేతావత్ రామునాయక్ కోరారు. పెద్ద షాపూర్ తండాకు సంబంధించిన పలు సమస్యలను ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా ఇప్పటివరకు పరిష్కారం కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు పదేపదే విన్నవించుకున్నా సమస్యలు పరిష్కారం కాకపోవడం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. బహదూర్‌గూడ గ్రామ రైతుల భూ సమస్యను మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి ఒక్కసారి లేఖ ద్వారా తీసుకెళ్లి పరిష్కరించే ప్రయత్నం చేయాలనే ఆలోచన ఎమ్మెల్యేకు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. ప్రజలు పలుమార్లు తమ సమస్యలను తెలియజేసినప్పటికీ స్పందన లేకపోవడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంతోపాటు క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి పరిష్కరించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంషాబాద్ ప్రాంతంలోని సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, సంబంధిత అధికారులతో సమన్వయం చేసి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రామునాయక్ డిమాండ్ చేశారు.

## గ్రామ సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి -సర్పంచ్ కమలమ్మ చెన్నయ్య

- రైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలి -మండల వ్యవసాయ అధికారి డి. విజయచంద్ర



**షాబాద్, అక్టోబర్ 2, నేటి శుభోదయ :** షాబాద్ మండల పరిధిలోని బోడంపహాడ్ గ్రామంలో స్థానిక సర్పంచ్ కమలమ్మ చెన్నయ్య అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి డి. విజయచంద్ర ముఖ్య అతిథిగా హాజరై రైతులకు గ్రామస్థులకు వ్యవసాయ రంగానికి సంబంధించిన కీలక అంశాలపై దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి డి. విజయచంద్ర మాట్లాడుతూ... గ్రామంలోని రైతులందరూ తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని సూచించారు నమోదు చేసుకోని రైతులకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు రైతు బంధు తదితర లబ్ధి పొందేందుకు సాంకేతిక ఇబ్బందులు ఎదురవుతాయని తెలిపారు ప్రభుత్వం అందించే ఎరువులు యూరియా మరియు ఇతర రాయితీ పథకాలను ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు సర్పంచ్ కమలమ్మ చెన్నయ్య మాట్లాడుతూ... గ్రామస్థుల సహకారంతో బోడంపహాడ్ గ్రామాన్ని మోడల్ పంచాయతీగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని తెలిపారు రాబోయే రోజుల్లో గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులను చేపట్టి, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కళ్లెం శ్రీనివాస్, వార్డ్ సభ్యులు కళ్ళెం చంద్రకళ,కారు సువర్ణ,సబరిగారి రాఘవేందర్,కారు లావణ్య,చాకలి శ్రీనివాస్,కళ్ళెం కృష్ణవేణికళ్ళెం ఆనంద్ మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గాంధీ ఆశయ సాధనకు యువత కృషి చేయాలి : మాజీ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్





**మల్కాజిగిరి, అక్టోబర్ 2, నేటి శుభోదయ :** మహాత్మా గాంధీ ఆశయాల సాధనకు నేటి యువత కృషి చేయాలని గౌతంనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని గౌతంనగర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో ఆమె భారత రాష్ట్ర సమితి నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలను నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని సునీత రాము యాదవ్ సూచించారు. దేశ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని అన్నారు.చిన్నారులకు క్రీడా పరికరాల పంపిణీగాంధీ జయంతిని పురస్కరించుకుని మేకల సునీత రాము యాదవ్ కార్యాలయంలో చిన్నారులకు క్రీడా పరికరాలను పంపిణీ చేశారు. క్యారం బోర్డులు, క్రికెట్ కిట్లు, వాలీబాల్ నెట్లు, షటిల్ బ్యాట్లను అందజేశారు. చిన్నారుల్లో క్రీడా ప్రతిభను ప్రోత్సహించడంతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలిని పెంపొందించేందుకు క్రీడలు దోహదపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు సిద్ధి రాములు, కాటం రాజు, నరహరి, మర్రి శ్రీను, శంకర్, చిట్టిబాబు, లక్ష్మణ్ యాదవ్, ఎస్వీఆర్ వెంకట్, గణేష్ నాయక్, భాను, విజయ్, మధు యాదవ్, ఏపీ ప్రసాద్, సుధాకర్, రాజేష్, భాస్కర్, దత్తు, అశోక్, కరే రాజు, హరీష్, దేవేందర్, బాలరాజు, జ్ఞానేదార్, యల్లం, మల్లేష్, మహిళా నాయకురాళ్లు లక్ష్మి , లలిత, ఫాతిమా, శైలజ, వరలక్ష్మి , సుమతి, సరిత, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## వ్యాయామ ఉపాధ్యాయుడు సాబేర్ పాషాకి ఘన సన్మానం

- గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో 157 వ జయంతి వేడుకలు







**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 2, నేటి శుభోదయ :** శుక్రవారం ఎల్ బి స్టేడియం ,హైదరాబాద్ లో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యం లో జాతిపిత మహాత్మా గాంధీ157 వ జయంతి సందర్భంగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,మంత్రులు పొన్నం ప్రభాకర్,అజహరుద్దీన్,వివేక్ వెంకట స్వామి, ఎమ్మెల్యేలు మాల్రెడ్డి రంగారెడ్డి,కోదండ రెడ్డిచే ప్రారంభించబడిన కార్యక్రమంలో ,వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వారికి రాష్ట్ర స్థాయిలో గుర్తించి సన్మానం చేయడం జరిగింది.అందులో భాగంగా వ్యాయామ విద్య ఉపాధ్యాయుడు ,మన ఊరు మన బడి స్థాపకులు మహ్మద్ సాబేర్ కి వారు చేసిన సామాజిక సేవ,పాఠశాలల అభివృద్ధిలో పాత్ర,విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి, వ్యాయామ విద్య అభివృద్ధికి చేస్తున్న కృషికి గుర్తింపుగా శుక్రవారం వారిని ఘనంగా సన్మానించి, ప్రశంస పత్రాన్ని అందించారు.సన్మానించి పెద్దలు ఉప్పల శ్రీనివాస్ గుప్తా,కల్వకుంట్ల సుజాత, గాంధారి ప్రభాకర్,గిరి బాబు బొమ్మపాల,నర్సింహులు తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా సాబేర్ మాట్లాడుతూ,తన సేవలను గుర్తించి తనను ఎంపిక చేసి సన్మానించినందుకు ధన్యవాదములు తెలిపారు..

## ఘనంగా మహాత్మ  గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు

- తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాసు శ్రీనివాసరెడ్డి





**తలకొండపల్లి, అక్టోబర్ 2, నేటి శుభోదయ :** మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను తలకొండపల్లి బస్టాండ్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాసు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాట్లాడుతూ....వారి దేశసేవ,త్యాగాలు,ఆశయాలను స్మరించుకున్నారు.జాతిపిత మహాత్మా గాంధీ సత్యం,అహింసా మార్గాలు, లాల్ బహదూర్ శాస్త్రి దేశసేవా స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్ డిసిసి ప్రధాన కార్యదర్శి రఘురాములు బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డిగ్రీ కృష్ణ మైనారిటీ మండల అధ్యక్షులు ఆరిఫ్ మాజీ సర్పంచులు రమేష్ శ్రీశైలం టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ మాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు జనార్దన్ రెడ్డి బిక్షపతి రామస్వామి బోళ్ల యాదగిరి జుట్టు తిరుపతి జూలపల్లి శ్రీనివాస్ రాఘవేందర్ గౌడ్ పురుషోత్తం కిరణ్ సురేష్ పవన్ కుమార్ జగ్గారెడ్డి రబ్బాని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుల వివక్ష నిర్మూలనకు ఉద్యమించాలి

- కేవీపీఎస్ ఆవిర్భావ దినోత్సవంలో నాయకుల పిలుపు






**మల్కాజిగిరి, అక్టోబరు 2, నేటి శుభోదయ :** కుల వివక్ష నిర్మూలన, సమానత్వం, ఆత్మ గౌరవం కోసం నిరంతరం ఉద్యమాలు కొన సాగించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) నాయకులు పిలుపునిచ్చారు. కేవీపీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మల్కాజిగిరిలో శుక్రవారం జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. సీనియర్ నాయకుడు ఎం.కృపాసాగర్ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కృపాసాగర్ మాట్లాడుతూ 1998 అక్టోబరు 2న ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలన లక్ష్యాలతో కేవీపీఎస్ ఆవిర్భవించిందన్నారు. 28 ఏళ్లుగా కుల వివక్షకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు చేపట్టినట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక చట్టం సాధన, కుల వివక్ష రూపాలపై అధ్యయనం, స్మశాన వాటికల కోసం పోరాటం వంటి కార్యక్రమాలు నిర్వహించినట్లు వివరించారు. 2007లో రంగారెడ్డి జిల్లాలో 152 గ్రామాల్లో 1,200 కిలోమీటర్ల మేర సైకిల్ యాత్ర చేపట్టి కుల వివక్షకు సంబంధించిన అనేక రూపాలను గుర్తించి, వాటిపై ఉద్యమాలు నిర్వహించినట్లు చెప్పారు.కులాంతర వివాహాలను వ్యతిరేకిస్తూ జరిగే దాడులను అడ్డుకోవడంతో పాటు అర్హులైన వారికి సంక్షేమ పథకాలు, పింఛన్లు, గృహాలు అందేలా పోరాటాలు చేసినట్లు తెలిపారు. మేడ్చల్ జిల్లాలోనూ పలు సమస్యల పరిష్కారానికి కేవీపీఎస్ ఉద్యమాలు నిర్వహించిందన్నారు. ప్రభుత్వాలు ప్రకటించిన సంక్షేమ పథకాలను అర్హులందరికీ అమలు చేయాలని కోరారు.కేంద్ర ప్రభుత్వ విధానాలపై కృపాసాగర్ విమర్శలు చేశారు. కుల, మత వివక్షకు తావులేని సామరస్య వాతావరణాన్ని ప్రభుత్వం కల్పించాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక సమానత్వం కోసం ప్రజలతో కలిసి భవిష్యత్తులోనూ ఉద్యమాలు కొనసాగిస్తామని తెలిపారు.మాజీ కౌన్సిలర్ చల్ల లీలావతి మాట్లాడుతూ మహిళలు, యువత ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమాలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలపై హింస, అత్యాచారాలను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.సామాజిక నాయకుడు జయరాజు మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లోనూ కుల వివక్ష కొనసాగుతోందని, ఆత్మగౌరవంతో జీవించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందన్నారు. కుల వివక్ష నిర్మూలనకు సంఘటిత పోరాటం అవసరమని పేర్కొన్నారు.కేవీపీఎస్ సీనియర్ నాయకురాలు మీనాకుమారి మాట్లాడుతూ కుల వివక్ష గ్రామాలకే పరిమితం కాకుండా పట్టణాల్లోనూ కనిపిస్తోందన్నారు. వివక్షను అరికట్టేందుకు ప్రభుత్వం కఠినమైన చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమానికి జిల్లా కన్వీనర్ రమేష్ దర్శనం అధ్యక్షత వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన సంక్షేమ పథకాలను సమర్థంగా అమలు చేయాలని, లేకుంటే ప్రజల సహకారంతో ఉద్యమాలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో కో–కన్వీనర్లు లక్ష్మి , మధు, భాగ్య, శ్యామ్ బాలయ్యతో పాటు సూర్యకుమార్, ప్రదీప్, దాసు, గుప్తా, మురళీమోహన్, యాదగిరి, చిట్టెమ్మ, నరేష్ తదితరులు పాల్గొన్నారు. ప్రభాకర్ వందన సమర్పణ చేశారు.

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620

# జర్నలిస్టుల ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు.

- **గాంధీజీ ఆశయాలను నేటి తరానికి అందించాలి. ఎంపీడీవో పల్లి భాగ్యశ్రీ**




**ఏన్కూరు, అక్టోబర్ 2, నేటి శుభోదయ :** ఏన్కూరు మండల కేంద్రంలోని జెడ్పీ హెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో ఏన్కూరు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన ఎంపీడీవో పల్లి భాగ్య శ్రీ , మార్కెట్ కమిటీ చైర్మన్ లచ్చిరాం నాయక్, మేడ ధర్మారావుగాంధీజీ విగ్రహానికి పూలమాల నివాళులర్పించారుదేశానికి అందించిన సేవలను, స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన పోషించిన పాత్రను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీడీవో పల్లి భాగ్యశ్రీ మాట్లాడుతూ.. గాంధీజీ పాటించిన సత్యం, అహింస, శాంతి సిద్ధాంతాలు నేటి సమాజానికి ఎంతో అవసరమని అన్నారు. గాంధీజీ ఆశయాలను నేటి తరం ఆదర్శంగా తీసుకుని సమాజంలో శాంతి, సామరస్యాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.జాతీయ నాయకుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలను నిర్వహిస్తూ వారి సేవలను ప్రజలకు గుర్తుచేస్తూ సామాజిక చైతన్యం తీసుకురావడంలో ఏన్కూరు ప్రెస్ క్లబ్ చేస్తున్న కృషిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్క్లబ్ అధ్యక్షుడు ఇస్లావత్ నరసింహారావు, ఎమ్మెస్ గోపాలరావు, అశోక్ రెడ్డి, వినోద్, సాయి,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరిలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు....





**మల్కాజిగిరి, అక్టోబర్ 2, నేటి శుభోదయ :** జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని మల్కాజిగిరిలో గురువారం పలుచోట్ల వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివిధ సంస్థలు, రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో గాంధీజీ చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలను, అహింసా సిద్ధాంతాన్ని స్మరించుకున్నారు. మల్కాజిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది ఆధ్వర్యంలో గాంధీ జయంతి కార్యక్రమం నిర్వహించారు. మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన చూపిన సత్యం, అహింస మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని ఆకాంక్షించారు.మల్కాజిగిరి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సురేష్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. గాంధీజీ దేశ స్వాతంత్ర్య ఉద్యమానికి చేసిన సేవలను స్మరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మల్కాజిగిరి గాంధీ పార్కులోని మహాత్మా గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. గాంధీజీ ఆశయాలను ప్రజలు ఆచరించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనూ గాంధీ జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. పార్టీ నాయకులు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశ ప్రజలను ఏకతాటిపైకి తీసుకురావడంలో గాంధీజీ చేసిన కృషిని స్మరించుకున్నారు. కార్యక్రమాల్లో పలువురు నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

# గాంధీ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు

- **దేవరయాంజాల్‌లో 15వ సంవత్సరం రక్తదాన శిబిరం**






**శామీర్‌పేట్, అక్టోబర్ 2, నేటి శుభోదయ :** జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని దేవరయాంజాల్‌లో సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. కీసర సర్కిల్ తరఫున, వికాస్ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులు, మాజీ ప్రజాప్రతినిధులు, పుర ప్రముఖులు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, సేవా మార్గాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.అనంతరం దేవరయాంజాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లైఫ్ సేవ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో 15వ సంవత్సరం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథుల చేతుల మీదుగా శిబిరాన్ని ప్రారంభించారు. అత్యవసర సమయాల్లో రక్తం అందుబాటులో ఉండటం ద్వారా ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని, యువత స్వచ్ఛందంగా రక్తదానానికి ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. శిబిరంలో సుమారు 50 మంది రక్తదానం చేశారు.గాంధీ జయంతి సందర్భంగా వరుసగా 15వ సంవత్సరం రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తూ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్న లైఫ్ సేవ్ ఆర్గనైజేషన్ సభ్యులను నాయకులు అభినందించారు.కార్యక్రమంలో జిల్లా ఆర్టీఏ సభ్యుడు బి.జైపాల్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి.మహిపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ గోల్డ్ శ్రీనివాస్, జాతీయ కళామండలి అధ్యక్షుడు ఎన్.వై.అశోక్, మాజీ కౌన్సిలర్ పి.నర్సింగ్ రావు గౌడ్, మాజీ వార్డు సభ్యులు డి.ప్రకాష్ గౌడ్, రామాలయం మాజీ చైర్మన్ పి.లక్ష్మీనారాయణ, మాజీ ధర్మకర్తలు పి.నర్సింహారెడ్డి, బి.శ్రీనివాస్, డి.రాజమోహన్, నాయకులు ఆర్.నాగరాజ్ గౌడ్, వి.నర్సింహారెడ్డి, పుర ప్రముఖులు డి.శ్రీరాములు గౌడ్, పి.ఆనంద్, డి.శ్రీనివాస్ గౌడ్, డి.విజయ్ కుమార్, వికాస్ మండలి సభ్యులు యు.ప్రవీణ్ కుమార్, ఎం.శ్రీపాల్ గౌడ్, టీ.అరుణ్, లైఫ్ సేవ్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు బీటెక్ సాయికిరణ్ గౌడ్, సభ్యులు పి.రాజశేఖర్ గౌడ్, జి.శ్రీనివాస్ రెడ్డి, ఎస్.కరుణాకర్ రెడ్డి, టీ.ప్రవీణ్, జే.వెంకటేశ్, ఎస్.నరేందర్ గౌడ్, సూపరవ◌ైజర్ ఎం.ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# సౌర విద్యుత్‌తో బిల్లులు, కాలుష్యాన్ని తగ్గించుకోవచ్చు

- **మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**




**మల్కాజిగిరి, అక్టోబరు 2, నేటి శుభోదయ :** సౌర విద్యుత్ వినియోగాన్ని పెంచడం ద్వారా విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సైనిక్‌పురి డివిజన్ పరిధిలోని మౌలాలి సబ్‌స్టేషన్‌లో నిర్వహించిన 'సేవాసేతు అభియాన్–ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన' వినియోగదారుల అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సూర్య ఘర్ పథకం ద్వారా గృహ విద్యుత్ వినియోగదారులు ఇళ్ల పైకప్పులపై సౌర విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకుని నెలకు 360 యూనిట్ల వరకు విద్యుత్ ప్రయోజనం పొందే అవకాశం ఉందన్నారు. పథకం కింద అందే సబ్సిడీని లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేసేలా పారదర్శక విధానం అమలు చేస్తున్నట్లు తెలిపారు. అదనంగా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను గ్రిడ్‌కు సరఫరా చేస్తే నెట్ మీటరింగ్ ద్వారా ఆర్థిక ప్రయోజనం పొందవచ్చని వివరించారు.జాతీయ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని, మూడు కిలోవాట్ల వరకు సౌర విద్యుత్ వ్యవస్థ ఏర్పాటుకు బ్యాంకుల సహకారంతో రుణ సదుపాయం పొందే అవకాశం ఉందన్నారు. గృహ విద్యుత్ కనెక్షన్, సొంత రూఫ్‌టాప్ వంటి అర్హతలు ఉన్న వినియోగదారులు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సౌర విద్యుత్ వినియోగంతో బొగ్గు, నీటి వంటి సహజ వనరుల వినియోగం తగ్గడంతో పాటు కాలుష్య నియంత్రణకు దోహదపడుతుందని పేర్కొన్నారు.విద్యుత్ మౌలిక వసతులకు రూ.42 కోట్ల పనులుమల్కాజిగిరి నియోజకవర్గంలో విద్యుత్ మౌలిక వసతుల అభివృద్ధికి సుమారు రూ.42 కోట్ల విలువైన పనులు మంజూరైనట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇందులో 72 కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు, 23 కిలోమీటర్ల మేర సింగిల్‌ఫేజ్‌ను త్రీ ఫేజ్‌గా మార్చే పనులు, మూడు సబ్‌స్టేషన్లు, 150 కొత్త విద్యుత్ స్తంభాలు, బంచ్ కేబుళ్ల ఏర్పాటు తదితర పనులు ఉన్నాయని వివరించారు. ప్రజలకు మెరుగైన విద్యుత్ సరఫరా అందించేందుకు విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది చేస్తున్న కృషిని అభినందించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సూర్య ఘర్ పథకంపై అవగాహన కల్పించాలని కోరారు.కార్యక్రమంలో ఎస్ఈ వెంకన్న, డీఈ అన్వర్ పాషా, టెక్నికల్ డీఈ శ్రీనివాస్, ఏడీఈలు రాజశేఖర్, బాబయ్య, ఏఈలు వెంకట్ రెడ్డి, లక్ష్మి , బాలరాజు, విద్యుత్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వెంకన్న, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు జేఏసీ వెంకన్న, అమీనుద్దీన్, ప్రభాకర్ గౌడ్, చిన్న యాదవ్, సంతోష్ గుప్తా, జోగు శ్రీనివాస్, ఉపేందర్, నవాబ్, దినేష్, మహేష్, సురేష్, ఇబ్రహీం, నయీం, రఫీక్, సూర్య ప్రకాష్, వేణు మురళి నాయుడు, శ్రీనివాస్, సుమన్ గౌడ్, నర్సింగ్ రావు, నరేష్, రజిని, శారద, విద్యుత్ శాఖ సిబ్బంది, సౌర విద్యుత్ వినియోగదారులు, సోలార్ సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# టేకాఫ్ సమయంలో విమానంలో కలకలం




**శంషాబాద్, అక్టోబర్ 02, నేటి శుభోదయ :** శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అర్ధరాత్రి ఓ ప్రయాణికుడి ప్రవర్తనతో కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కడపకు వెళ్లేందుకు సిద్ధమైన ఇండిగో విమానంలో టేకాఫ్‌కు ముందు ఓ ప్రయాణికుడు అత్యవసర ద్వారం తెరిచేందుకు ప్రయత్నించినట్లు సమాచారం. విమానంలో టేకాఫ్‌కు సంబంధించిన ప్రక్రియ కొనసాగుతున్న సమయంలో సదరు ప్రయాణికుడు ఎమర్జెన్సీ డోర్ వైపు వెళ్లి దాన్ని తెరిచేందుకు ప్రయత్నించినట్లు తెలుస్తోంది. దీనిని గమనించిన విమాన సిబ్బంది వెంటనే అప్రమత్తమై అతడిని అడ్డుకున్నట్లు సమాచారం. దీంతో విమానంలో ఉన్న ఇతర ప్రయాణికుల్లో ఆందోళన నెలకొంది. అనంతరం సదరు ప్రయాణికుడిని విమానాశ్రయ భద్రతా సిబ్బంది అదుపులోకి తీసుకుని శంషాబాద్ ఆర్జీఐఏ పోలీసులకు అప్పగించినట్లు తెలిసింది. ప్రయాణికుడు ఎమర్జెన్సీ డోర్ తెరవడానికి ప్రయత్నించడానికి గల కారణాలపై పోలీసులు విచారణ చేపట్టినట్లు సమాచారం. ఈ ఘటనతో విమానాశ్రయంలో కొద్దిసేపు ఉత్కంఠ నెలకొనగా, విమాన భద్రతకు సంబంధించి సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు పోలీసుల విచారణ అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది.

# చందన్‌వెల్లిలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

- **స్మార్ట్ రేషన్ కార్డులు, హెల్మెట్ల పంపిణీ**





**షాబాద్, అక్టోబర్ 2, నేటి శుభోదయ :** షాబాద్ మండలం చందన్‌వెల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు స్మార్ట్ రేషన్ కార్డులు, ఇంటి మహాలక్ష్మి పథకానికి సంబంధించిన ప్రయోజనాలు, యువతకు హెల్మెట్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి హాజరై మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అర్హులైన గ్రామస్తులకు స్మార్ట్ రేషన్ కార్డులు, యువతకు హెల్మెట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ యువత తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం ద్వారా ప్రమాదాల నుంచి రక్షణ పొందవచ్చని సూచించారు. గ్రామీణ ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో షాబాద్ సీఐ లక్ష్మి రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, గ్రామ సర్పంచ్ నవనీత స్వామి, గ్రామ ప్రజలు, నాయకులు, అధికారులు, యువత తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- **అలియాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి**



**శామీర్ పేట, అక్టోబర్ 2, నేటి శుభోదయ :** జాతిపిత మహాత్మా గాంధీజీ దేశ స్వాతంత్ర్యం కోసం చేసిన పోరాటం, త్యాగాలు చిరస్మరణీయమని అలియాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి అన్నారు. గాంధీజీ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పట్టణ ప్రజలకు పిలుపునిచ్చారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గురువారం అలియాబాద్ మున్సిపల్ కార్యాలయం వద్ద గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో మహాత్మా గాంధీజీ పోషించిన పాత్ర ఎంతో కీలకమైందని, సత్యం, అహింసా సిద్ధాంతాలతో ఆయన సాగించిన పోరాటం యావత్ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలను నేటి తరానికి అందించడంతో పాటు, ఆయన చూపిన మార్గంలో పయనిస్తూ సమాజ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు ముద్దం సుధాకర్ రెడ్డి, గూదె వెంకటేష్, సామల జస్వంత్ రెడ్డి, మున్సిపల్ మేనేజర్ వేణుగోపాల్, మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తుంకి బిక్షపతి, నాయకులు కంఠం కృష్ణారెడ్డి, కోడూరి దినేష్‌తో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల అవసరాలకే ప్రాధాన్యం.. అభివృద్ధి పనుల ఎంపిక





**కేశంపేట, అక్టోబర్ 2, నేటి శుభోదయ :** కేశంపేట మండలం కాకునూరు గ్రామంలో శుక్రవారం గ్రామసభ నిర్వహించి గ్రామ అభివృద్ధికి అవసరమైన పనులను గుర్తించారు. ప్రజల సూచనలు, గ్రామ అవసరాలను పరిగణనలోకి తీసుకుని నీటి సంరక్షణ, గ్రామీణ మౌలిక వసతులు, జీవనోపాధి, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన పనులకు ప్రాధాన్యత ఇచ్చారు. అత్యవసరంగా చేపట్టాల్సిన పనులపై ప్రజలతో చర్చించి, వాటిని ప్రాధాన్యత క్రమంలో ఎంపిక చేశారు. అనంతరం గ్రామసభ తీర్మానం ద్వారా అభివృద్ధి పనుల ప్రణాళికను రూపొందించారు. ప్రజల భాగస్వామ్యంతో గ్రామ అవసరాలను గుర్తించి, పారదర్శకంగా పనులు చేపట్టడమే లక్ష్యమని తెలిపారు. గ్రామ సమగ్ర అభివృద్ధికి ప్రజలు సహకరించాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుడ్డోళ్ల రాజు, ఉపసర్పంచ్ జట్టూరి జయమ్మ నాగిరెడ్డి, వార్డు సభ్యులు, ఏపీఎం, పంచాయతీ కార్యదర్శి రమాదేవి, గ్రామస్థాయి అధికారులు, యువత, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# టీ.డబ్ల్యూ.యూ, ఎస్.డబ్ల్యూ.ఎఫ్ కూటమిని గెలిపించండి.

- **ఎస్.డబ్ల్యూ.ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీఎస్ రావు**
- **ఇబ్రహీంపట్నం డిపోలో ఆర్టీసీ ఎన్నికల ప్రచారం.**
- **ఎస్.డబ్ల్యూ.ఎఫ్ డిపో కార్యాలయం ప్రారంభం.**





**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 2, నేటి శుభోదయ :** శుక్రవారం ఇబ్రహీంపట్నం పట్టణ కేంద్రంలో అక్టోబర్ 9న జరిగే ఆర్టీసీ ఎన్నికల్లో అశ్వద్ధామ రెడ్డి బలపరిచిన టీఎంయూ మరియు స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ఎస్ డబ్ల్యూఎఫ్ (సిఐటియు) ఐక్య కూటమి కి అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని ఈరోజు ఇబ్రహీంపట్నం ఆర్టీసీ బస్ డిపోలో ప్రచారం నిర్వహించడం జరిగింది. కండక్టర్లు డ్రైవర్లను మరియు సిబ్బందిని ఓట్లు వేయాలని అభ్యర్థించడం జరిగింది. అనంతరం ఎస్.డబ్ల్యూ.ఎఫ్ ఇబ్రహీంపట్నం డిపో కార్యాలయాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.ఎస్ రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా వి ఎస్ రావు మాట్లాడుతూ,ఎస్ డబ్ల్యూ ఎఫ్ నాయకత్వంలో ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి సుదీర్ఘకాలం పాటు పోరాటాలు చేశామని అన్నారు. ఉద్యోగుల హక్కులతో పాటు సంస్థ పరిరక్షణ కోసం సిఐటియు పోరాడిందన్నారు. ఆర్టీసీ కార్మికుల సమస్యల పైన సంస్థ పరిరక్షణ పైన సంపూర్ణ అవగాహన కలిగి పరిష్కారాలు చూపగలిగిన రాజులేని పోరాటాలు చేయగలిగే టిడబ్ల్యూ.యు మరియు ఎస్.డబ్ల్యూ.ఎఫ్ కూటమికి రాబోయే ఎన్నికల్లో అత్యధిక ఓట్లు వేసి గుర్తింపు సంఘంగా ఎన్నుకోవాలన్నారు. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేయటానికి ఈ కూటమి కృషి చేస్తుందన్నారు. ఆర్టీసీ కార్మికుల వేతనాలు పెరగడంతో పాటు ఆర్.పి.ఎస్ ను కోల్పోకుండా కాపాడటానికి కృషి చేస్తామన్నారు.కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల ఆర్టీసీ కార్మికుల ఉద్యోగాలకు సంస్థ విస్తరణకు ముప్పు ఏర్పడుతుందన్నారు. విద్యుత్ బస్సులను నేరుగా ఆర్టీసీనే కొనుగోలు చేయాలన్నారు. అన్ని కేటగిరీలలో పని భారం వేధింపులు విపరీతంగా పెరిగిపోయాయని, ఎనిమిది గంటల పని దినాన్ని, ట్రాఫిక్ సెక్షన్లో అమలు చేసేలా కూటమి కృషి చేస్తుందని తెలిపారు. మహిళా కార్మికులకు అవసరమైన సదుపాయాలు కల్పించడం కోసం కూటమి కట్టుబడి ఉందన్నారు. కండక్టర్, డ్రైవర్లను ,గ్యారేజీలలో ఔట్సోర్సింగ్ పద్ధతిలో కాకుండా రెగ్యులర్ ప్రాతిపదికన రిక్రూట్మెంట్ చేయుటకు కూటమి కృషి చేస్తుందని తెలిపారు. బాణం గుర్తుపై అత్యధిక ఓట్లు వేసి గెలిపించగలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పి.రవీందర్ రెడ్డి, ఎస్.డబ్ల్యూ.ఎఫ్ రీజనల్ సెక్రటరీ ఎస్. కృష్ణ, జోనల్ ప్రెసిడెంట్ ప్రకాష్, రాష్ట్ర కార్యదర్శి జి.ఆర్ రెడ్డి,టిఎంయూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జి.ఆర్ చందర్, డిపో ప్రెసిడెంట్ టి.ఎస్ రెడ్డి, డిపో సెక్రటరీ ఎంసీ జంగయ్య, జిల్లా మైసయ్య, ఎస్ డబ్ల్యూ ఎఫ్ డిపో అధ్యక్ష కార్యదర్శులు చెరుకూరి నరసింహ పల్నాటి జంగయ్య సిఐటియు మున్సిపల్ కార్యదర్శి సిహెచ్ ఎల్లేష్, మండల కన్వీనర్ జగన్ పోల్కంపల్లి, ప్రజా సంఘాల నాయకులు బి.సామెల్, బుగ్గరాములు,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

- **ఘనంగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ 12 వసంతాల వేడుకలు**
- **పేదింటి ఆడబిడ్డలకు కేసీఆరే మేనమామ: వంటేరు ప్రతాపరెడ్డి**
- **అబద్ధాల పునాదులపై రేవంత్ సర్కార్.. తులం బంగారం హామీ ఏమైంది?**





**గజ్వేల్, అక్టోబర్ 02, నేటి శుభోదయ :** పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక భరోసానిస్తూ ప్రవేశపెట్టిన ప్రతిష్టాత్మక కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ పథకాలు విజయవంతంగా 12 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గజ్వేల్ నియోజకవర్గంలో వేడుకలు ఘనంగా జరిగాయి. గజ్వేల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వంటేరు ప్రతాప రెడ్డి ఆధ్వర్యంలో మహిళా ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణులు కలిసి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాప రెడ్డి మాట్లాడుతూ మహనీయుల ఆశయాల స్ఫూర్తితో తెలంగాణలో పెళ్లి చేసుకునే ప్రతి ఆడబిడ్డకు కేసీఆర్ మేనమామలా అండగా నిలిచారన్నారు. కానుకగా ₹1,11,116 అందించి లక్షలాది కుటుంబాల్లో వెలుగులు నింపిన మహానాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై వంటేరు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అబద్ధాల పునాదుల మీద ఏర్పడిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. అధికారంలోకి వస్తే ఆడబిడ్డల పెళ్లిళ్లకు లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని నమ్మించి, నేడు మోసం చేసిందని మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనలో మహిళల హక్కులు కాలరాయబడుతున్నాయని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో మహిళల ఆరోగ్యం, సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్ వంటి అద్భుతమైన పథకాలను రద్దు చేసి, నేడు గర్భిణీలను, మహిళలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలన పట్ల ప్రజలు తీవ్ర విరక్తి చెందారని, మళ్లీ ఎన్నికలు ఎప్పుడు వస్తాయా అని ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణలో రాబోయేది మళ్లీ కేసీఆర్ ప్రభుత్వమేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిశెట్టి చందనా రవీందర్, వైస్ చైర్పర్సన్ పద్మాబాయి నర్సింగరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్.సి. రాజమౌళి, పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, రాష్ట్ర నాయకులు ఖాజా విరాసత్ అలీ, కౌన్సిలర్లు బొగ్గుల స్వప్న సురేష్, కాముని మురళి, మామిడి శ్రీధర్, కోట బాబు, మన్నె రూపా వెంకటేష్, కప్ప మమతా పోచయ్య, గుంటుకు రాజు, మరికంటి కనకయ్య, నాయకులు అహ్మద్, స్వామి చారి, నరేందర్ మరియు పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు, మహిళా ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# గాంధీజీ ఆశయాలను ఆచరించాలి: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మల్కాజ్‌గిరి, అక్టోబర్ 2, నేటి శుభోదయ :** జాతిపిత మహాత్మా గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి, సామరస్య మార్గాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. గాంధీ జయంతి సందర్భంగా మల్కాజ్‌గిరి చౌరస్తాలోని గాంధీ పార్క్‌లో గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శాంతి, అహింసా మార్గంలో పయనిస్తూ దేశ స్వాతంత్ర్య ఉద్యమానికి గాంధీజీ నాయకత్వం వహించారని, ఆయన సిద్ధాంతాలు ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందికి స్ఫూర్తిగా నిలిచాయని అన్నారు. సత్యం, అహింస, శాంతి, సామరస్యంతో కూడిన గాంధీజీ ఆశయాలను ప్రజలు తమ జీవితాల్లో ఆచరించాలని సూచించారు.కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు నిరుగొండ జగదీష్ గౌడ్, మేకల సునీత, రాము యాదవ్, బీఆర్ఎస్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, జేఏసీ వెంకన్న, అమీనుద్దీన్, ప్రభాకర్ గౌడ్, చిన్న యాదవ్, సురేష్, జేకే సాయి గౌడ్, సుమన్ గౌడ్, అనిల్, ఆదినారాయణ, సంతోష్ గుప్తా, నవీన్, నవాబ్, జంగా రాజు, సతీష్, కన్నా, నర్సింగ్ రావు, శ్రీనివాస్ గౌడ్, బైర్ అనిల్, శ్రీకాంత్, రవి, లక్ష్మణ్, సిద్దిరాములు, గణేష్, శ్రీనివాస్ రెడ్డి, శేఖర్ గౌడ్, విజయ్ రెడ్డి, రామకృష్ణ, రాజేష్, కిట్టు, కనకరాజు, శ్రీనివాస్, దినేష్, నరేష్, వినీత్, వైశాలి తదితరులతో పాటు మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# గాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళులు:నివాళులు అర్పించిన మున్సిపల్ వైస్ చైర్మన్ అర్ధ సుధాకర్ రెడ్డి

**వికారాబాద్, అక్టోబర్ 2, నేటి శుభోదయ :**
వికారాబాద్: గాంధీ జయంతి సందర్భంగా వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని గాంధీ పార్క్‌లో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అర్ధ సుధాకర్ రెడ్డి, టీసీసీబీ డీసీఎంఎస్ డైరెక్టర్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ కిషన్ నాయక్, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వనాథం సత్యనారాయణ, బి బ్లాక్ అధ్యక్షులు అనంత రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు రత్నా రెడ్డి, కౌన్సిలర్లు వినోద్ కుమార్, అనంత రెడ్డి, రాకేష్, సుధాకర్, విశ్వనాథం రాఘవేందర్, మల్లికార్జున్ గౌడ్, రామకృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్ మురళి,



మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు నాగరాజు, గంగుల యాదవ్, వసంత్, శేఖర్, షేక్ బాబా తదితరులు పాల్గొన్నారు.

# నాగర్‌కర్నూల్ జిల్లా దళిత మోర్చా ఉపాధ్యక్షుడిగా పెరుమళ్ల రాజు నియామకం

- **దళిత మోర్చా బలోపేతానికి,అలాగే బీజేపీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తా!**
- **తలకొండపల్లి మాజీ ఎంపిటిసి పెరుమళ్ళ రాజు**



**తలకొండపల్లి, అక్టోబర్ 2, నేటి శుభోదయ :**
నాగర్‌కర్నూల్ జిల్లా దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా తలకొండపల్లికి చెందిన మాజీ ఎంపీటీసీ పెరుమళ్ల రాజు నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది.తన నియామకానికి సహకరించిన బీజేపీ జాతీయ ఓబిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి తో పాటు పార్టీ పెద్దలకు పేరుమళ్ల రాజు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, అప్పగించిన బాధ్యతలను అత్యంత నిబద్ధతతో నిర్వహిస్తానని స్పష్టం చేశారు. దళిత మోర్చా బలోపేతానికి,అలాగే బీజేపీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తల సహకారంతో ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తూ ముందుకు సాగుతానని రాజు పేర్కొన్నారు.

# వికారాబాద్‌లో ఘనంగా 'తొలి ముద్ద' కార్యక్రమం ప్రారంభం

- **చిన్నారుల సంపూర్ణ వికాసానికి పౌష్టికాహారం ఎంతో కీలకం**





**వికారాబాద్, అక్టోబర్ 2, నేటి శుభోదయ :**
వికారాబాద్: చిన్నారులకు పౌష్టికాహారం అందించి వారి శారీరక, మానసిక వికాసానికి తోడ్పడే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 'తొలి ముద్ద' కార్యక్రమాన్ని వికారాబాద్‌లో ఘనంగా ప్రారంభించారు. మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని రామయ్య గూడ అంగన్వాడీ కేంద్రంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సుధీర్, వికారాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్ధ సుధాకర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై చిన్నారులకు పౌష్టికాహారంతో కూడిన అల్పాహారం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు సమతుల్యమైన పోషకాహారం ఎంతో అవసరమన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా నాణ్యమైన పౌష్టికాహారం అందించడంతో పాటు పిల్లల ఆరోగ్యం, ఎదుగుదలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.'తొలి ముద్ద' కార్యక్రమం ద్వారా చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నివారించి ఆరోగ్యకరమైన ఎదుగుదలకు దోహదపడుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం చేపట్టిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, శాసన సభాపతి, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్‌కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం అనన్యకు పలువురు అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో 19వ వార్డు కౌన్సిలర్ జగదీశ్వరి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కె. కాంతారావు, సీడీపీవో ఈ. శ్రీలత, సూపర్‌వైజర్ షాలిని, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ ఆశయాలు ఆచరణీయ మార్గదర్శకాలు

- **కొంపల్లిలో మహాత్ముడి విగ్రహానికి ఈటల రాజేందర్ నివాళులు**









**మేడ్చల్ మల్కాజ్గిరి, అక్టోబర్ 2, నేటి శుభోదయ :**
జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా కొంపల్లిలో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ బీజేపీ శ్రేణులతో కలిసి గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, సేవా మార్గాలు సమాజానికి ఎప్పటికీ మార్గదర్శకాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అక్టోబరు 2న దేశవ్యాప్తంగా గాంధీ జయంతిని నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోంది.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజాసేవలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న 'సేవా సంకల్ప్ అభియాన్'లో భాగంగా స్వచ్ఛత కార్యక్రమంలో ఈటల రాజేందర్ పాల్గొన్నారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడి వారి సేవలను అభినందించి సత్కరించారు. పరిశుభ్రమైన పరిసరాల కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మేడ్చల్–మల్కాజిగిరి అర్బన్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు డి.గిరివర్ధన్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయశ్రీ, రాష్ట్ర నాయకుడు డా.ఎస్.మల్లారెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు జే.కే.శేఖర్ యాదవ్, జిల్లా నాయకులు రాజిరెడ్డి, శివాజీ రాజు, మాధురి, జనార్దన్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పెద్దబుద్దుల సతీష్ సాగర్, శ్రీనివాస్ యాదవ్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు సాయి కృష్ణ రెడ్డి, శ్యామ్ కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా భద్రతే లక్ష్యం -ప్రజలకు అండగా ఎన్ ఎన్ ఆర్ ఫౌండేషన్వ్యవస్థాపకులు నాయిని నవీన్ రెడ్డి



**నేటి శుభోదయ :** శుక్రవారం యాచారం మండల పరిధిలోని నిన్న చౌదర్ పల్లి గ్రామంలో మధ్యాహ్నం జరిగిన చైన్ లాక్కెళ్లిన ఘటన గురించి తెలుసుకున్న ఎన్ ఎన్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాయిని నవీన్ రెడ్డి. ఈరోజు చైన్ పోగొట్టుకున్న మారోజు వజ్రమ్మ ని పరామర్శించి,ఘటనకు సంబంధించిన వివరాలను తెలుసుకుని ధైర్యం చెప్పారు.ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు ఎన్ ఎన్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల్లో స్పష్టంగా రికార్డ్ కావడంతో, ఆ దృశ్యాలు పోలీసుల విచారణకు ఉపయోగపడ్డాయి.సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా పోలీసులు నిందితురాలిని గుర్తించి పట్టుకోవడం జరిగింది.ప్రజల భద్రత కోసం ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాలు కేవలం కెమెరాలు కాదు గ్రామానికి నిఘా కవచం.ఒక ఘటన జరిగినప్పుడు దానికి సంబంధించిన ఆధారాలు అందుబాటులో ఉండేలా సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయడం వల్ల చౌదర్ పల్లి గ్రామ భద్రతకు ఎంతో ఉపయోగపడుతోంది.ప్రజల భద్రత కోసం ముందుచూపుతో సి సి టీవీ కెమెరాలను ఏర్పాటు చేసిన ఎన్ ఎన్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాయిని నవీన్ రెడ్డి. ప్రజల భద్రతకు ప్రాధాన్యతగ్రామ భద్రతకు సీసీటీవీ రక్షణఆపదలో ప్రజలకు అండగా నిలవడమే ఎన్ ఎన్ ఆర్ ఫౌండేషన్ సేవా స్ఫూర్తి.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కేశమోని రాజు, ఎన్ ఎన్ ఆర్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఎలిమ్ ఎంబీ చర్చిలో ఘనంగా 'రైస్ అప్' యూత్ రిట్రీట్ వేడుకలు




**కూకట్పల్లి, అక్టోబర్ 2, నేటి శుభోదయ :** బాలానగర్ డివిజన్ పరధిలోని ఎలిమ్ ఎంబీ చర్చిలో 'రైస్ అప్' (Rise Up) యూత్ రిట్రీట్ వేడుకలు శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఇఎంబీసీ (EMBC) యూత్ ఆధ్వర్యంలో, చర్చి కమిటీ ప్రత్యేక సహకారంతో జరిగిన ఈ ప్రత్యేక ఆధ్యాత్మిక కూడికలో స్థానిక యువతీ యువకులతో పాటు వివిధ సంఘాలకు చెందిన యవనస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు. భక్తిశ్రద్ధలు, అత్యంత ఉత్సాహభరితమైన కీర్తనలు, స్తుతి ఆరాధనతో ఈ వేడుకలు ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమానికి పాస్టర్ ఎర్నెస్ట్ మోహంతి, జూబ్లీహిల్స్ క్రిస్టియన్ మైనారిటీ సభ్యురాలు టి. ప్రవీణ, న్యాయనిర్ణేతలు దినకర్ మరియు నిర్మల దినకర్ సంయుక్తంగా అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఎలిమ్ ఎంబీ చర్చ్ పాస్టర్ రెవ. జి.కె. ప్రసాద్ మాట్లాడుతూ.. "ఇలాంటి యూత్ రిట్రీట్ ప్రోగ్రామ్‌లు యువతీ యువకుల మధ్య స్నేహభావాన్ని, ఐక్యతను పెంపొందించడానికి ఎంతగానో దోహదపడతాయి. నేటి సమాజంలో యువత తమ జీవితాల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు కలిగి ఉండటం అత్యంత ఆవశ్యకం. ఈ ప్రోగ్రామ్ ద్వారా లభించే దైవసందేశం యువతలో సరికొత్త ఆధ్యాత్మిక చైతన్యాన్ని, నిరీక్షణను నింపుతుంది" అని పేర్కొన్నారు.ముఖ్య వక్తగా విచ్చేసిన దైవజనులు పాస్టర్ ఎర్నెస్ట్ మోహంతి మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో యువత ఎదుర్కొంటున్న మానసిక, సామాజిక సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు బైబిల్ ఆధారిత పరిష్కారాలను వివరించారు. వివిధ రకాల చెడు అలవాట్లు, వ్యసనాల బారిన పడకుండా దైవమార్గంలో ఎలా విజయం సాధించవచ్చో శక్తివంతమైన సందేశం ద్వారా మార్గదర్శనం చేశారు. విద్య, కెరీర్, వ్యక్తిగత జీవితంలో ఎదురవుతున్న గందరగోళాల నుండి విముక్తి పొంది ప్రకాశవంతమైన భవిష్యత్తును అందుకునేలా యువత కోసం ప్రత్యేకంగా ప్రార్థనలు నిర్వహించారు.ఆధ్యాత్మిక సందేశాలతో పాటు యువతలో దాగి ఉన్న సృజనాత్మక నైపుణ్యాలను వెలికితీసేందుకు ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. వాక్య పరిజ్ఞానాన్ని, సంగీత ప్రతిభను పరీక్షించేలా బైబిల్ క్విజ్, పాటల పోటీలు ఉత్సాహంగా సాగాయి. యువత ఆలోచనా దృక్పథాన్ని పదునుపెట్టే చర్చా కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి నిర్వాహకులు బహుమతులను అందజేశారు.ఈ రిట్రీట్ ద్వారా తమ జీవితాల్లో ఆత్మసంబంధమైన బలాన్ని, నూతన ఉత్సాహాన్ని పొందుకున్నామని పాల్గొన్న యువతీ యువకులు తమ సాక్ష్యాలను ఆనందంగా పంచుకున్నారు. కార్యక్రమ ముగింపులో, రిట్రీట్ విజయవంతం కావడానికి అహర్నిశలు శ్రమించిన చర్చి యూత్ కమిటీ సభ్యులకు, వాలంటీర్లకు, చర్చ్ కమిటీ చైర్మన్ ఏమ్.జె. పరంజ్యోతి, కార్యదర్శి బి. సుదర్శనం, కోశాధికారి జి. సంజీవ్, ఇతర సభ్యులకు పాస్టర్ రెవ. జి.కె. ప్రసాద్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం దైవజనుల ముగింపు ప్రార్థన.. దైవాశీర్వాదంతో 'రైస్ అప్' వేడుకలు మధురానుభూతులతో సంపూర్ణమయ్యాయి.

## గాంధేయ మార్గం ఆదర్శం,అనుసరణీయం

- జయంతి వేడుకల్లో మేయర్



**నిజామాబాద్, అక్టోబర్ 2, నేటి శుభోదయ :** గాంధేయ మార్గం అందరికి ఆదర్శం,అనుసరణీయమని నగర మేయర్ కూరగాయల ఉమారాణి అన్నారు.జాతి పిత మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం నిజామాబాద్ నగరంలోని గాంధీచౌక్ లో గల మహాత్ముని విగ్రహానికి మేయర్ తో పాటు అదనపు కలెక్టర్ భుజంగరావు,నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే,మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఇరువురు జాతి నేతలు దేశానికి అందించిన సేవల గురించి కొనియాడారు.మహనీయులు చూపిన బాటలో పయనిస్తూ దేశాభ్యున్నతికి,సమాజ హితానికి పాటుపడాలని వక్తలు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు,ఆయా సంఘాల ప్రతినిధులు,పుర ప్రముఖులు పాల్గొన్నారు.



## తూముకుంటలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**శామీర్‌పేట్, అక్టోబర్ 2, నేటి శుభోదయ :** శామీర్‌పేట్ డివిజన్ పరిధిలోని తూముకుంటలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని నాయకులు పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాసేవలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణాలకు తెగించి ప్రాణాలు కాపాడిన ఇండియన్ పైలెట్ కి సెల్యూట్

- యుటిఎఫ్ మంచాల మండలం అధ్యక్షుడు డాక్టర్ అజ్మత్ ఖాన్.
- కెప్టెన్ స్మిత్ మచ్చన్ ధైర్య సాహసాలు దేశానికి గర్వకారణం.




**నేటి శుభోదయ :** మంచాల మండల పరిధిలోని టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షుడు మాట్లాడుతూ,దుబాయ్ నుంచి టెల్ అవీవ్‌కు వెళ్తున్న ఫ్లై దుబాయ్ విమానంలో సహ పైలట్ దాడికి గురైనప్పటికీ, తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రయాణికుల ప్రాణాలను కాపాడేందుకు అసాధారణ ధైర్యసాహసాలు ప్రదర్శించిన భారతీయ పైలట్ కెప్టెన్ స్మిత్ మచ్చర్‌ను తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టీఎస్ యుటిఎఫ్ మంచాల మండల అధ్యక్షులు డాక్టర్ ఆజ్మత్ ఖాన్ హృదయపూర్వకంగా అభినందించారు.సెప్టెంబర్ 30న జరిగిన ఈ ఘటనలో కెప్టెన్ మచ్చర్ తీవ్రంగా గాయపడినప్పటికీ, విమానం అదుపు తప్పి కిందికి దూసుకెళ్తున్న విషయాన్ని గుర్తించి కాక్‌పిట్ తలుపు తెరిచారు. దీంతో ప్రయాణికులు, సిబ్బంది లోపలికి ప్రవేశించి దాడి చేసిన సహ పైలట్‌ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం విమానంలోని ఇతర పైలట్లు విమానాన్ని సురక్షితంగా సౌదీ అరేబియాలోని తబూక్ విమానాశ్రయంలో ల్యాండ్ చేశారు.తీవ్ర గాయాలతోనూ “నేను లేవకపోతే ప్రయాణికుల ప్రాణాలు పోతాయి” అనే ఆలోచనతో చివరి శక్తిని కూడగట్టుకుని కాక్‌పిట్ తలుపు తెరవడం కెప్టెన్ మచ్చర్ అపారమైన ధైర్యానికి నిదర్శనమని టీఎస్ యుటిఎఫ్ మంచాల మండల అధ్యక్షులు ఆజ్మత్ ఖాన్ అన్నారు.విమాన ప్రయాణికుల భద్రత కోసం తన ప్రాణాలను సైతం పణంగా పెట్టిన కెప్టెన్ స్మిత్ మచ్చర్ త్వరగా కోలుకోవాలని టీఎస్ యుటిఎఫ్ మంచాల మండల కమిటీ ఆకాంక్షించింది. ఆయన ధైర్యం, కర్తవ్యనిబద్ధత,సమయస్ఫూర్తి సమాజానికి స్ఫూర్తిదాయకమని పేర్కొంది.స్మిత్ మచ్చర్ భారతీయుడు కావడం మనందరికి గర్వ కారణం అన్నారు.

## గాంధీ విగ్రహం సాక్షిగా ఉద్యమకారుల గళం: "మేము బతికి ఉన్నప్పుడే ఆ హామీలు నెరవేర్చండి!" - మద్దతుగా నిలిచిన బండి రమేష్



**కూకట్‌పల్లి, అక్టోబర్ 2, నేటి శుభోదయ :** తెలంగాణ సిద్ధాంత పోరాటంలో తమ నిద్రను, సర్వస్వాన్ని త్యాగం చేసి ప్రత్యేక రాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసిన ఉద్యమకారుల కళ్లల్లో నేటికీ అదే ఆవేదన, అదే నిరీక్షణ కనిపిస్తోంది. గాంధీ జయంతిని పురస్కరించుకుని తమకు జరిగిన అన్యాయాన్ని, నెరవేరని హామీలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు 'తెలంగాణ స్నేహ వేదిక' ఆధ్వర్యంలో నిర్వహించిన నిరాహార దీక్ష ఉద్విగ్నభరిత వాతావరణంలో సాగింది."మా పోరాటాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణలో... మేము బతికి ఉన్నప్పుడే మాకు ఇచ్చిన హామీలను నెరవేర్చండి" అంటూ నినాదాలు చేస్తూ గాంధీ విగ్రహం వద్ద ఉద్యమకారులు చేపట్టిన ఈ దీక్ష ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేసింది.ఈ కార్యక్రమానికి పలువురు కీలక నేతలు, ప్రజా సంఘాల ప్రతినిధులు హాజరై సంఘీభావం తెలిపారు. తెలంగాణ స్నేహ వేదిక అధ్యక్షుడు కక్కెర్ల మధు గౌడ్, ప్రముఖ నాయకులు హైమావతి, రాంప్రసాద్, గణేష్, రాజయ్య, పద్మ, చిట్టిబాబు, డాకూరి శ్రీనివాస్, చంద్రశేఖర్, గుండు శేఖర్, వాసు, రవితేజలకు ప్రతినిధులు పూలమాలలు వేసి దీక్షను అధికారికంగా ప్రారంభించారు.పోరాట కాలం నాటి స్మృతులను నెమరువేసుకుంటూ, నాటి ఉద్యమ స్ఫూర్తిని పునరావృతం చేస్తూ ఉద్యమకారులు చేసిన ప్రసంగాలు అక్కడున్న వారిలో ఉద్వేగాన్ని నింపాయి. ఈ దీక్షా శిబిరానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ ఉద్యమకారుల నిరసనకు పూర్తి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ — తెలంగాణ ఉద్యమకారుల త్యాగాలను ప్రభుత్వం ఎన్నటికీ విస్మరించదని స్పష్టం చేశారు."తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను అత్యంత పారదర్శకంగా చేపట్టేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. ఇప్పటికే పలు విడతలుగా కీలక సమావేశాలు నిర్వహించి సమాచారాన్ని సేకరిస్తోంది. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు త్వరలోనే ప్రతి ఉద్యమకారునికి 250 చదరపు గజాల ఇంటి స్థలాన్ని కేటాయించి వారి రుణం తీర్చుకుంటుంది" అని బండి రమేష్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన తెలంగాణ స్నేహ వేదిక అధ్యక్షుడు కక్కెర్ల మధు గౌడ్ మాట్లాడుతూ ఉద్యమకారుల వాస్తవ పరిస్థితిని వివరించారు."ఈ ప్రభుత్వం ఉద్యమకారుల గుర్తింపు కోసం కమిటీని వేయడం, 250 గజాల ఇండ్ల స్థలంతో పాటు పెన్షన్, గౌరవ స్థానం కల్పిస్తామని ముందుకు రావడం అభినందనీయం. అయితే, దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న పోరాట యోధులు ఒక్కొక్కరుగా వయోభారంతో కన్నుమూస్తున్నారు. మేము బతికి ఉన్నప్పుడే ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసి, గౌరవప్రదమైన జీవితాన్ని ప్రసాదించాలి" అని కన్నీటి పర్యంతమయ్యారు.కూకట్‌పల్లి జేఏసీ చైర్మన్ విద్య వెంకట్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం కమిటీ వేసి వేగంగా నిర్ణయాలు తీసుకోవడం మంచి పరిణామమని, ఎంత త్వరగా హామీలు నెరవేరితే అంతగా ఉద్యమ వర్గాల్లో నమ్మకం బలోపేతం అవుతుందని పేర్కొన్నారు.ఈ నిరసన దీక్షకు వివిధ రాజకీయ, సామాజిక వర్గాల నుంచి విస్తృత మద్దతు లభించింది. బిజెపి నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, జేఏసీ నాయకులు డి. శ్రీనివాసులు, ఝాన్సీ, సముద్రాల కిరణ్, నరసింహ, ఉప్పు జస్వంత్, పి. రవీందర్ తదితరులు నేరుగా దీక్షా శిబిరానికి వచ్చి సంఘీభావం తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల దశాబ్దాల కలలు, ఆశలు ఈ కమిటీ నివేదికపైనే ఆధారపడి ఉన్నాయని, ప్రభుత్వం సత్వరమే స్పందించి 250 గజాల స్థలాలు, పెన్షన్లు మంజూరు చేస్తుందని ఉద్యమకారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ఎల్‌నినో ప్రభావంతో వ్యవసాయంపై ప్రతికూల ప్రభావం..

- రైతులు ముందుచూపుతో వ్యవహరించాలి
- పంటలో కొంత భాగాన్ని నిల్వ చేసుకోవాలి. ఆదాయాన్ని పొదుపుగా వినియోగించాలి.
- బాన్సువాడ నియోజకవర్గ మున్నూరు కాపు సంఘం యూత్ అధ్యక్షుడు అమ్ముల భాస్కర్



**నిజామాబాద్, అక్టోబర్ 02, నేటి శుభోదయ :** ఎల్‌నినో ప్రభావం కారణంగా రానున్న మూడు,నాలుగు సంవత్సరాల్లో వాతావరణ పరిస్థితుల్లో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉందని,దీని ప్రభావం వ్యవసాయ రంగంపై పడే అవకాశం ఉన్నందున రైతులు ఇప్పటి నుంచే ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని బాన్సువాడ నియోజకవర్గ మున్నూరు కాపు సంఘం యూత్ అధ్యక్షుడు భాస్కర్ సూచించారు.ప్రస్తుతం రైతులు పండించిన పంటను మొత్తం ఒకేసారి విక్రయించకుండా,తమ కుటుంబ అవసరాలకు సరిపడా కొంత ధాన్యాన్ని నిల్వ చేసుకోవాలని ఆయన కోరారు.మిగిలిన ధాన్యాన్ని మార్కెట్ పరిస్థితులను బట్టి దశలవారీగా విక్రయించుకోవడం ద్వారా మెరుగైన ధర పొందే అవకాశం ఉంటుందన్నారు.వాతావరణ మార్పుల కారణంగా వర్షపాతం,ఉష్ణోగ్రతలు,పంటల దిగుబడుల్లో అనిశ్చితి ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు పంటల ఎంపికలోనూ జాగ్రత్తలు పాటించాలని సూచించారు.నీటి లభ్యత,నేల స్వభావం,మార్కెట్ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని పంటల సాగుపై వ్యవసాయ అధికారుల సలహాలు తీసుకోవాలని అన్నారు.అలాగే పంట ద్వారా వచ్చిన ఆదాయాన్ని పూర్తిగా ఖర్చు చేయకుండా కొంత మొత్తాన్ని భవిష్యత్ అవసరాల కోసం పొదుపు చేసుకోవాలని భాస్కర్ సూచించారు. విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు,వ్యవసాయ పనుల ఖర్చులు పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు ఆర్థికంగా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు.రైతులు ధాన్యం నిల్వ చేసుకునే సమయంలో తేమ లేకుండా,పురుగులు,ఎలుకల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.వ్యవసాయ శాఖ అధికారులు అందించే సూచనలు,వాతావరణ హెచ్చరికలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ సాగు నిర్ణయాలు తీసుకోవాలని కోరారు.ప్రస్తుత పంట ఆదాయాన్ని భవిష్యత్ భద్రతకు ఉపయోగించుకోవడం ద్వారా రైతు కుటుంబాలు ఆర్థికంగా స్థిరంగా ఉండేందుకు అవకాశం ఉంటుందని భాస్కర్ పేర్కొన్నారు.

## సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమం





**నాగోల్, అక్టోబర్ 2, నేటి శుభోదయ :** సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా నాగోల్ డివిజన్ పరిధిలోని బండ్లగూడ మహిళా భవన్ సమీపంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎల్బీనగర్ శాసనసభ ఇన్‌చార్జ్ సామ రంగారెడ్డి విచ్చేశారు.వారితో పాటు నాగోల్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్, నాగోల్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు పంగ శ్రీకాంత్ జీఎస్ఐ డివిజన్ బీజేపీ అధ్యక్షులు ఎర్ర వినోద్ రెడ్డి,పాల్గొన్నారు.పంగ శ్యామ్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో నాగోల్ డివిజన్ బీజేపీ నాయకులు, కార్యకర్తలు సిద్దాల ఐలయ్య, వి. మల్లేష్, నూకల పద్మారెడ్డి, సంజీవరెడ్డి, నరేందర్ రెడ్డి, దప్పు రాజు, కాలం శెట్టి లయ మునేందర్, చంద్రశేఖర్ గుప్తా, గజ్జల శేఖర్, పద్మారెడ్డి, శ్రీనివాస్, నవీన్, నరేష్ యాదవ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మందులు అందుబాటులో ఉంచాలి :మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్





**వికారాబాద్, అక్టోబర్ 2, నేటి శుభోదయ :** వికారాబాద్: గాంధీ జయంతి సందర్భంగా వికారాబాద్ మున్సిపాలిటీలోని గాంధీ పార్క్‌లో మహాత్మా గాంధీ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రామయ్యగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణులకు అత్యవసరమైన ఇనుము, కాల్షియం మాత్రలు కూడా అందుబాటులో లేకపోవడం బాధాకరమన్నారు. ప్రజలకు అవసరమైన మందులు అందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. వికారాబాద్ నియోజకవర్గంలోని రామయ్యగూడతో పాటు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన మందులను వెంటనే అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ప్రజారోగ్యంపై నిర్లక్ష్యం వీడి వైద్య సేవలను మెరుగుపరచాలని కోరారు.

## టీఆర్ఎస్( డి) ఉమ్మడి నల్లగొండ నియోజకవర్గ ఇన్చార్జిగా మేకల వెంకన్న ముదిరాజ్.

- నియామక పత్రం అందజేసిన నరాల సత్యనారాయణ.



**గుర్రంపోడు, అక్టోబర్ 02, నేటి శుభోదయ :** నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలం పాల్వాయి గ్రామానికి చెందిన మేకల వెంకన్న ముదిరాజ్ టిఆర్ఎస్ డెమొక్రటిక్ ఉమ్మడి నల్లగొండ నియోజకవర్గ ఇన్చార్జిగా నియామకమయ్యారు.ఈ మేరకు టీ ఆర్ఎస్( డీ) రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ మేకల వెంకన్న ముదిరాజ్ కు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మేకల వెంకన్న ముదిరాజ్ మాట్లాడుతూ.. ఉమ్మడి నల్లగొండ నియోజకవర్గంలో టీఆర్ఎస్ (డి )బలోపేతానికి తన శాయ శక్తులా కృషి చేస్తానని అన్నారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఉమ్మడి నల్లగొండ నియోజకవర్గ వ్యాప్తంగా టిఆర్ఎస్ (డి) పార్టీ అభ్యర్థులను అత్యధికంగా గెలిపించి పార్టీని ముందంజలో నడపడానికి కృషి చేస్తానని అదేవిధంగా ఉమ్మడి నల్లగొండ నియోజకవర్గ వ్యాప్తంగా టీ ఆర్ఎస్( డి ) గులాబీ జెండా ఎగరవేయడానికి శతవిధాలా ప్రయత్నిస్తానని పేర్కొన్నారు.

## వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత. : మంథని ఎఫ్ఆర్ఓ ఎం.వి. నాయక్








**మంథని, అక్టోబర్-02, నేటి శుభోదయ :** వన్యప్రాణుల సంరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మంథని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎం.వి. నాయక్ పిలుపునిచ్చారు. పెద్దపల్లి డీఎఫ్ఓ ఆదేశాల మేరకు శుక్రవారం ఖాన్సాయిపేట, భట్‌పల్లి గ్రామాల్లో అటవీశాఖ ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్, రైడ్ నిర్వహించారు. అనంతరం గ్రామస్తులకు వన్యప్రాణి వారోత్సవాలపై అవగాహన కల్పించారు.అడవులను నరికివేయడం, వన్యప్రాణులను వేటాడటం చట్టరీత్యా నేరమని నాయక్ తెలిపారు. అటవీ సంపద, వన్యప్రాణులను పరిరక్షించేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. అనంతరం శివ్వారం వన్యప్రాణి అభయారణ్యంలో క్లీనింగ్ కార్యక్రమం నిర్వహించి, ఏక్లాస్‌పూర్ అటవీ ప్రాంతంలో గ్రామస్తులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమాల్లో పెద్దపల్లి ఎఫ్ఆర్ఓ టి. సతీష్‌కుమార్‌తో పాటు మంథని, పెద్దపల్లి రేంజ్‌ల డిప్యూటీ రేంజ్ అధికారులు, సెక్షన్ అధికారులు, బీట్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## విబిజి రాంజీ పథకంతోనే గ్రామాభివృద్ధి: పినపాక గ్రామసభలో ఏడీఏ తాతారావు



**పినపాక, అక్టోబర్ 02, నేటి శుభోదయ :** అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా పినపాక పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అరిగెల అలివేలు అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా వ్యవసాయ శాఖ అధికారి (ఏడీఏ) తాతారావు గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడారు 'విబిజి రాంజీ' పథకంలోని 318 అంశాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని, దీని ద్వారా పంట కాలువలు, రోడ్లు, డ్రైనేజీలు, ఇంకుడు గుంతలు, పాఠశాలల కాంపౌండ్ వాల్స్ వంటి పనులకు త్వరగా అనుమతులు పొంది గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఎల్ నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని రైతులు సాధారణ పంటలకు బదులుగా వాణిజ్య పంటలు సాగు చేయాలని, ఈ పథకం ద్వారా లభించే ప్రభుత్వ సబ్సిడీలను వినియోగించుకొని ఆర్థికంగా ఎదగాలని కోరారు.సభ అనంతరం పంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్ సోంపల్లి శ్రీను మ్యాప్ ద్వారా గ్రామంలోని వనరులు, మౌలిక సదుపాయాల వివరాలను గ్రామస్తులకు వివరించగా, ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సైదాబాద్‌లో ఆర్.ఎస్.బ్రదర్స్ 20వ మెగా షోరూమ్ ఘనంగా ప్రారంభోత్సవం

- సినీ నటి నిధి అగర్వాల్ చేతుల మీదుగా ఘనంగా శుభారంభం
- కుటుంబంలోని అన్ని తరాల అభిరుచులకు అనుగుణంగా వస్త్ర విభాగాలు






**సైదాబాద్, అక్టోబర్ 2, నేటి శుభోదయ :** వస్త్ర ప్రపంచంలో విశ్వసనీయతకు, నాణ్యతకు మారుపేరుగా నిలిచిన ఆర్.ఎస్.బ్రదర్స్ మరో కీలక మైలురాయిని అధిగమించింది. సంస్థ విస్తరణలో భాగంగా హైదరాబాద్‌లోని సైదాబాద్, సంతోష్‌నగర్ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన 20వ మెగా షోరూమ్‌ను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ప్రముఖ సినీనటి నిధి అగర్వాల్ ముఖ్య అతిథిగా హాజరై షోరూమ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా అభిమానులు, వస్త్రప్రియులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.ఈ సందర్భంగా నిధి అగర్వాల్ మాట్లాడుతూ..విశ్వసనీయత, సంప్రదాయ విలువలు, ఆధునిక ఫ్యాషన్ల సమ్మేళనంగా ఆర్.ఎస్.బ్రదర్స్ నిలుస్తోందన్నారు. అన్ని వర్గాల వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా వస్త్రాలను అందుబాటులో ఉంచడం అభినందనీయమని పేర్కొన్నారు.దశాబ్దాలుగా వినియోగదారుల ఆదరాభిమానాలతో అంచెలంచెలుగా ఎదిగిన ఆర్.ఎస్.బ్రదర్స్ సంస్థను పి. వెంకటేశ్వర్లు, ఎస్. రాజమౌళి, టి. ప్రసాదరావు, స్వర్గీయ పి. సత్యనారాయణ స్థాపించారు. నాణ్యత, నమ్మకం, వైవిధ్యానికి ప్రాధాన్యమిస్తూ వస్త్ర రంగంలో తనదైన గుర్తింపు సంపాదించుకుంది.వినియోగదారుల ఆదరణే బలం: వెంకటేశ్వర్లుసంస్థ ఫౌండర్, ఛైర్‌పర్సన్ పి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. వినియోగదారుల ఆశీస్సులతో 20వ షోరూమ్‌ను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు.సైదాబాద్, పరిసర ప్రాంతాల ప్రజల అభిరుచులకు అనుగుణంగా నాణ్యమైన, వైవిధ్యభరితమైన వస్త్రాలను అందుబాటు ధరల్లో ఒకే చోట అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.వినూత్న షాపింగ్ అనుభూతి: రాజమౌళిఫౌండర్, మేనేజింగ్ డైరెక్టర్ ఎస్. రాజమౌళి మాట్లాడుతూ..సంతోష్‌నగర్‌లో ఏర్పాటు చేసిన మెగా షోరూమ్ వినియోగదారులకు సరికొత్త షాపింగ్ అనుభూతిని అందిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.అన్ని వయసుల వారికి నచ్చే విభిన్న డిజైన్లు, ఆధునిక ఫ్యాషన్లు అందుబాటులో ఉంటాయని వివరించారు.ప్రాంతీయ అభిరుచులకు ప్రాధాన్యం: ప్రసాదరావుఫౌండర్, హోల్‌టైమ్ డైరెక్టర్ టి. ప్రసాదరావు మాట్లాడుతూ.. సైదాబాద్ ప్రాంత ప్రజల అభిరుచులు, అవసరాలను దృష్టిలో ఉంచుకుని షోరూమ్‌ను విస్తరించినట్లు తెలిపారు. స్థానిక కుటుంబాలు తమ సేవలను వినియోగించుకోవాలని కోరారు.దసరా, పెళ్లిళ్ల సీజన్‌కు ప్రత్యేక కలెక్షన్లుదసరా నవరాత్రులు, రాబోయే వివాహ వేడుకలను దృష్టిలో ఉంచుకుని మహిళల కోసం కంచి పట్టుచీరలు, ఫ్యాన్సీ చీరలు, ప్రత్యేక నేత వస్త్రాలు, పెళ్లి కుమార్తెల కోసం సంప్రదాయ డిజైన్లను అందుబాటులో ఉంచారు. పురుషుల కోసం డిజైనర్ కుర్తాలు, ఎత్నిక్ వేర్, ఫార్మల్ సూట్స్, కాజువల్ దుస్తులు, చిన్నారుల కోసం ఆకర్షణీయమైన ఫెస్టివల్ కలెక్షన్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు.ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక ఆఫర్లు కూడా అందుబాటులో ఉన్నట్లు నిర్వాహకులు తెలిపారు.సైదాబాద్, సంతోష్‌నగర్‌తో పాటు పరిసర ప్రాంతాల వస్త్ర ప్రియులు నూతన షోరూమ్‌ను సందర్శించి షాపింగ్ అనుభూతిని పొందాలని యాజమాన్యం కోరారు.

## అబ్బాస్ ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవానికి ఆహ్వానం

- ఎండీ మహమూద్, గౌస్, అబ్బాస్







**తలకొండపల్లి, అక్టోబర్ 2, నేటి శుభోదయ :** తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో నూతనంగా నిర్మించిన అబ్బాస్ ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రావాల్సిందిగా బీజేపీ జాతీయ ఓబీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారికి నిర్వాహకులు ఆహ్వాన పత్రిక అందజేశారు. అనంతరం గ్రామంలోని బీజేపీ నాయకులు, కార్యకర్తలను సైతం కార్యక్రమానికి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎండీ మహమూద్, గౌస్ మాట్లాడుతూ.. ఈ నెల 4వ తేదీ ఆదివారం నిర్వహించే అబ్బాస్ ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవానికి ఆహ్వానం మేరకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు శ్రీనివాసరెడ్డి, రాఘవేంద్ర గౌడ్, సీహెచ్ స్వామి, శ్రీశైలం గౌడ్, రిపోర్టర్ విజయ్, నాయకులు సాయి, రవి, వెంకటేష్, తిరుపతి, కృషయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# టియుడబ్ల్యూజే హెచ్ -143 ఆధ్వర్యంలో పోస్ట్ కార్డ్ ఉద్యమం

- నగదు రహిత హెల్త్ కార్డులు పునరుద్ధరించాలని డిమాండ్



**నిజామాబాద్, అక్టోబర్ 02, నేటి శుభోదయ :** జర్నలిస్టుల హెల్త్ కార్డులు పునరుద్ధరణ చేసి,క్యాష్ లెస్ హెల్త్ కార్డుల పంపిణీ చేయాలని నిజామాబాద్ టీయూడబ్ల్యూజే ఎచ్ –143 జిల్లా కన్వీనర్ కులకర్ణి రజినీకాంత్,కో కన్వీనర్ నానం మోహన్ అన్నారు.జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ Tuwj H 143 నిజామాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో పోస్ట్ కార్డు ఉద్యమం చేశారు.శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పోస్ట్ కార్డు ద్వారా నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల హెల్త్ కార్డులు పునరుద్దరణ చేయాలన్నారు.క్యాష్ లెస్ హెల్త్ కార్డులు జారీ,ఈ హెచ్ ఎస్ కాకుండా ఈ జె హెచ్ ఎస్ స్కీం పునరుద్ధరించాలని టీయూడబ్ల్యూజే 143 సంఘం తరపున విన్నవిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో బాల్ కుమార్,ఆనంద్ పాల్,రాజేష్,నర్సయ్య,చిలుక విజయకుమార్,కర్క రమేష్,ఆంజనేయులు,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# వాసవి రెసిడెన్షియల్ కళాశాలలో - మహాత్మాగాంధీ జయంతి వేడుకలు

- గాంధీజీ ఆశయాలు యువతకు స్ఫూర్తిదాయకం.కళాశాల చైర్మన్ మాదారం రమేష్ గౌడ్



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 2, నేటి శుభోదయ :** ఇబ్రహీంపట్నం పట్టణ కేంద్రంలో వాసవి రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల చైర్మన్ మాదారం రమేష్ గౌడ్ మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,సత్యం అహింస,శాంతి నైతిక విలువలను ప్రపంచానికి చాటిచెప్పిన మహాత్మా గాంధీ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అన్నారు. విద్యార్థులు గాంధీజీ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని క్రమశి క్షణ సేవాభావం దేశభక్తి నైతిక విలువలను జీవితంలో అలవర్చుకోవాలని రమేష్ గౌడ్ పిలుపునిచ్చారు. యువత బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదిగి సమాజ అభివృద్ధికి తమవంతు కృషి చేయాలని సూచించారు.కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సిబ్బంది విద్యార్థులు పాల్గొని మహాత్మాగాంధీకి ఘన నివాళులు అర్పించారు.

# గాంధీజీకి ఘన నివాళులు

- మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్



**మంథని, అక్టోబర్-02, నేటి శుభోదయ :** గాంధీ జయంతి సందర్భంగా మంథని గాంధీచౌక్‌లోని మహాత్మాగాంధీ విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ పాలకవర్గ సభ్యులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సత్యం, అహింస, శాంతి మార్గాల్లో ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చి దేశ స్వాతంత్ర్య ఉద్యమానికి గాంధీజీ నాయకత్వం వహించారని తెలిపారు. గాంధీజీ ఆశయాలు నేటి సమాజానికి సైతం మార్గదర్శకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్‌రెడ్డి, పాలకవర్గ సభ్యులు కుర్ర లింగయ్య, నూకల కమల్, మాచిడి రాజుగౌడ్, పోతరబోయిన శ్రీలత, ఎల్లంకి వంశీధర్, నాయకులు వేముల సమ్మయ్య, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభలో అధికారులను ప్రజాప్రతినిధులను నిలదీసిన ప్రజలు

- ఆరుట్ల గ్రామ సర్పంచ్ మానిపాటి శోభాకుమార్
- ఉప సర్పంచ్ నుకంరాజు ముదిరాజ్





**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 2, నేటి శుభోదయ :** మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో గాంధీ జయంతి సందర్భంగా ముందుగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన గ్రామసర్పంచ్ మానిపాటి శోభాకుమార్ ఉ పసర్పంచ్ నుకంరాజు ముదిరాజ్ గ్రామకార్యదర్శి చిలుకల వెంకటేష్ గ్రామపంచాయతీ పాలక వర్గం సభ్యులు అనంతరం గ్రామసభ నిర్వహించారు.ఈ సభలో గ్రామ పంచాయతీకి స్థలం కే టాయించకుండా అక్రమ వెంచర్లు ఏర్పాటు చేసిన వెంచర్ల యజమానులపై చర్యలు తీసుకోవాలి గ్రామపంచాయతీకి స్థలం కేటాయించిన తర్వాతనే ఇల్లు నిర్మించుకోవడానికి గ్రామపంచాయ తీ అనుమతి ఇవ్వాలని బిఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యుడు మహమ్మద్ షాకేర్ పాలకవర్గాన్ని అధికారులను నిలదీశారు ఈసందర్భంగా గ్రామపంచాయతీ వార్డుసభ్యుడు పున్నం రాము మాట్లాడుతూ,గ్రామంలో ఎవ్వరు వెంచర్ ఏర్పాటుచేసిన గ్రామపంచాయతీకి10% స్థలం కేటాయించాలని అని అన్నారు. ఆరుట్ల అంబేద్కర్ చౌరస్తాలో వాహనాల పార్కింగ్ సమస్య ఇబ్బందికరంగా ఉన్నది.అలాగే వెంకటేశ్వరనగర్ కాలనీలో డ్రైనేజీ సమస్య గ్రామంలో అక్కడక్కడ వీధిలైట్ల సమస్య కూడాఎక్కువ ఉన్నది ప్రజలు,పాలకవర్గం దృష్టికి తీసుకువచ్చారు.వెంటనే స్పం దించిన గ్రామసర్పంచ్ మానిపాటి శోభాకుమార్ ఉపసర్పంచ్ నుకంరాజు ముదిరాజ్ గ్రామపం చాయతీ కార్యదర్శి చిలుకల వెంకటేష్ మాట్లాడుతూ,గ్రామంలో ప్రజలకు నీటిసమస్యలేకుండా చేయటానికి గతంలో పాడైన బోరు మోటార్లను మరమ్మతులు చేయించి ప్రజలు వాడుకోవడానికి నీటిఎత్తిడి లేకుండా చేశామన్నారు అలాగే అంబేద్కర్ చౌరస్తాలో వాహనాల పార్కింగ్ సమ స్యలపై పాలకవర్గంతో చర్చించి చర్యలు తీసుకుంటాం అనిఅన్నారు ప్రజల సమస్యలు పరిష్క రిం చడానికి పాలకవర్గం ఎల్లప్పుడూ పనిచేస్తుంది ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు గ్రామంలోని వార్డుల్లో పర్యటిస్తూ ప్రజాసమస్యలు తెలుసుకుంటున్నాం అన్నారు. ఈకార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డుసభ్యులు కొండిగారి శ్రావణ్ కుమార్ పంది శేఖ ర్ మంద మాధవి మోహన్ రెడ్డి పున్నం రాము రావుల జంగయ్య మహమ్మద్ ఇమ్రాన్ ఖాన్ లాలగారి మణెమ్మ వివిధ శాఖల అధికారులు అంగన్వాడీ టీచర్లు డ్వాక్రా సంఘం మహిళలు ఆశా వర్కర్లు వివిధ పార్టీల నాయకులుప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు షాక్.. బీఆర్ఎస్‌లోకి పలు కుటుంబాల చేరిక

- కేసీఆర్ నాయకత్వంపై విశ్వాసంతో బీఆర్ఎస్‌లో చేరిన అమిరేసి వంశీ, అక్కినపల్లి వినోద్ కుటుంబాలు





**బోనకల్, అక్టోబర్ 2, నేటి శుభోదయ :** బోనకల్ మండల పరిధిలోని ముష్టికుంట్ల గ్రామంలో రాజకీయ పరిణామం చోటుచేసుకుంది. కాంగ్రెస్ పార్టీకి చెందిన అమిరేసి వంశీ, అక్కినపల్లి వినోద్ కుటుంబ సభ్యులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.తెలంగాణ సాధన కోసం ఉద్యమాన్ని ముందుకు నడిపిన మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు నాయకత్వంపై విశ్వాసంతోనే బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. తెలంగాణ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి చేసిన కృషి తమను ఆకట్టుకున్నాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ బోనకల్ మండల సమన్వయకర్త బంధం నాగేశ్వరరావు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీకి ప్రజల్లో ఆదరణ కొనసాగుతోందని, గ్రామాల్లో పార్టీ బలోపేతానికి కార్యకర్తలు, నాయకులు సమష్టిగా కృషి చేస్తున్నారని అన్నారు. పార్టీలోకి చేరుతున్న ప్రతి కుటుంబానికి సముచిత గౌరవం కల్పిస్తూ, వారి సమస్యల పరిష్కారానికి అండగా ఉంటామని తెలిపారు.ముష్టికుంట్ల గ్రామంలో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

**బీఆర్ఎస్‌లోకి మరింత మంది చేరికలకు సన్నాహాలు**

గ్రామస్థాయిలో బీఆర్ఎస్ పార్టీకి బలమైన కేడర్ ఉందని, రానున్న రోజుల్లో మరింత మంది వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరే అవకాశం ఉందని పార్టీ నాయకులు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ముష్టికుంట్ల గ్రామంలో బీఆర్ఎస్‌ను మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు దోప్ప కృష్ణ, మండల నాయకులు షేక్ హుస్సేన్, 5వ వార్డు సభ్యుడు షేక్ ఇబ్రహీం, సీనియర్ నాయకులు చల్లి ప్రసాద్, నజీర్, బాలు శ్రీను, ఎస్.కె. జానీ, దోప్ప ప్రసాద్, కొట్టె నరేష్, కొట్టె సునీల్, బంధం రంగా, బొడ్డుపల్లి కొండ, బొడ్డుపల్లి సాయి, ఎస్.కె. కాసిం, ధారగానీ ఆదినారాయణ, పండగ గోపాలరావు, జాన్ పాషా, జావిద్, నాగుల మీరా, ఆరిఫ్, వల్లపు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మిడ్జిల్‌లో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

- అహింస, సత్యాగ్రహం, స్వచ్ఛత మార్గాలు నేటి తరానికి ఆదర్శం: ఎన్నం సత్యనారాయణ గుప్తా



**మిడ్జిల్, అక్టోబర్ 2, నేటి శుభోదయ :** మండల కేంద్రంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు ఎన్నం సత్యనారాయణ గుప్తా ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నాయకులతో పాటు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, వివిధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎన్నం సత్యనారాయణ గుప్తా మాట్లాడుతూ.. సత్యం, అహింస, శాంతి, సత్యాగ్రహం వంటి మహాత్మా గాంధీ ఆశయాలు దేశ ప్రజలకు ఎప్పటికీ మార్గదర్శకమన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీజీ చూపిన అహింసా మార్గం ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం, స్వచ్ఛమైన సమాజం, సామాజిక సమానత్వం సాధనకు ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన త్యాగాలను నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలని, కుల, మత, రాజకీయాలకు అతీతంగా ప్రజలంతా ఐక్యతతో ముందుకు సాగాలని ఆయన అన్నారు. గాంధీజీ చూపిన సత్యం, అహింసా సిద్ధాంతాలను ఆచరణలో పెట్టినప్పుడే ఆయనకు నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో కొంచెం కృష్ణమూర్తి, జూలూరి యాదగిరి గుప్తా, మిడిదొడ్డి విజయకుమార్, మిడిదొడ్డి శ్రీనివాసు గుప్తా, మిడిదొడ్డి పురుషోత్తమ గుప్తా, బండారి నవీన్ గుప్తా, ఎల్కుర్తి రవీందర్ గుప్తా, ఎర్రం భద్రయ్య గుప్తా, ఆర్. రాఘవేందర్ గుప్తా, ఎర్రం అఖిల్ గుప్తా, ఎన్నం మహేష్ కుమార్ గుప్తా, బూర్గుల రమేష్ గుప్తా,కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎండీ గౌస్, ఉపసర్పంచ్ మమత,వ్యాపార సంఘం అధ్యక్షులు గంజి కృష్ణ, భాస్కర్ రెడ్డి, కృష్ణ, నరేందర్ రెడ్డి, ఆదం, పల్లె తిరుపతి, రాజేష్, గడ్డం విజయ్, మల్లికార్జున్ రెడ్డి తదితరులతో పాటు మిడ్జిల్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ పార్టీల మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కర్ర పూజలో పాల్గొన్న హయత్ నగర్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్ నగర్, అక్టోబర్ 2, నేటి శుభోదయ :** దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా హయత్ నగర్ డివిజన్‌లోని P&T కాలనీ, లక్ష్మీప్రియా కాలనీ, అయోధ్య నగర్ కాలనీల ఆధ్వర్యంలో, నీలచల యూత్ అసోసియేషన్ వారు నిర్వహించనున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాల అమ్మవారి మండపం కర్ర పూజ కార్యక్రమంలో హయత్ నగర్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హిందూ ధర్మం, ఆచారాలు, సంప్రదాయాలు, సంస్కృతి మరియు మన పండుగల విశిష్టతను భావితరాలకు అందించాలనే సంకల్పంతో ప్రతి ఒక్కరూ మన పండుగలను భక్తిశ్రద్ధలతో, ఐకమత్యంతో నిర్వహించాలని అన్నారు.మన సంస్కృతి, సంప్రదాయాలు కేవలం పండుగలకే పరిమితం కాకుండా మన జీవన విధానంలో భాగంగా నిలిచి, రాబోయే తరాలకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు నిర్వాహకులు చేస్తున్న కృషిని అభినందించారు.అమ్మవారి కృపాకటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని, ప్రతి కుటుంబంపై అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఆయా కాలనీలా సంక్షేమ సంఘం సభ్యులు, నీలాచాల ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 158 గాంధీ జయంతి స్వచ్ఛ భారత్

- హఫీజ్ పెట్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు కేతాపురం జితేందర్





**హఫీజ్ పేట్, అక్టోబర్ 2, నేటి శుభోదయ :** హఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని సేవా సంకల్ప్ అభియాన్ –2026 కార్యక్రమంలో భాగంగా,జాతిపిత మహాత్మా గాంధీ గారి 158వ జయంతి సందర్భంగా, హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో,హఫీజ్ పేట్ డివిజన్, హఫీజ్ పేట్ గ్రామం శివాలయంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది,అనంతరం స్థానిక పారిశుధ్య కార్మికులను శాలువాతో సత్కరించి, పండ్లు పంపిణీ చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు సజ్జ కోటేశ్వర రావు , శ్రీధర్ రావు , బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ ఆళ్ల వరప్రసాద్, హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి జగన్ గౌడ్ ,బీజేపీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ యాదవ్, బీజేపీ నాయకులు సుభాష్ గౌడ్, నాగేష్ , హర్షిత్, బాలు ఇతరులు పాల్గొన్నారు.

# ప్రజా మరుగుదొడ్లు పరిశీలించిన ఎంపీడీవో



**ఏన్కూర్, అక్టోబర్ 2, నేటి శుభోదయ :** ఏన్కూర్ మండల కేంద్రంలో మరుగుదొడ్లు ప్రజల సౌకర్యార్థం నిర్మించారు. గత కొంత కాలంగా ఈ మరుగుదొడ్లు పనిచేయడం లేదు. దీంతో ప్రయాణికులు, మహిళలు, పిల్లలు, వృద్ధులు అనేక అవస్థలు పడుతున్నారు. ఈ విషయంపైనే గతంలో "నేటి శుభోదయ "పత్రిక అనేక కథలను ప్రచురించింది. ఈ నేపథ్యంలో శుక్రవారం ఎంపీడీవో పల్లి భాగ్య శ్రీ మరుగుదొడ్లను పరిశీలించారు. మరుగుదొడ్లను త్వరితగతిన మరమ్మతులు చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వచ్చి పునః ప్రారంభిస్తామని ఎంపీడీవో హామీ ఇచ్చారు. మరుగుదొడ్ల పక్కన ఉన్న మురికి కాలువలో దుర్వాసన వస్తుందని స్థానికులు తెలపడంతో ఈ అంశాన్ని వెంటనే పరిశీలించారు తగ్గిన ఏర్పాటు చేస్తామని ప్రజలకు దుర్వాసన రాకుండా చేస్తామని తెలిపారు. . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడ ధర్మారావు, బిజెపి పార్టీ నాయకులు మోరబోయిన కృష్ణ, సిపిఎం పార్టీ నాయకులు లెనిన్, ఏర్పుల రాములు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# గాంధీ జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం






**కొత్తపేట, అక్టోబర్ 2, నేటి శుభోదయ :** మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని ఎల్బీనగర్ జోన్ డయాగ్నస్టిక్స్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ సామ శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో కమర్షియల్ టాక్స్ కాలనీ వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీ నాయకోటి పవన్ కుమార్ హాజరై అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. మహాత్మా గాంధీ గారి సేవలు, సత్యం – అహింస సిద్ధాంతాలు మనందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు.అలాగే ఈ కార్యక్రమంలో కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీ సాగర్ రెడ్డి కూడా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులను శ్రీ నాయకోటి పవన్ కుమార్ అభినందిస్తూ, సమాజ సేవలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని ఆకాంక్షించారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యం : ఈటల రాజేందర్







**శామీర్‌పేట్, అక్టోబర్ 2, నేటి శుభోదయ :** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని మల్కాజిగిరి ఎంపీ, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు ఈటల రాజేందర్ పిలుపునిచ్చారు. శామీర్‌పేట్‌లోని సెలబ్రిటీ రిసార్ట్‌లో మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా బీజేపీ ముఖ్య నాయకులు, జిల్లా పదాధికారులతో నిర్వహించిన ఎన్నికల సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, చేపట్టాల్సిన కార్యాచరణపై నాయకులు, కార్యకర్తలకు ఈటల రాజేందర్ దిశానిర్దేశం చేశారు. పట్టభద్రులను సమన్వయం చేసుకుంటూ క్షేత్రస్థాయిలో విస్తృతంగా పనిచేయాలని సూచించారు. పార్టీ అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని కోరారు.సమావేశంలో జిల్లా అధ్యక్షుడు బుద్ది శ్రీనివాస్, రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి బంగారి శృతి, రాష్ట్ర నాయకుడు మోహన్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి సమా రంగా రెడ్డి, మాజీ అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుదర్శన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, జిల్లాల తిరుమల్ రెడ్డితో పాటు జిల్లా పదాధికారులు, డివిజన్ అధ్యక్షులు, వివిధ మోర్చాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# వియత్నాం కళాకారుల సాహస విన్యాసాలతో హైదరాబాద్‌లో అంతర్జాతీయ సర్కస్ ఫెస్టివల్ - రాంబో ఇంటర్నేషనల్ సర్కస్ ఘన ప్రారంభం






**హైదరాబాద్, అక్టోబర్ 2, నేటి శుభోదయ :** నగరంలో వినోద ప్రపంచానికి సరికొత్త శోభను తీసుకొస్తూ రాంబో ఇంటర్నేషనల్ సర్కస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ సర్కస్ ఫెస్టివల్ ఘనంగా ప్రారంభమైంది. యూసుఫ్‌గూడ శ్రీ సత్యసాయి నీ గమగమం, శ్రీనగర్ కాలనీలో అక్టోబర్ 2 నుంచి 11 వరకు ఈ ప్రత్యేక ప్రదర్శనలు జరుగుతున్నాయి.ఈ ఫెస్టివల్‌లో భారతదేశంలో తొలిసారిగా వియత్నాం దేశానికి చెందిన సర్కస్ కళాకారులు తమ ప్రతిభను ప్రదర్శిస్తున్నారు. సర్కస్ రంగంలో సంవత్సరాల అనుభవం కలిగిన కళాకారులు ప్రదర్శించే సాహస విన్యాసాలు, అద్భుతమైన సమతుల్యత, శారీరక నైపుణ్యం ప్రేక్షకులను ఉత్కంఠకు గురిచేయనున్నాయి. అంతర్జాతీయ స్థాయి ప్రదర్శనలకు ఆధునిక సాంకేతికతను జోడించడం ఈ ఫెస్టివల్ ప్రత్యేకతగా నిలుస్తోంది. రాంబో ఇంటర్నేషనల్ సర్కస్ యజమాని సుజీత్ సర్కస్ రంగంలో సుదీర్ఘ అనుభవంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. ప్రేక్షకులకు ప్రతిసారి కొత్త అనుభూతిని అందించాలనే లక్ష్యంతో విభిన్న దేశాల ప్రతిభను ఒకే వేదికపైకి తీసుకువచ్చారు. రోబోటిక్ ఏనుగు వంటి ప్రత్యేక ఆకర్షణలు ఫెస్టివల్‌లో సందడి చేయనున్నాయి. బుధ, గురువారాల్లో సాయంత్రం 4, 7 గంటలకు, శుక్రవారం మధ్యాహ్నం 1.30, సాయంత్రం 4, 7 గంటలకు, శని, ఆదివారాల్లో ఉదయం 11, మధ్యాహ్నం 1.30, సాయంత్రం 4, 7 గంటలకు ప్రదర్శనలు ఉంటాయి.దేశ రక్షణలో సేవలందిస్తున్న రక్షణ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకు 30 శాతం ప్రత్యేక రాయితీ అందిస్తున్నారు. రాయితీ కోసం DEFENCE30 సంకేతాన్ని వినియోగించుకోవచ్చు.టికెట్లను బుక్‌మైషో ద్వారా ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవచ్చు. అదే విధంగా 83064 30643 నంబర్‌కు ఫోన్ చేసి టికెట్లను బుక్ చేసుకోవచ్చు. అంతర్జాతీయ కళాకారుల ప్రతిభ.. సాహస విన్యాసాల ఉత్కంఠ.. ఆధునిక సాంకేతికత వైభవం.. ఒకే వేదికపై కనువిందు చేయనున్న రాంబో ఇంటర్నేషనల్ సర్కస్ ఫెస్టివల్ హైదరాబాద్ ప్రేక్షకులకు ప్రత్యేక అనుభూతిని అందించనుంది.

## స్వేరో ఉద్యమానికి కొత్త ఊపిరి.. రంగారెడ్డి జిల్లా నూతన కమిటీ ఎన్నిక



**కేశంపేట, అక్టోబర్ 02, నేటి శుభోదయ :** స్వేరోస్ నెట్‌వర్క్ రంగారెడ్డి జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అక్షరం, ఆరోగ్యం, ఆర్థికం, ఆత్మగౌరవం అనే ప్రధాన లక్ష్యాలతో స్వేరో ఉద్యమ ఆశయాలను గ్రామస్థాయికి తీసుకెళ్లాలని నూతన కమిటీ నిర్ణయించింది. కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర స్వేరోస్ నెట్‌వర్క్ ఉపాధ్యక్షులు మైలారం జగన్, అందె అజయ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా అందె అజయ్ మాట్లాడుతూ,, ఆత్మగౌరవంతో కూడిన జ్ఞాన సమాజ నిర్మాణమే స్వేరోస్ నెట్‌వర్క్ ప్రధాన లక్ష్యమన్నారు. విద్య, ఆరోగ్యం, ఆర్థిక అభివృద్ధి, ఆత్మగౌరవం అంశాలపై ప్రజలను నిరంతరం చైతన్యపరుస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే అనేక మంది యువతను వైద్యులు, ఇంజనీర్లు, పైలెట్లుగా తీర్చిదిద్దడంతో పాటు స్వయం ఉపాధి వైపు ప్రోత్సహిస్తున్నామని చెప్పారు.స్వేరోస్ నెట్‌వర్క్ వ్యవస్థాపకుడు, మాజీ ఐపీఎస్ అధికారి డా. ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ఆలోచనలు, ఫూలే, అంబేద్కర్ ఆశయాలను గ్రామ స్థాయిలో ప్రతి గడపకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. స్థానిక సమస్యలపై స్పందిస్తూ వాటి పరిష్కారానికి కృషి చేయడంతో పాటు నాయకత్వాన్ని బలోపేతం చేయాలని కోరారు.నూతన కమిటీ జిల్లా అధ్యక్షుడిగా దిద్దెల శివకుమార్, ప్రధాన కార్యదర్శిగా బి. సుధాకర్, ఉపాధ్యక్షులుగా పోలే మహేష్, కావలి అశోక్, ముచ్చర్ల శామ్ ఎన్నికయ్యారు. కోశాధికారులుగా అప్పిలి నిరంజన్, ప్రకాశ్ అంబేద్కర్, సంయుక్త కార్యదర్శులుగా గూడూరు అంజయ్య, కాశీం మహేష్, నిర్వాహక కార్యదర్శులుగా పులికంటి శ్రీనివాస్, కొప్పు మల్లేష్, డి. ఆనంద్ ఎంపికయ్యారు.కార్యనిర్వాహక సభ్యుడిగా కొందుర్గు దర్శన్, అధికార ప్రతినిధిగా కడపు మల్లేష్, ప్రేరణ ఇన్‌చార్జిలుగా శిరీష, సృజన్, సలహాదారులుగా కందికంటి మధు, జంతుక బాలరాజ్, ఎస్. జంగయ్య, ఎర్ర విక్రమ్, చందు, బావాజీ నందిని, సాయిబాబు, రవిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ స్వేరోస్ నెట్‌వర్క్ లక్ష్యాల సాధనకు సమష్టిగా పనిచేస్తామని ప్రకటించింది.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు నిర్వాహణ




**నిజామాబాద్, అక్టోబర్-02, నేటి శుభోదయ :** నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఆదేశాల మేరకు శుక్రవారం నిజామాబాద్ పోలీస్ కమిషనరేటు కార్యాలయంలో మహాత్మాగాంధీ జయంతి వేడుకలు అదనపు డి.సి.పి ఎన్.శుభం ప్రకాష్ ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా అదనపు డి.సి.పి మాట్లాడుతూ....గాంధీజి అనుసరించిన అహింస,సత్యాగ్రహం ప్రజలకు ఎంతో స్ఫూర్తినిచ్చాయి.కులం,మతం,లింగ విభేదాలను పట్టించుకోకుండా అంతా సర్వసమానులేనని ఆయన బోధించారు.మహాత్ముడు కలలు కన్న గ్రామ స్వరాజ్యం ద్వారానే దేశం అభివృద్ధి చెందుతుందని,పేదల కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఎంతో ఉపయోగపడుతున్నాయి అని అన్నారు.ఈ సందర్భంగా ఎ.సి.పి(ఎ.ఆర్) కృష్ణ,ఆఫీస్ సూపరింటెండెంటులు శంకర్,వనమాల,జగతి,రిజర్వ్ ఇన్స్పెక్టర్స్,పోలీస్ కార్యాలయం సిబ్బంది,సి.సి.ఆర్.బి సిబ్బంది,సి.ఎస్.బి సిబ్బంది,ఐ.టి కోర్ సిబ్బంది,పోలీస్ కంట్రోల్ రూమ్ సిబ్బంది,సెంట్రల్ కాంప్లెంటు సెల్ సిబ్బంది తదితరులు హాజరుకావడం జరిగింది.

## మొక్కలు నాటి పుట్టినరోజు జరుపుకున్న చొప్పకట్లపాలెం గ్రామ సర్పంచ్ కాటేపల్లి అశ్విని శేఖర్....

- **హరిత హారంతో ఆదర్శంగా నిలిచిన సర్పంచ్ కాటేపల్లి అశ్విని జన్మదిన వేడుకలు...**
- **గ్రామ పంచాయతీలో ఘనంగా సర్పంచ్ జన్మదిన వేడుకలు – పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు...**



**బోనకల్, అక్టోబర్ 2, నేటి శుభోదయ :**
బోనకల్ మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామ పంచాయతీలో గ్రామ సర్పంచ్ కాటేపల్లి అశ్విని పుట్టినరోజు వేడుకలను శుక్రవారం నాడు అత్యంత ఉత్సాహంగా, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ ప్రత్యేకంగా మొక్కలు నాటారు.పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటాలని, పచ్చదనాన్ని పెంపొందించడమే నిజమైన వేడుక అని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాటేపల్లి అశ్విని – శేఖర్ లతో పాటు ఉప సర్పంచ్ పల్ల కొండలరావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి మొగిలి శివశంకర్ పాల్గొన్నారు. నాయకులు, అధికారులు సర్పంచ్ అశ్వినికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి, ఆమె ఆయురారోగ్యాలతో మరెన్నో ప్రజాసేవ కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు.ఈ హరిత కార్యక్రమంలో మూడో వార్డు సభ్యులు బోయినపల్లి పున్నయ్య, పిసిపిసి సభ్యురాలు అరుణ, ఎంపీడబ్ల్యూ వర్కర్లు దర్శ రాము, ఎస్కే అసాను సాహెబ్ తో పాటు గ్రామ ప్రముఖులు, యువకులు ఆది మల్ల ప్రవీణ్, మాగి సత్యం తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## రెండు డిఏ లు విడుదల చేసిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం, నాయకులకు అభినందనలు



**నిజామాబాద్, అక్టోబర్ 2, నేటి శుభోదయ :**
ఉద్యోగ సంఘాల జేఏసీకి ఇచ్చిన హామీ మేరకు రెండు డిఏ లను ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వానికి టిఎన్జీవో నిజామాబాద్ జిల్లా తరుపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.రెండు డిఏ ల విడుదల కోసం కేబినెట్ ఆమోదం పట్ల ముఖ్యమంత్రివర్యులు ఏనుముల రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు బట్టి విక్రమార్క లకు,ఉద్యోగులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ప్రధాన సమస్యల్లో ఒకటైన పెండింగ్ డిఏ ల విడుదల కోసం నిన్న క్యాబినెట్ లో రాష్ట్ర ప్రభుత్వం రెండు డిఏ లను విడుదల చేస్తూ తీర్మానం చేసేందుకు,కృషి చేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి,టిపిసిసి అధ్యక్షులు,ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్,నిజామాబాద్ రూరల్ నియోజకవర శాసనసభ్యులు రేకులపల్లి భూపతి రెడ్డి,TGEJAC రాష్ట్ర చైర్మన్,టిఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్,జనరల్ సెక్రటరీ ఏలూరి శ్రీనివాసరావు,టిఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి SM.హుస్సేనీ సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరున టీఎన్జీవో నిజామాబాద్ జిల్లా పక్షాన నిజామాబాద్ అధ్యక్ష కార్యదర్శులు నాశెట్టి సుమన్,నేతికుంట శేఖర్ లు ఉద్యోగుల తరపున అభినందనలు తెలిపారు.మిగతా పెండింగ్ సమస్యల పరిష్కారం కొరకు,ప్రధానంగా PRC రిపోర్టును తెప్పించుకొని 51% ఫిట్మెంట్ తో నూతన పేస్కేళ్ళు అమలు చేయాలని,మిగిలిన పెండింగ్ డిఏ లు విడుదల చేయాలని,పెండింగ్ బిల్లుల కోసం ఎదురుచూస్తున్న ఉద్యోగ,పెన్షనర్లకు స్వాంతన చేకూర్చే విధంగా బిల్లులు అన్ని మంజూరు చేయాలని,CPS రద్దు,పాత పెన్షన్ విధానం అమలు కోసం చర్యలు తీసుకోవాలని,హెల్త్ కార్డుల అమలులో తలెత్తుతున్న సమస్యలన్నింటినీ పరిష్కరించాలని,అలాగే ప్రభుత్వం మీద ఎలాంటి ఆర్థిక భారం పడని,ఆర్థికేతర సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించుటకు కృషిచేస్తారని ఆశిస్తున్నాం అని తెలిపారు.ఉద్యోగ సంఘాల జేఏసీకి ఇచ్చిన హామీ మేరకు రెండు DA లను ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వానికి టిఎన్జీవో నిజాంబాద్ జిల్లా పక్షాన మరొకసారి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.

## మహాత్ముడి ఆశయ సాధనకు కృషి చేద్దాం..

- **జాతిపిత మహాత్మాగాంధీకి ఘన నివాళి..**



**రాజేంద్రనగర్, అక్టోబర్ 02, నేటి శుభోదయ :**
జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలను రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.రాజేంద్రనగర్ లోని నవజ్యోతి యూత్ క్లబ్ ఆవరణలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మహాత్ముని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ...నిరాబంబరతకు నిలువెత్తు రూపమైన మహాత్ముడు మనకు బోధించిన శాంతి, సత్యం,అహింసా మార్గాలు ఎప్పటికీ అనుసరణీయమన్నారు.మహాత్మాగాంధీ సేవలను,దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన పోషించిన కీలక పాత్రను స్మరించుకున్నారు.గాంధీజీ చూపిన సత అహింస,స్వచ్ఛత,సేవా మార్గాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. సత్యం,అహింస, సేవా,స్వచ్ఛత వంటి విలువలను ఆచరణలో చూపిన గాంధీజీ ఆశయాలు నేటి తరానికి మార్గదర్శకమన్నారు.నివాళులర్పించిన వారిలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కోలన్ సుభాష్ రెడ్డి,శీలం తిరుపతిరెడ్డి,సదాల వెంకట్ రెడ్డి,చిట్టిగారి నరేందర్,జీవన్ దాస్,ఎడ్లకాడి సూర్యం,పచ్చ శ్రీనివాస్,ఆనంద్ రెడ్డి,ఉమా రెడ్డి,సోమవారం రాజ్ కుమార్,నవీన్,డేవిడ్ దాస్, తదితరులు ఉన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

- **పోలీసుల అదుపులోకి ఏడుగురు.**
- **₹4,870 నగదు, 52 పేక ముక్కలు, నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం.**




**ఏన్కూర్, అక్టోబర్ 02, నేటి శుభోదయ :**
కల్లూరు సబ్–డివిజన్, ఖమ్మం ఏ సీపీ వసుంధర యాదవ్ ఆదేశాల మేరకు ఏన్కూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తిమ్మరావుపేట గ్రామంలో పేకాట స్థావరంపై పోలీసులు దాడి నిర్వహించారు.శుక్రవారం సాయంత్రం సుమారు 5:00 గంటల సమయంలో తిమ్మరావుపేట గ్రామంలో డబ్బులు పెట్టి పేకాట ఆడుతున్న ఏడుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.వారి వద్ద నుంచి ₹4,870 నగదు, 52 పేకముక్కలు, నాలుగు సెల్‌ఫోన్ల ను స్వాధీనం చేసుకున్నారు.సంబంధిత వ్యక్తుల పైచట్ట ప్రకారం కేసు నమోదు చేసి తదుపరి చర్యలు చేపడుతున్నట్లు ఏసీపీ వసుంధర యాదవ్ తెలిపారు.డబ్బులు పెట్టి పేకాట ఆడటం లేదా పేకాట స్థావరాలను నిర్వహించడం చట్టపరంగా నేరమని, ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఏ సీ పీ హెచ్చరించారు.పేకాట, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం తెలిసినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# గాంధీజీ అడుగుజాడల్లో నడవడం అందరి బాధ్యత : జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్





**ఖమ్మం, అక్టోబర్ 2, నేటి శుభోదయ :** జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ గాంధీజీకి ఘనంగా నివాళు లర్పించారు. తొలుత కలెక్టర్ క్యాంపు కార్యాలయంలోని గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర మాట్లాడుతూ అహింస, సత్యం అనే ఆయుధాలతో భారత స్వాతంత్ర్య సంగ్రామాన్ని నడిపించి, ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిన మహనీయుడు మహాత్మా గాంధీ అని కొనియాడారు. గాంధీజీ ఆశయాలు, సిద్ధాంతాలు కాలాతీతమైనవని, నేటి సమాజానికి ఆయన మార్గదర్శకత్వం ఎంతో అవసరమని అన్నారు. చెడును నిరోధిస్తూ, శాంతియుత మార్గంలో లక్ష్యాలను సాధించవచ్చని గాంధీజీ తన జీవితం ద్వారా నిరూపించారని పేర్కొన్నారు. గాంధీజీ కలలు కనిన గ్రామ స్వరాజ్యం, పారిశుద్ధ్యం (స్వచ్ఛత) సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ అధికారులు, సిబ్బంది గాంధీజీ అడుగుజాడల్లో నడుస్తూ ప్రజలకు పారదర్శకంగా, జవాబుదారీతనంతో సేవలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి రామూర్తి, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఫిరంగి, ఉప కోశాధికారి వేలాద్రి, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మైనింగ్ పై ఉక్కుపాదం : జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

- నిబంధనలు ఉల్లంఘించి ఖనిజాలు కొనుగోలు చేస్తే లైసెన్సుల రద్దు
- వెలుగుమట్ల ప్రాంతంలో అక్రమ మైనింగ్ పై తనిఖీలకు ఆదేశించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం, అక్టోబర్ 2, నేటి శుభోదయ;** అక్రమ మైనింగ్ ను సహించేది లేదని, ఉక్కుపాదం మోపి, కఠిన చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శుక్రవారం ఒక ప్రకటనలో అన్నారు. ఖమ్మం సమీపంలోని వెలుగుమట్ల ప్రాంతంలో అనుమతులు లేకుండా జరుగుతున్న అక్రమ మైనింగ్ కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం, రాష్ట్ర వ్యవసాయ శాఖామాత్యుల ఆదేశానుసారం రెవెన్యూ, మైనింగ్ శాఖల అధికారులచే ఉమ్మడిగా తనిఖీలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. వెలుగుమట్ల పార్కు సమీపంలోని ప్రైవేట్ వెంచర్ పట్టా భూముల్లో స్థానికంగా కొందరు వ్యక్తులు అనుమతులు లేకుండా బరైటీస్ ఖనిజాన్ని తవ్వుతున్నట్లు అధికారులు గుర్తించినట్లు కలెక్టర్ తెలిపారు. చిన్న చిన్న గుంతలు తీసి, లభించిన బోల్డర్లను పగలగొట్టి (చిప్పింగ్ చేసి) ట్రాక్టర్ల ద్వారా పక్కనే ఉన్న మినరల్ డీలర్లకు అమ్ముతున్నట్లు ప్రాథమిక విచారణలో తేలిందని కలెక్టర్ అన్నారు. మైనింగ్ అధికారులు, ఖమ్మం అర్బన్ మండల తహశీల్దార్ తో కలిసి అక్రమ రవాణా జరుగుతున్న ప్రాంతాలను పరిశీలించి, తవ్వకాల కొలతలను నమోదు చేసుకున్నారని, ఈ అక్రమ తవ్వకాలకు పాల్పడుతున్న పట్టాదారులను, బాధ్యులను గుర్తించే ప్రక్రియ వేగవంతం చేసినట్లు తెలిపారు. అక్రమ మైనింగ్కు పాల్పడిన వారిపై నోటీసులు జారీ చేసి, భారీగా పెనాల్టీలు విధించనున్నట్లు, నిబంధనలకు విరుద్ధంగా అక్రమ ఖనిజాన్ని కొనుగోలు చేసే మినరల్ డీలర్ల లైసెన్సులను రద్దు చేయడంతో పాటు కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఆ ప్రకటనలో హెచ్చరించారు.

# నిరాడంబరతకు నిలువెత్తు నిదర్శనం లాల్ బహదూర్ శాస్త్రి

**ఖమ్మం, ఇల్లందు, అక్టోబర్ 2, నేటి శుభోదయ** ఆదర్శజీవన విధానానికి, నిరాడంబరతకు లాల్ బహదూర్ శాస్త్రి జీవితం నిలువెత్తు నిదర్శనమని సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి సూర్యనారాయణ పేర్కొన్నారు. శాస్త్రి జన్మదిన సందర్భం గా స్థానిక విజ్ఞాన్ విద్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ స్వతంత్ర భారత చరిత్రలో లాల్ బహదూర్ శాస్త్రి అత్యంత పేద కుటుంబంలో జన్మించి, సామాన్య కార్యకర్త స్థాయి నుంచి దేశ ప్రధాని స్థాయికి ఎదిగిన మహా నాయకుడని, ఆయన జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. 1965 భారత్-పాక్ యుద్ధ సమయంలో దేశం ఆహార కొరత, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న వేళ "జై జవాన్, జై కిసాన్" అనే నినాదాన్ని ఇచ్చి తమ రాజకీయచతురత తో దేశ ప్రజల్లో ఆత్మవిశ్వాసం నింపారని గుర్తు చేశారు. సైనికులను, రైతులను దేశానికి రెండు కళ్లుగా భావించిన మహనీయుడు, నిజాయితీ, నిరాడంబరత, నైతిక విలువలకు సజీవ రూపం లాల్ బహదూర్ విద్యార్థులకు ప్రేరణగా నిలిచారని ఆయన అన్నారు. అధికారం చేపట్టినా ఆస్తిపాస్తులు కూడబెట్టుకోకుండా చివరి శ్వాస వరకు ప్రజాసేవకే అంకితమైన త్యాగశీలి శాస్త్రి చూపిన మార్గంలో నడిచి అవినీతికి దూరంగా ఉంటూ దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని సూర్యనారాయణ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్యకు చేయూత : ట్రస్ట్ చైర్మన్ పరిశ పుల్లయ్య

**ఖమ్మం, అక్టోబర్ 2, నేటి శుభోదయ** ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్యకు అందరుఖమ్మ సహకరించాలని పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ఎస్జీపిఏటి ఖమ్మం జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య కోరారు. మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా కృషిభవన్ లో జరిగిన కార్యక్రమంలో ఖమ్మం నగరానికి చెందిన బిపిఇడి చదువుతున్న విద్యార్థి రామడుగు నరేందర్ కు ఇరవైవేల రూపాయలు చెక్కు, జ్ఞాపికను సీనియర్ పెన్షనర్ రామానుజ స్వామి, ట్రస్ట్ సభ్యులు పరిశ లక్ష్మీరాజ్యంతో కలసి ట్రస్ట్ చైర్మన్ పరిశపుల్లయ్య అందజేశారు.కార్యక్రమం లో ఎస్జీపిఏటి జిల్లా నాయకులు రాయలరవికుమార్,గుర్రాల శ్రీనివాసరావు,కనపర్తి వెంకటేశ్వర్లు, కొలికొండ శరత్ బాబు, ఊడుగు వెంకటేశ్వర్లు, కనపర్తి నాగప్రసాద్, పివీరభద్రరావు, యండిరహిముద్దీన్, వి.శివకుమార్, దేవప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్యకు చేయూత : ట్రస్ట్ చైర్మన్ పరిశ పుల్లయ్య

**ఖమ్మం, అక్టోబర్ 2, నేటి శుభోదయ**ఉమ్మడి ఖమ్మం జిల్లా అండర్ 17 బాలుర ఫుట్ బాల్ ఎంపికలు స్థానిక ఖమ్మం సెడార్ వాలీ స్కూల్ నందు అక్టోబర్ 4వ తేదీన జరుగునని ఆర్గనైజింగ్ సెక్రటరీ బియ్యని కృష్ణయ్య, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్ జి ఎఫ్ క్రీడల కార్యదర్శి బి. బావ్ సింగ్, ఖమ్మం జిల్లా జాయింట్ సెక్రటరీ లు వై.చిన్ని, కె.ఆదర్శ్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ ఎంపికలకు హాజరయ్యే క్రీడాకారులు 01.01.2010 తరువాత జన్మించి 6వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న క్రీడాకారులు అర్హులు. ఈ ఎంపికలకు హాజరై క్రీడాకారులు స్టడీ సర్టిఫికెట్, ఆధార్ కార్డు జిరాక్స్, ఇంటర్మీడియట్ విద్యార్థులైతే పదవ తరగతి మార్క్స్ మెమో తీసుకుని రాగలరు. అక్టోబర్ 4వ తేదీ ఉదయం 10గంటలకు ఖమ్మం సెడార్ వాలీ స్కూల్ (కలెక్టర్ ఆఫీస్ ఎదురుగా) నందు రిపోర్ట్ చేయగలరని మరిన్నివివరాలకు 9949293600 నెంబర్ ను సంప్రదించగలరని ఆర్గనైజింగ్ సెక్రటరీ కృష్ణయ్య తెలియజేశారు.



# మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో గాంధీజీకి ఘన నివాళులు



**ఖమ్మం, అక్టోబర్ 2, నేటి శుభోదయ :** జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని ఖమ్మం లోని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నివాళులర్పించారు. క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి బాపూజీ చిత్రపటానికి పూల మాల వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో సాగుతున్న ప్రజా పాలనకు గాంధీజీ ఆశయాలే కీలకమని పేర్కొన్నారు. సత్యం, అహింస, శాంతి, సామాజిక న్యాయం, సమానత్వ మార్గంలో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏదులాపురం మున్సిపాలిటీ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, అశ్వరావుపేట మున్సిపాలిటీ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు, ఏదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షులు బానోత్ కిషోర్ నాయక్, ఐ ఎన్ టి యు సి జనరల్ సెక్రటరీ మహమ్మద్ రజాక్, మాజీ ఎంపీపీ బోడా మంగీలాల్, నాయకులు కోసూరి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ మార్గం సదా ఆచరణీయం : టియస్ యుటియఫ్




**ఖమ్మం, అక్టోబర్ 2, నేటి శుభోదయ;** శాంతి, సత్యం, అహింస, సత్యాగ్రహం అనే గాంధీ మార్గాలు అనుసరించటం నేటి సమాజానికి సదా ఆచరణీయమని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు తెలియజేశారు. శుక్రవారం స్థానిక యుటిఎఫ్ భవన్ నందు ఘనంగా గాంధీ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతియుత పద్ధతుల ద్వారా రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని పారద్రోలి దేశానికి స్వాతంత్రం సాధించిన మహనీయుడని, కానీ మతోన్మాదుల చేతిలో బలైపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. జీవితాంతం గాంధీ ఏ విలువలు ,సిద్ధాంతాల కోసం కృషి చేశారో అలాంటి విలువలు కనుమరుగవుతున్నాయని, రాజ్యాంగం తీవ్ర ప్రమాదంలో పడిందని గాంధీజీ స్ఫూర్తితో రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని, భారత రాజ్యాంగ రక్షణ దేశానికి శ్రీరామరక్ష అని తెలియజేశారు. శాసన, న్యాయ, కార్య నిర్వాహక వ్యవస్థలు స్వతంత్రంగా పనిచేయాలని వీటిపై ప్రజలు నమ్మకం కోల్పోతే సమాజంలో అశాంతి నెలకొంటుందని, ప్రజాస్వామిక వాదులందరూ వ్యవస్థలను నిలబెట్టడం కోసం కృషి చేయాలని కోరారు. ముందుగా గాంధీజీ చిత్రపటానికి జిల్లా కుటుంబ సంక్షేమ నిధి సంస్థ కన్వీనర్ షేక్ ఉద్దండ్ షరీఫ్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి వల్లంకొండ రాంబాబు, జిల్లా కార్యదర్శి పినపాక.సురేష్ , వాసం. రాంబాబు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం మున్సిపల్ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు



**ఖమ్మం, అక్టోబర్ 2, నేటి శుభోదయ :** జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతి సందర్భంగా శుక్రవారం మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ అనిల్ , మేనేజర్ జి. శ్రీనివాసరావు, ఈఈ మురళి, ఆర్ ఓ సుధాకర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి, స్వచ్ఛత మార్గాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. సమాజ అభివృద్ధికి, ప్రజాసేవకు గాంధీజీ ఆశయాలు నేటికీ మార్గదర్శకంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది, మున్సిపల్ ఉద్యోగులు తదితరులు పాల్గొని మహాత్మా గాంధీకి ఘన నివాళులర్పించారు.

## దేశ సమైక్యత , సమగ్రత కై సిపిఐ కృషి : దొండపాటి రమేష్



**ఖమ్మం, కొణిజర్ల అక్టోబర్ 2, నేటి శుభోదయ** సమ సమాజ స్థాపన లక్ష్యం గా దేశ సమైక్యత సమగ్రతకై, సిపిఐ నిరంతరం పోరాటాన్ని కొనసాగిస్తుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, మాజీ జడ్పీటిసి సభ్యులు దొండపాటి రమేష్ పేర్కొన్నారు. సిపిఐ జాతీయ సమితి పిలుపుమేరకు శుక్రవారం కొణిజర్ల సిపిఐ గ్రామ శాఖ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా కొణిజర్లలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్నా రాజ్యం గా ఉండాలంటే ఈ,దేశంలో మత సామరస్యాన్ని కాపాడు కుంటూ ప్రతి ఒక్కరూ సమైక్య భావాన్ని పెంపొందించేందుకొని సంపూర్ణమైన ప్రజా స్వామ్యాన్ని సాధించుకునేందుకు ,ఐక్యంగా ముందుకు నడవాలని వారు పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు, మండల సహాయ కార్యదర్శి స్వర్ణ రమేష్, సిపిఐ సహాయ కార్యదర్శి తోటపల్లి సీతారాములు, సిపిఐ నాయకులు తండు సోమయ్య, గుడ్డు గొర్ల రాంబాబు, అడప వెంకటేశ్వర్లు, భాస్కరరావు బండారు మల్లికార్జున రావు రాయల ముత్తయ్య, నీరుసుల ఎల్లయ్య, పిచ్చయ్య, బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు మంజూరు చేయాలి

- **గాంధీ జయంతి సందర్భంగా సత్తుపల్లి ఐజేయూ యూనియన్ వినతి**



**సత్తుపల్లి, అక్టోబర్ 2, నేటి శుభోదయ** అర్హత కలిగిన వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు మంజూరు చేయడంతో పాటు, అక్రిడిటేషన్‌తో సంబంధం లేకుండా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించి, ప్రభుత్వ గృహ పథకాల ద్వారా ఇళ్లు మంజూరు చేయాలని సత్తుపల్లి ఐజేయూ యూనియన్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. ప్రింట్ మీడియా అధ్యక్షుడు నిమ్మగడ్డ శ్రీకాంత్ అధ్యక్షతన శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలోజాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని సత్తుపల్లిలో మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి, జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తున్న జర్నలిస్టుల సంక్షేమంపై ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్న జర్నలిస్టులు తమ కుటుంబాల ఆరోగ్య భద్రత, సొంత ఇంటి కల నెరవేర్చుకోవడంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.అర్హులైన ప్రతి వర్కింగ్ జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు అందించాలని, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించి, ఇళ్ల నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించాలని కోరారు. అలాగే జర్నలిస్టుల కుటుంబ భద్రతకు ప్రత్యేక సంక్షేమ పథకాలు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా డివిజన్ ప్రెసిడెంట్ సతీష్ , యూనియన్ బాధ్యులు తడికమళ్ళ దేవా, కందుల గురవయ్య మునీర్, పాలకుర్తి శ్రీను, లింగగిరి రామకృష్ణ, భల్లెం చిరంజీవి ,కోట అశోక్, తడికమళ్ళ అప్పారావు,బివి రామారావు ,తదితరులు హాజరయ్యారు.

# ఘనంగా గాంధీ జయంతి ఉత్సవాలు

**ఖమ్మం, తిరుమలాయపాలెం, అక్టోబర్ 2, నేటి శుభోదయ :**
తిరుమలాయపాలెం మండల వ్యాప్తంగా అక్టోబర్ 2 శుక్రవారం మండల కార్యాలయం నందు, గ్రామపంచాయతీ కార్యాలయాలు నందు గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ జల్లేపల్లి నందు గ్రామ సర్పంచ్, వార్డు మెంబర్లు గ్రామ కార్యదర్శి, గ్రామ పెద్దలు గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పోట్ల కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అక్టోబర్ రెండున మహాత్మా గాంధీ జన్మదిన జరుపుకుంటున్నామని ఆయన అన్నారు. 1969 అక్టోబర్ 2న గుజరాత్లో పోరుబందర్ లో జాతిపిత జన్మించారని సత్యం, అహింస స్వాతంత్ర పోరాటంలో ఆయన శాంతిని ఆయుధంగా వాడారని స్వాతంత్రం తెచ్చిన మహానుభావుడుగా ఆయనని అందరూ జాతిపిత బాపూజీ అంటారని ఈ సందర్భంగా కిరణ్ తెలియజేశారు. మనం కూడా ఆయన బాటలో శాంతి యుతంగా అభివృద్ధి పదంలో గ్రామపంచాయతీని తీసుకువెళ్తామని ఆయన హితవు పలికారు. అనంతరం జరిగిన గ్రామసభలో వికసిత్ భారత్ గ్యారంటీ పర్ రోజ్ గార్ అండ్ అజీవిక మిషన్(గ్రామీణ్)విబి –జిఆర్ఏఎం పథకం క్రింద గ్రామంలో చేయవలసిన పనులను గుర్తించారు. నూతన జాబు కార్డుల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అన్నపర్తి రవి, ఉప సర్పంచ్ రేఖ భద్రకాళి, గ్రామ కార్యదర్శి అబ్దుల్ రహీం, గ్రామ కాంగ్రెస్ నాయకులు పోట్ల కిరణ్ కుమార్, వార్డ్ మెంబర్లు పుల్లూరి లక్ష్మి , తేజవతు ఉపేందర్, ఎలక వీరస్వామి,



అంగన్వాడి టీచర్లు పద్మ, మలుసూరమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ అల్లి గీత, గ్రామపెద్దలు బొడ్డు వెంకన్న,గోనెల వెంకన్న, గాదరి లింగయ్య, అశోక్, సుధాకర్, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి మానుకోవాలి

- **జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అందివ్వాలి**
- **టిజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి డిమాండ్**
- **ఖమ్మంలో ఆందోళన బాట పట్టిన జర్నలిస్టులు**
- **జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని టిజేఎఫ్ పోస్టు కార్డు ఉద్యమం**
- **గాంధీ జయంతి నాడు జర్నలిస్టుల నిరసన గళం**



**ఖమ్మం, అక్టోబర్ 2, నేటి శుభోదయ**
జర్నలిస్టుల పట్ల తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరి తక్షణమే మానుకోవాలని, జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించక పోగా వారి పట్ల చిన్న చూపు చూడడం సరైనది కాదని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి అన్నారు. టి యు డబ్ల్యూ జే (టీజేఎఫ్) రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలో జర్నలిస్టులు వారం రోజులు పాటు చేపట్టే పోస్ట్ కార్డు ఉద్యమాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఖమ్మం కేంద్రంలోని గాంధీ చౌక్ లో గాంధీ జయంతి సందర్భంగా జర్నలిస్టులు పోస్ట్ కార్డు ఉద్యమాన్ని చేపట్టి గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి నేరుగా ఉత్తరాలు చేరే విధంగా జర్నలిస్టులు తమ సమస్యలను ప్రస్తావిస్తూ ఇళ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలని, హెల్త్ కార్డులు మంజూరు చేసి అవి అన్ని ఆసుపత్రులలో అమలు అయ్యే విధంగా చూడాలని, అర్హులైన జర్నలిస్టులు అందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని తదితర సమస్యలతో కూడిన ఉత్తరాలను నేరుగా ముఖ్యమంత్రి పేరుతో సీఎం కార్యాలయానికి బట్వాడా చేశారు. గాంధీ చౌక్ లోని గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపిన అనంతరం జర్నలిస్టులు ర్యాలీగా మహిళా డిగ్రీ కళాశాల వద్ద ఉన్న పోస్ట్ ఆఫీస్ బాక్సుల్లో ఉత్తరాలను వేశారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి చిర్రా రవి మాట్లాడుతూ... గత ప్రభుత్వం 23. 2 ఎకరాల స్థలానికి క్యాబినెట్ ఆమోదం పొంది జీవో తీసుకువచ్చిందని, ఖమ్మం జర్నలిస్టులకు నివాస స్థలాల కోసం ఈ స్థలాన్ని కేటాయించిందని కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జర్నలిస్టులకు ఇవ్వాల్సిన ఇంటి స్థలాన్ని ఇవ్వకుండా తన వెయ్యి రోజుల పాలనను పండగల జరుపుకోవడం సరైదేనా అని ప్రశ్నించారు. ఎన్నికల ముందు జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు హెల్త్ కార్డుల అంశంలో చిత్తశుద్ధి చూపించడం లేదని, గతంలో జారీ చేసిన హెల్త్ కార్డులు ఏ ఆసుపత్రిలో కూడా పనిచేయడం లేదని, హెల్త్ కార్డులు ఏ హాస్పిటల్ లో పనిచేస్తాయో ఆయా ఆసుపత్రుల వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం చేయకపోతే ప్రభుత్వ మనుగడ ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు మాట్లాడుతూ... న్యాయబద్ధంగా జర్నలిస్టులకు రావాల్సిన ఇండ్ల స్థలాలు ఇవ్వకుండా కాలయాపన చేయడం మంచిది కాదని, తమకు అవసరం వచ్చినప్పుడు జర్నలిస్టులను ఒక పావుగా వాడుకొని కరివేపాకుల తీసివేయటం మంచి పద్ధతి కాదన్నారు. జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉన్నా కూడా జర్నలీస్టు కాలనీకి శిలాఫలకం వేయలేని దుస్థితిలో మన మంత్రులు ఉండటం బాధాకరం అన్నారు. ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేసిన వారి పాలనలో జర్నలిస్టు కాలనీకి శిలాఫలకం వేసి సంపూర్ణ సార్ధకత నిరూపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు మందుల ఉపేందర్, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, నగర ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, ప్రెస్ క్లబ్ కోశాధికారి బిక్కి గోపి, ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు, పొన్నె బోయిన పానకాలరావు, పులి శ్రీను, రేపాక యాదగిరి, సీనియర్ జర్నలిస్టు ఉత్కంఠం శ్రీను, కె.వి, మీడియా ఇన్చార్జ్ తిరుపతి రావు, ఉల్లోజు రమేష్, గౌరి శంకర్ ,మహిళ ప్రతినిధులు వంగూరి ఈశ్వరి, మాధవి, కిరణ్మయి, ఇస్సాంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, బత్తుల శంకర్, లింగయ్య, నాగ శేఖర్, పెంటి వెంకటేశ్వర్లు,సాయి, రామకృష్ణ, కళ్యాణ్, ఎన్ టీవీ సాయి, పాశం వెంకటేశ్వర్లు, వెంపటి నాయుడు, బిక్షం, కీర 9 న్యూస్ రమేష్, రవి, శ్రీధర్, పప్పుల వేణుగోపాల్, వెంకన్న, సంగమేశ్వర ప్రసాద్ , నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్లకు రూ 15 లక్షల ప్రమాద బీమా

- **రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పోస్టాఫీస్ ఇన్సూరెన్స్, ధ్రువీకరణ పత్రాల అందజేత**

**ఖమ్మం, అక్టోబర్ 2, నేటి శుభోదయ :**
ఎం. వెంకటాయపాలెం, గ్రామ పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న మల్టీపర్పస్ వర్కర్ల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు వారికి రూ 15 లక్షల ప్రమాద బీమా కల్పించే కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మల్టీపర్పస్ వర్కర్లకు పోస్టాఫీస్ ద్వారా ప్రమాద బీమా చేయించి, అందుకు సంబంధించిన బీమా ధ్రువీకరణ పత్రాలను గ్రామపంచాయతీ పాలక వర్గ సభ్యులు వారి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మల్టీపర్పస్ వర్కర్లను ఘనంగా సన్మానించారు. గ్రామాల్లో పారిశుధ్యం, ప్రజా సేవలు, వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో నిరంతరం పనిచేస్తూ ప్రజలకు సేవలందిస్తున్న మల్టీపర్పస్ వర్కర్లకు ప్రమాద బీమా కల్పించడం వారి కుటుంబాలకు భద్రత



కల్పించే చర్యగా పలువురు పేర్కొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ మరియు సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు, శుభాకాంక్షలు తెలిపారు.అలాగే గ్రామపంచాయతీ సర్పంచ్ వేగినాటి విజయ్ కి, ఉప సర్పంచ్ కోళ్లపూడి సుమతి గ్రామ పంచాయతీ కార్యదర్శి హరికృష్ణ కి, ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులకు అభినందనలు తెలిపారు. "ప్రజల కోసం పనిచేసే పారిశుధ్య కార్మికులు, మల్టీపర్పస్ వర్కర్ల సంక్షేమం, వారి కుటుంబాల భద్రతకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయం" అని కార్యక్రమంలో పాల్గొన్న వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, అధికారులు, మల్టీపర్పస్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



## గాంధీ జయంతి సందర్భంగా మహాత్మా గాంధీకి ఘన నివాళులర్పించిన సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్

**నిజామాబాద్ రూరల్ సిరికొండ, సెప్టెంబర్ 18, నేటి శుభోదయ :**
జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని ఖమ్మం నగరంలోని సుడా కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఖమ్మం సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ పాల్గొని మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా గాంధీజీ దేశానికి అందించిన సేవలను, స్వాతంత్ర్య సాధనలో ఆయన పోషించిన కీలక పాత్రను స్మరించుకున్నారు. సత్యం, అహింస, శాంతి, సమానత్వం వంటి గాంధీజీ ఆశయాలు నేటి సమాజానికి సైతం మార్గదర్శకమని పేర్కొన్నారు. గాంధీజీ చూపిన అహింసా మార్గంలో పయనిస్తూ సమాజంలో శాంతి, సామరస్యం, సోదరభావాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.మహాత్మా గాంధీ కలలుగన్న స్వచ్ఛమైన, సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, ప్రజాసేవలో నిబద్ధతతో పనిచేస్తూ దేశాభివృద్ధికి తోడ్పడాలని ఈ సందర్భంగా సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్



ఖాదర్ బాబా, ,అర్బన్ డిసిసి అధ్యక్షులు నాదెండ్ల దీపక్ చౌదరి, వడ్డే నారాయణ రావు, గంగరాజు యాదవ్, ఆర్టీఏ మెంబర్ గజ్జల వెంకన్న, మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, సుడా సిబ్బంది తదితరులు పాల్గొని మహాత్మా గాంధీకి నివాళులర్పించారు.

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని గాంధీ విగ్రహం ముందు నిరసన

**ఖమ్మం, నేలకొండపల్లి, అక్టోబర్ 2, నేటి శుభోదయ**
జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ స్థానిక ప్రభుత్వ హస్పిటల్ లోని గాంధీ విగ్రహం ముందు జర్నలిస్టులు శుక్రవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా ఉపాధ్యక్షులు పోలంపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ సమాజంలోని సమస్యలపై నిరంతరం పోరాడుతున్న జర్నలిస్టులు సొంత ఇళ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని, గత ప్రభుత్వాల నుంచి ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇస్తున్నా ఇప్పటి వరకు అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి జర్నలిస్టులకు ఇళ్ల స్థలం, అలాగే హెల్త్ కార్డు లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు జర్నలిస్టులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజె జిల్లా కమిటీ సభ్యులు పెంటమళ్ల కోటయ్య, సీనియర్ జర్నలిస్టు అత్తులూరి హనుమంతరావు,,



నాయకులు రేగూరి శ్రావణ్ కుమార్, వడ్లముడి వెంకటేశ్వర్లు, మల్లేబోయిన ఉపేందర్,నంద్యాల శివాజి, పంబారవి5, పి. సూర్య, పి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఖమ్మం జిల్లా

**ఖమ్మం, అక్టోబర్ 2, నేటి శుభోదయ :**
జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి మాట్లాడుతూ మహాత్మా గాంధీ అహింస, సత్యం, శాంతి, సత్యాగ్రహం వంటి విలువలను ఆయుధాలుగా చేసుకొని భారత స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకత్వం వహించారని గుర్తు చేశారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, నైతిక విలువల మార్గం నేటి సమాజానికి కూడా ఎంతో ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.ప్రజలందరూ గాంధీజీ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని సమాజంలో శాంతి, సామరస్యం, సోదరభావం పెంపొం






దించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తూ, పారదర్శకత, నిబద్ధత, నిజాయితీతో విధులు నిర్వహించడం ద్వారా గాంధీజీ ఆశయాలకు నిజమైన నివాళి అర్పించాలని అన్నారు.గాంధీజీ కలలుగన్న స్వచ్ఛమైన, సమానత్వం కలిగిన, సామాజిక బాధ్యతతో కూడిన భారతదేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. యువత గాంధీజీ జీవిత చరిత్రను, ఆయన పోరాట స్ఫూర్తిని తెలుసుకొని దేశాభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించాలని కోరారు.కార్యక్రమంలో హౌస్ బిల్లింగ్ సొసైటీ అధ్యక్షులు కొండపల్లి శేషు ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు దేశబోయిన అరుణకుమారి, మోదుగు వెంకటేశ్వర్లు, ఏడిఏ భాస్కర్, వాణి మేడం ఇంజం కృష్ణార్జున రావు,శరత్ బాబు రవికుమార్ తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఖమ్మం జిల్లా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొని మహాత్మా గాంధీకి ఘన నివాళులర్పించారు.

## కామంచికల్ కూలీల ఆటో ప్రమాద ఘటనపై మంత్రి పొంగులేటి విచారం

- **క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులకు సూచనలు**

**ఖమ్మం, అక్టోబర్ 2, నేటి శుభోదయ**
ఖమ్మం రూరల్ మండలం కామంచికల్ గ్రామానికి చెందిన కూలీలు రఘునాథ పాలెం మండలంలోని పంగిడి సమీపంలో పత్తి తీసే పనులకు వెళ్లి ఆటోలో వస్తుండగా శుక్రవారం రఘునాథపాలెం పోలీస్ స్టేషన్ సమీపంలో లారీ ఢీకొన్న ప్రమాద ఘటన పట్ల రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో దొంతు సరుపు భారతమ్మ(55) అనే మహిళ మృతి చెందగా, మరో మహిళ పరిస్థితి విషయమంగా ఉండడం, 12 మంది కూలీలు గాయాల పాలయ్యారనే విషయం తెలుసుకుని, దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వెంటనే సంబంధిత వైద్యాధికారులతో ఫోన్లో మాట్లాడి, మెరుగైన వైద్య చికిత్స అందించాలని



సూచించారు. క్షతగాత్రులు అంత త్వరగా కోలుకోవాలని, వారికి అన్ని రకాలుగా అండగా ఉంటామని పేర్కొన్నారు.

## గిరిజన అభ్యర్థులకు ఉచిత సబ్ ఇన్స్పెక్టర్, పోలీస్ కానిస్టేబుల్ శిక్షణ : గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఫిరంగి

**ఖమ్మం, అక్టోబర్ 02, నేటి శుభోదయ** ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు చెందిన గిరిజన అభ్యర్థులకు తెలంగాణ పోలీస్ శాఖ నిర్వహించే సబ్ ఇన్స్పెక్టర్, పోలీస్ కానిస్టేబుల్ నియామక పరీక్షల ఉచిత శిక్షణ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఎం. ఫిరంగి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐటీడీఏ భద్రాచలం ద్వారా భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలకు చెందిన 100 మంది గిరిజన అభ్యర్థులకు ఈ ఉచిత శిక్షణ అందించబడుతుందని ఆయన అన్నారు. ఈ శిక్షణలో భాగంగా అభ్యర్థులకు ఉచిత కోచింగ్, స్టడీ మెటీరియల్, పరీక్షా విధానంపై అవగాహనతో పాటు ఫిజికల్ ప్రాక్టీస్ టెస్టులు నిర్వహిస్తారని, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో నివాసముంటూ, 2026 నియామకాల కొరకు దరఖాస్తు చేసుకున్న గిరిజన అభ్యర్థులు ఈ శిక్షణకు అర్హులని ఉప సంచాలకులు అన్నారు. అభ్యర్థుల కుటుంబ వార్షిక ఆదాయ పరిమితి రూ.3,00,000/- మించకూడదని, దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు అర్హత పరీక్ష (స్క్రీనింగ్ టెస్ట్), మెరిట్, ఇంటర్మీడియట్, డిగ్రీ మార్కుల ప్రాతిపదికన ఎంపిక ప్రక్రియ ఉంటుందని ఆయన అన్నారు.ఐటీడీఏ భద్రాచలం ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశాల మేరకు అర్హులైన అభ్యర్థుల నుంచి ఈ నెల 1 నుండి 7 వ తేదీ వరకు ఉపసంచాలకుల కార్యాలయం, ఐటీడీఏ భద్రాచలం నందు దరఖాస్తులు స్వీకరిస్తారని, స్క్రీనింగ్ టెస్ట్ ఈ నెల 10 న నిర్వహించి, ఫలితాలు, సర్టిఫికెట్ల పరిశీలన ఈ నెల 12 న చేపడతారని ఉప సంచాలకులు తెలిపారు. తరగతులు ఈ నెల 15 నుండి ప్రారంభం కానున్నాయని అన్నారు. దరఖాస్తుతో పాటు కులం, ఆదాయం, నివాస ధృవీకరణ పత్రాలు, ఎస్ఎస్సి, ఇంటర్, డిగ్రీ మెమోలు, పోలీస్ నియామకం కొరకు 2026 నోటిఫికేషన్ లో దరఖాస్తు చేసుకున్న రశీదు కాపీ జతచేయాలని, ఇతర వివరాలకు ఐటీడీఏ భద్రాచలం పిఐటిసి ప్రిన్సిపాల్ డా. ఎం. వీర నాయక్ ని ఫోన్ నెంబర్ 8978477345 లో సంప్రదించవచ్చని అన్నారు. అర్హులైన గిరిజన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గిరిజన సంక్షేమశాఖ ఉప సంచాలకులు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఖమ్మం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**ఖమ్మం, అక్టోబర్ 2, నేటి శుభోదయ** ఖమ్మం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ, ఖమ్మం చైర్మన్ ఎం డి ఖాదర్ బాబా ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పువ్వాళ్ల దుర్గాప్రసాద్ , చైర్మన్, ఖమ్మం స్థంబాద్రి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (సుడా ), కొండబాల కోటేశ్వరరావు , మాజీ ఎమ్మెల్యే అండ్ మాజీ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ, నాగండ్ల దీపక్ చౌదరి, అధ్యక్షులు, ఖమ్మం సిటీ కాంగ్రెస్ కమిటీ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీజీ బోధించిన సత్యం, అహింస, శాంతి, సేవా భావం వంటి విలువలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారు. సమాజంలో విద్య, విజ్ఞానం, పఠన సంస్కృతి మరియు నైతిక విలువలను పెంపొందించడంలో గ్రంథాలయాల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.గాంధీజీ ఆశయాలను యువతకు చేరువ చేయడంతో పాటు, గ్రంథాలయాలను ప్రజలకు మరింత చేరువగా తీసుకెళ్లేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధికారులు, సిబ్బంది, గ్రంథాలయ సిబ్బంది మరియు పాఠకులు పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ కార్యనిర్వాహక అధ్యక్షులుగా ఇటికాల రామకృష్ణ



**ఖమ్మం, అక్టోబర్ 2, నేటి శుభోదయ**
అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులుగా ఈ నెల 28,29,30, తేదీలలో హనుమకొండలో జరిగిన 90 వ వార్షికోత్సవాల ముగింపు సందర్భంగా నిర్మాణ కౌన్సిల్ సమావేశాల్లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఎన్నిక కావడానికి నాకు సహకరించిన ఏఐఎస్ఎఫ్ జాతీయ, రాష్ట్ర సమితులకు, సిపిఐ ఖమ్మం జిల్లా సమితికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం దిశగా మిలిటెంట్ పోరాటాలు నిర్వహించనునట్లు జిల్లాలో జనరల్ యూనివర్సిటీ, ఐఐటి, ఐఐఎం ని నెలకొల్పాలని ఖమ్మం జిల్లాలో నెలకొని ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం అలు పెరిగని పోరాటాలను నిర్వహించనున్నట్లు, భవిష్యత్తులో మరిన్ని మిలిటెంట్ ఉద్యమాలకు శ్రీకారం చుట్టి ఏఐఎస్ఎఫ్ ను బలియమైన శక్తి గా నిలిపెందుకు కృషి చేస్తానని వారు తెలిపారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి : టీయూడబ్ల్యూజే ఐజే యు డిమాండ్



**ఖమ్మం, కొణిజర్ల, అక్టోబర్ 2, నేటి శుభోదయ :** అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు ఇల్లు ఇళ్ల స్థలాలు హెల్త్ కార్డులు ఇతర సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేస్తూ టీయూడబ్ల్యూజే ఐజేయు ఆధ్వర్యంలో శాంతియుత ఆందోళన నిర్వహించారు. శుక్రవారం మండల కేంద్రమైన కొణిజర్ల లోని గాంధీ జయంతిని పురస్కరించుకొని గాంధీ విగ్రహానికి పూలమాలలో వేసి ఘనమైన నివాళులు అర్పించి, సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ ఎం బాబురావు, జిల్లా కార్యవర్గ సభ్యులు కే సురేష్ లు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమంపై పాలక వర్గాలు నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నాయని అన్నారు. అర్హత ఉన్న ప్రతి జర్నలిస్టుకు ఇల్లు ఇళ్ల స్థలాలు హెల్త్ కార్డులు ఇతర సంక్షేమ పథకాలు అందించాలని వారు డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పగడాల మధు, ముత్తనబోయిన శ్రీనివాసరావు, సిహెచ్ చంద్రశేఖర్, పాపగంటి నాగేశ్వరరావు, రాము, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అండతో మన గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా ఏర్పాటు చేసుకుందాం : మేకల మల్లిబాబు యాదవ్





**ఖమ్మం, కామేపల్లి, అక్టోబర్ 2, నేటి శుభోదయ** గ్రామపంచాయతీ ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉన్నదని, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అండతో గ్రామ సమస్యలను పరిష్కరించుకొని ఆదర్శ గ్రామంగా ఏర్పాటు చేసుకుందామని మాజీ జెడ్పిటిసి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, కొమ్మినేపల్లి సర్పంచ్ ధరావత్ అనురాధ, ఉప సర్పంచ్ మేకల మల్లికార్జునరావు అన్నారు. శుక్రవారం కామేపల్లి మండలం కొమ్మినేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన గ్రామసభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ జిల్లాలోనే అతిపెద్ద ఆదాయ వనరులు ఉన్న కొమ్మినేపల్లి గ్రామపంచాయతీలో ఏకగ్రీవంగా ఎన్నికలు జరుపుకొని దాదాపు పది నెలలు అవుతున్నప్పటికీ ఎన్నికల సమయంలో పది పడకల ఆసుపత్రి భవన నిర్మాణం, పశువుల వైద్యశాల భవనమును, రోడ్లపై నీరు నిలవకుండా డ్రైనేజీ ఏర్పాటును, దళితుల స్మశాన వాటికకు ప్రత్యేక ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం, చెత్త డంపింగ్ యార్డ్ కోసం స్థలమును కొనుగోలు చేసి బయో కంపోస్టు తయారు చేయడం, గ్రంథాలయానికి నూతన భవన ఏర్పాటు, పదవి విరమణ చేసిన గ్రామ పంచాయతీ సిబ్బంది స్థానంలో కొత్త సిబ్బందిని నియమించుకోవడం వంటి గ్రామ ప్రజలకుఇచ్చిన హామీలు, నెరవేర్చకపోవడం, సమస్యలు ఎక్కడికక్కడే ఉండిపోవడం చాలా దురదృష్టకరమని, ఇక నుండైనా గ్రామ అభివృద్ధి పై పాలకవర్గం దృష్టి సారించాలని, మీకు పూర్తి సహాయ సహకారాలు అందించడానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తో మాట్లాడి వారి పూర్తి సహాయ సహకారాన్ని కోరదామని, ఈ విషయంలో నేను కూడా బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. అంతకుముందు కొమ్మనేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో 157 వ గాంధీ జయంతి సందర్భంగా మేకల మల్లిబాబు యాదవ్ తో కూడి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, జిల్లా కార్యదర్శి షేక్ ఫతే మహమ్మద్, తోటకూరి శివయ్య, గబ్రు నాయక్ తదితరులు గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా" సర్ " కార్యక్రమాన్ని గ్రామంలో 100 శాతం విజయవంతం చేసినందుకు బిఎల్ఓ లు శంకర్,సొందుబి అరుణ, పారిశుద్ధ్య సిబ్బందిని శాలువాలతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ శంకర్, మాజీ సర్పంచ్ మూడు కృష్ణ ప్రసాద్, మాజీ ఉపసర్పంచ్ కొమ్మినేని శ్రీనివాసరావు, ఉప్పుగండ్ల వీరభద్రరావు, తోటకూరి భద్రయ్య, పాటిబండ్ల ప్రసాదు భూక్యా నాగేంద్రబాబు బాదావత్ నాగరాజు, శీలం పుల్లయ్య, దండగల దేవేంద్ర, దొడ్ల పరమేష్,బొమ్మగాని శ్రీను, దేరంగుల తిరపయ్య తురకబిక్షం, దిండిగల శబరి, జన్నారపు లింగయ్య, మరియు గ్రామ ప్రజలు, అంగన్వాడి కార్యకర్తలు గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల భద్రత కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలి

- **టీయూడబ్ల్యూజే (ఐజెయు) ఆద్వర్యం లో జర్నలిస్ట్ ల నిరసన కార్యక్రమం**





**భద్రాచలం, అక్టోబర్ 02, నేటి శుభోదయ**

జర్నలిస్టులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారానికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐ జె యు ) యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం జర్నలిస్టు లు నిరసన కార్యక్రమం నిర్వహించారు. జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పలు డిమాండ్ లతో కూడిన వినతి పత్రం అందజేశారు. భద్రాచలం డివిజన్, పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్ నుండి మార్కెట్ సెంటర్ లోని గాంధీజీ విగ్రహం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు బి.వి. రమణ రెడ్డి, జిలా ఆర్గనైజింగ్ కార్యదర్శి సోముల గిరి ప్రసాద్, పట్టణ అధ్యక్షులు విజ్జిగిరి రాజా కిరణ్ మాట్లాడుతూజర్నలిస్టులకు రక్షణ కల్పించడానికి ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేసారు. మీడియా కమీషన్ ఏర్పాటు చేయాలని, రద్దు చేయబడిన వర్కింగ్ జర్నలిస్టు చట్టాల క్రింద చట్టబద్ధమైన హక్కులను పున:రుద్ధ రించాలని, కొత్త వేతన మండలి ఏర్పాటు చేయాలని, జర్నలిస్టులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, జర్నలిస్టులకు పక్క గృహాలు ఏర్పాటు చేయాలనీ కోరారు. జర్నలిస్టుల పిల్లలకు పాఠశాల ఫీజులో 50 శాతం రాయితీ కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం జీవో తీసుకురావాలని కోరారు. జర్నలిస్టులపై దాడులకు పాల్పడిన వారిని వెంటనే శిక్షించే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యు జె పట్టణ కోశాధికారి నాయుడు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ఉపాధ్యక్షులు ప్రభుదాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణ, ఎండి మదార్, నియోజకవర్గ కమిటీ కోశాధికారి రాము, ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గ కమిటీ కార్యదర్శి జయరాం కోశాధికారి బి బాల కిరణ్, యూనియన్ సీనియర్ నాయకులు జ్ఞానేందర్, సోమ రౌతు శ్రీనివాసరావు, జక్కిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పిల్లి రాజు, ప్రేమ్ కుమార్, దిలీప్ కుమార్, బాబు నాయుడు, జగన్ ప్రదీప్, మున్నా, వెంకట్ దుమ్మగూడెం , చర్ల మండలాలు కు చెందిన జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఖమ్మం క్రీడాకారులు ఎంపిక

- **జిల్లా క్రీడా అధికారి (డివైఎస్ఓ) టి. సునీల్ కుమార్ రెడ్డి అభినందనలు**



**ఖమ్మం, అక్టోబర్ 2, నేటి శుభోదయ**

వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డివి 106 ఏ రీజియన్ 5 , జోన్ చైర్మన్ వేమిశెట్టి మోహన్ దాస్ అధ్యక్షతన మా శెట్టి వరప్రసాద్ గృహంలో జోన్ సోషల్ ఘనంగా నిర్వహించారు ,ఈ కార్యక్రమనకు ఛీఫ్ గెస్ట్ గా ఇంటర్నేషనల్ వాసవీ క్లబ్ డైరెక్టర్ గుమ్మడిపల్లి శ్రీనివాస్ అబ్జర్వర్ గా ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కొదుమూరి జగన్నాథం వ్యవహరించారు ,ఈ జోన్ సోషల్ లో విసి రోటరీ నగర్ ఖమ్మం , విసి శివాలయం స్ట్రీట్ ఖమ్మం, విసి పులిపాటి ప్రసాద్ నగర్ ఖమ్మం క్లబ్బుల ప్రెసిడెంట్ సెక్రటరీ ట్రెజరర్ లు తమ పదవీకాలంలో చేసిన కార్యక్రమాలు వివరించి బ్యానర్ ప్రజెంటేషన్ లో వినూతనంగా ఆటపాటలతో నృత్యాలతో కోలాహలంగా బ్యానర్ ప్రజెంటేషన్ చేసి క్లబ్బు సభ్యులను అధికారులను ఆకట్టుకున్నారు , జోన్ చైర్మన్ మోహన్ దాస్ మాట్లాడుతూ తన పదవీకాలంలో మూడు క్లబ్బుల పాలకవర్గాలు ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ క్యాలెండర్ ఈవెంట్స్ పూర్తి చేసుకుని సేవలు ప్రజలకు అందించిన పిఎస్టి లకు అభినందనలు తెలిపారు ఈ సంవత్సరం ఉత్తమ క్లబ్ గా ఉత్తమ ప్రెసిడెంట్ గా ఖమ్మం వాసవి క్లబ్ శివాలయం స్ట్రీట్ ఖమ్మం అధ్యక్షులు మారేమళ్ళ రామకృష్ణ ఎంపికై బెస్ట్ క్లబ్ అవార్డు బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డు అందుకు అన్నారు ఇతర క్లబ్బుల పిఎస్టి లకు జోన్ చైర్మన్ శాలవాలతో సత్కరించి మేమేంటోలు అందజేశారు ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గోళ్ళ రాధాకృష్ణమూర్తి మా శెట్టి వరప్రసాద్ మాశెట్టి తిరుమలరావు ప్రెసిడెంట్ కాజా వెంకటేశ్వరరావు కొదుమూరి భద్రయ్య మారేమల రామకృష్ణ రీజియన్ చైర్మన్ దాస శ్రీనివాసరావు సెక్రటరీ బూర్ల పుల్లారావు జోన్ చైర్మన్ కొదుమూరి మోహన్రావు బిజ్జాల విశ్వనాథం తేలుకుంట్ల ధనంజయ సుగ్గల శ్రీహరి సిద్ధం శెట్టి శ్రీకాంత్ మా శెట్టి వాసు మా శెట్టి గాయత్రి సోమా శేషగిరి కల్వకుంట్ల వెంకట్రావ్ క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు

# అంగరంగ వైభవంగా వేంశెట్టి సేవా పురస్కారాలు






**ఖమ్మం, అక్టోబర్ 02, నేటి శుభోదయ :**

వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డివి 106 ఏ రీజియన్ 5 , జోన్ చైర్మన్ వేమిశెట్టి మోహన్ దాస్ అధ్యక్షతన మా శెట్టి వరప్రసాద్ గృహంలో జోన్ సోషల్ ఘనంగా నిర్వహించారు ,ఈ కార్యక్రమనకు ఛీఫ్ గెస్ట్ గా ఇంటర్నేషనల్ వాసవీ క్లబ్ డైరెక్టర్ గుమ్మడిపల్లి శ్రీనివాస్ అబ్జర్వర్ గా ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కొదుమూరి జగన్నాథం వ్యవహరించారు ,ఈ జోన్ సోషల్ లో విసి రోటరీ నగర్ ఖమ్మం , విసి శివాలయం స్ట్రీట్ ఖమ్మం, విసి పులిపాటి ప్రసాద్ నగర్ ఖమ్మం క్లబ్బుల ప్రెసిడెంట్ సెక్రటరీ ట్రెజరర్ లు తమ పదవీకాలంలో చేసిన కార్యక్రమాలు వివరించి బ్యానర్ ప్రజెంటేషన్ లో వినూతనంగా ఆటపాటలతో నృత్యాలతో కోలాహలంగా బ్యానర్ ప్రజెంటేషన్ చేసి క్లబ్బు సభ్యులను అధికారులను ఆకట్టుకున్నారు , జోన్ చైర్మన్ మోహన్ దాస్ మాట్లాడుతూ తన పదవీకాలంలో మూడు క్లబ్బుల పాలకవర్గాలు ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ క్యాలెండర్ ఈవెంట్స్ పూర్తి చేసుకుని సేవలు ప్రజలకు అందించిన పిఎస్టి లకు అభినందనలు తెలిపారు ఈ సంవత్సరం ఉత్తమ క్లబ్ గా ఉత్తమ ప్రెసిడెంట్ గా ఖమ్మం వాసవి క్లబ్ శివాలయం స్ట్రీట్ ఖమ్మం అధ్యక్షులు మారేమళ్ళ రామకృష్ణ ఎంపికై బెస్ట్ క్లబ్ అవార్డు బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డు అందుకు అన్నారు ఇతర క్లబ్బుల పిఎస్టి లకు జోన్ చైర్మన్ శాలవాలతో సత్కరించి మేమేంటోలు అందజేశారు ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గోళ్ళ రాధాకృష్ణమూర్తి మా శెట్టి వరప్రసాద్ మాశెట్టి తిరుమలరావు ప్రెసిడెంట్ కాజా వెంకటేశ్వరరావు కొదుమూరి భద్రయ్య మారేమల రామకృష్ణ రీజియన్ చైర్మన్ దాస శ్రీనివాసరావు సెక్రటరీ బూర్ల పుల్లారావు జోన్ చైర్మన్ కొదుమూరి మోహన్రావు బిజ్జాల విశ్వనాథం తేలుకుంట్ల ధనంజయ సుగ్గల శ్రీహరి సిద్ధం శెట్టి శ్రీకాంత్ మా శెట్టి వాసు మా శెట్టి గాయత్రి సోమా శేషగిరి కల్వకుంట్ల వెంకట్రావ్ క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు

# ఖమ్మం కాంగ్రెస్ లో కుమ్ములాటలు

- అడుగు అడుగున సమన్వయ లోపమే..!
- మంత్రి తుమ్మల మార్కు ఇదేనా అంటూ పెదవి విరుపులు..
- ఈ కమిటీల ప్రభావం రానున్న కార్పొరేషన్ ఎన్నికలపై పడనుందా అనే అనుమానం..



**ఖమ్మం, అక్టోబర్ 2, నేటి శుభోదయ :** ఖమ్మం నగరంలో కాంగ్రెస్ కమిటీలపై అప్పుడే తీవ్ర అసంతృప్తి రాగం రోడ్డున పడనుంది. ఖమ్మం నగరంలో అన్ని డివిజన్ లకు నూతన కమిటీలను ఏర్పాటు చేశారు. ఆ కమిటీ లలో ఎవరికి న్యాయం జరిగినట్లు కనిపించడం లేదు. అడుగు అడుగున సమన్వయ లోపం స్పష్టంగా కనిపిస్తుంది. ఈ కమిటీ లో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మార్క్ కనిపించడం లేదని ఆయా డివిజన్ లో అధికార పార్టీ తాజా, మాజీ కార్పొరేటర్లు లలోనూ, పార్టీ నాయకులు, క్యాడర్ లో తీవ్ర నిరసనలు వ్యక్తం అవుతుంది. ఈ వాతావరణం క్షేత స్థాయిలో పరిశీలిస్తే రానున్న కార్పొరేషన్ ఎన్నికలలో ప్రభావం పడనుందా అంటే రాజకీయ మేధావులలో అవును అనే సమాధానం వస్తుంది. వివరాలోకి వెళ్ళితే... ఖమ్మం నగర కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. తీవ్ర ఉత్కంఠ నడుమ చేపట్టిన డివిజన్ అధ్యక్షుల నియామకాల వ్యవహారం పార్టీలో తీవ్ర దుమారాన్ని రేపుతోంది. ఏళ్ల తరబడి పార్టీ కోసం చెమటోడ్చిన పాత కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను తీవ్ర నిర్లక్ష్యానికి గురిచేశారంటూ అసంతృప్తి జ్వాలలు రగులుతున్నాయి. పార్టీ నిబంధనలను, స్థానిక క్యాడర్ అభిప్రాయాలను బొందపెట్టి ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకున్నారని సీనియర్ కాంగ్రెస్ నేతలు మండిపడుతున్నారు. అదే విధంగా ఖమ్మం కాంగ్రెస్ వర్గాల్లో జరుగుతున్న ప్రచారం ప్రకారం ఈ నియామకాల్లో స్థానిక మంత్రి తుమ్మల వారుసుడు ప్రధాన అనుచరులే, వారి కోటరీ ఆధిపత్యమే నడిచిందని స్థానిక నాయకులు ఆరోపిస్తున్నారు. మంత్రి కుమారుని ప్రధాన అనుచరుడి సొంత వర్గానికే,వారికి అడుగులకు మడుగులొత్తిన వారికే డివిజన్ అధ్యక్ష పదవులను కట్టబెట్టారని కార్యకర్తలు బహిరంగంగానే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా, ఈ పదవుల పందేరంలో భారీగా మనీ చేతులు మారాయనే జోరుగా ప్రచారం సాగుతుండటం పార్టీ శ్రేణుల్లో మరింత కలకలం రేపుతోంది. అర్హత, కష్టం, నిబద్ధత కంటే మనీ, వ్యక్తిగత విధేయతలకే ప్రాధాన్యత ఇచ్చారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**మాజీ కార్పొరేటర్లలో ఆందోళన, కార్పొరేషన్ టికెట్లపై బెంగే...!**

ఇప్పుడు డివిజన్ అధ్యక్ష పదవులు దక్కించుకున్న వారికే రాబోయే నగరపాలక సంస్థ ఎన్నికల్లో కార్పొరేటర్ టికెట్లు కేటాయిస్తారనే ప్రచారం స్థానికంగా తీవ్రంగా సాగుతోంది. దీంతో తాజా, మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు తీవ్ర ఆగ్రహం, ఆందోళన చెందుతున్నారు. "పార్టీ కోసం కష్టకాలంలో నిలబడి పనిచేసిన కేడర్‌ను పక్కనబెట్టి, కొత్తగా వచ్చి వర్గ రాజకీయాలు చేసే వారికి పదవులు ఇస్తే భవిష్యత్తులో పార్టీ కోసం ఎవరు పనిచేస్తారు?" అని అసంతృప్తి వర్గాలు ఘాటుగా ప్రశ్నిస్తున్నాయి అయితే ఈ వివాదం కాస్తా సోషల్ మీడియా వేదికగా రచ్చరచ్చగా మారింది. కాంగ్రెస్ పార్టీకి చెందిన వివిధ వాట్సాప్ గ్రూపులు, సోషల్ మీడియా వేదికల్లో అనుకూల, ప్రతికూల వర్గాలు పరస్పరం విమర్శలు చేసుకుంటూ పొట్టు పొట్టుగా తిట్టుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక పోస్టులు నెట్టింట వైరల్‌గా మారాయి,పరిస్థితి ఎంతవరకు వెళ్లిందంటే.. తీవ్ర మనస్తాపానికి గురైన కొందరు కార్యకర్తలు, ద్వితీయ శ్రేణి నాయకులు "జై కేసీఆర్.. జై బీఆర్ఎస్" అంటూ నినాదాలు చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. త్వరలోనే బీఆర్ఎస్ పార్టీలోకి పోతామంటూ బహిరంగంగా హెచ్చరికలు జారీ చేస్తుండటంతో కాంగ్రెస్ అధిష్ఠానం ఉలిక్కిపడింది.

**డిసిసి అధ్యక్షునికి ఫిర్యాదుల వెల్లువ, పిసిసి పీఠానికి ఎక్కనున్న రచ్చ**

డివిజన్ అధ్యక్షుల ఎంపికలో జరిగిన అన్యాయంపై జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) అధ్యక్షులు నూతి సత్యనారాయణకు బాధితులు, సీనియర్ నాయకుల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తు తున్నాయి. ఈ విషయంపై స్థానిక నాయకత్వం నుండి సరైన స్పందన రాకపోతే, త్వరలోనే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ (టిపిసిసి) అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను నేరుగా కలిసి నగర కాంగ్రెస్‌లో జరుగుతున్న అక్రమాలు, మంత్రి కుమారుని అనుచరుల జోక్యం, అసలైన కాంగ్రెస్ కార్యకర్తలకు జరుగుతున్న అన్యాయంపై సమగ్ర ఆధారాలతో ఫిర్యాదు చేసేందుకు పాత కాంగ్రెస్ నాయకులు సన్నాహాలు చేస్తున్నారు. అయితే ఈ పరిణామాలు ఇలాగే కొనసాగితే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల సమయానికి నగర కాంగ్రెస్‌లో ఈ స్థాయి వర్గపోరు పార్టీకి కోలుకోలేని దెబ్బ తీసే అవకాశం ఉందని రాజకీయ మేధావులు భావిస్తున్నారు. మంత్రి నుంచి, పార్టీ అధిష్ఠానం నుంచి అధికారిక వివరణ వచ్చి, పాత–కొత్త కలయికను సమన్వయం చేయకపోతే ఖమ్మం నగర కాంగ్రెస్‌లో భారీ వికెట్లు పడటం ఖాయంగా కనిపిస్తోంది. మరోవైపు ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గంలో మంత్రితో పాటు, మంత్రి తనుయుడు పేరుతో అనేక దందాలు, సెటిల్ మెంట్, ఇంకా అనేక విషయాల్లో కలగ జేసుకుంటూ ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్న తీరు ఇప్పుడు పెద్ద తలనొప్పిగా మారింది అనే ఆరోపణలు సర్వత్ర వినపిస్తోంది. ఇప్పటికైనా స్వయంగా మంత్రి తుమ్మల కలగజేసుకొకపోతే అధికార పార్టీకి పెద్ద నష్టం జరగటం ఖాయమని తెలుస్తుంది.

## మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఐజేయూ పిలుపు మేరకు

## వర్కింగ్ జర్నలిస్టుల డిమాండ్స్ డే సందర్భంగా చందానగర్ లో పోటెత్తిన కలం వీరులు

- చందానగర్ పిజేఆర్ స్టేడియం లో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వినతి పత్రం సమర్పించిన రంగారెడ్డి జిల్లా జర్నలిస్టులు.
- రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎండీ సలీమ్ పాషా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి









**రాజేంద్రనగర్, అక్టోబరు 2 (నేటి శుభోదయ) :** టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న వర్కింగ్ జర్నలిస్ట్ ల డిమాండ్స్ డే సందర్భంగా రంగారెడ్డి జిల్లాలోని శేరిలింగంపల్లి నియోజకవర్గం పీజేఆర్ స్టేడియంలో శుక్రవారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా యూనిట్– శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొండ విజయకుమార్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఐజేయూ రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షు డు సలీమ్ పాషా, జిల్లా కార్యదర్శి మేకల సత్యనారాయణ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భం గా గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అంతకుముందు జర్నలిస్టుల సమస్యలపై నేతలు మాట్లాడారు, టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఎండీ సలీమ్ పాషా, కార్యదర్శి మేకల సత్యనారాయణ లు మాట్లాడుతూ జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ, అక్రిడిటేషన్ కార్డులు,బస్ పాసులు, హెల్త్ కార్డులు, ఇన్సూరెన్స్, జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని, విధి నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించి రక్షణ కల్పించాలని నాయకులు కోరారు.పనిచేసే జర్నలిస్ట్ లకు సంబందించిన సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి, పెండిం గ్ సమస్యలను త్వరిత గతిన పరిష్క రించి జర్నలిస్టులకు న్యాయం చేయాల ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో ఈ కార్యక్రమంలో మాజీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఆనంతుల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు మాధవ్ రెడ్డి, అప్పారెడ్డి గూడెం భీమయ్య, భాస్కర్, పాండు యాదవ్, సంయుక్త కార్యదర్శులు సత్యనారాయణ, పగిడిమర్రి సూర్య నారాయణ, ఆంజనేయులు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్, ఉపాధ్యక్షులు దర్పల్లి రవీందర్, నరసింహ రావు, ఎండీ షకీల్,ఈసీ సభ్యులు దర్శనం జంగయ్య, ఇలియాజ్, ప్రణయ్ ముది రాజ్, శేఖర్, కరుణాకర్, కృష్ణ, చేవెళ్ల నియోజకవర అధ్యక్షులు యాదయ్య, రాజేంద్రనగర్ నియోజకవర్గం అధ్యక్షు డు మేకల దామోదర్ రెడి, షాద్ నగర్ నియోజకవర్గ ఎలాక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు నర్సింహా, శేరిలింగంపల్లి నియోజకవర్గ యూనియన్ నేతలు నాగేష్, నరేష్, గోవర్ధన్ రెడ్డి, మల్లేష్, శంకర్, నాగారత్నం, ప్రభాకర్ మహేందర్, భూమేష్, జనం సాక్షి శ్రీనివాస్, మహేందర్, యాసీన్, ఫారుఖ్, ఖాజా, బస్వారాజ్, షారఫొద్దీన్, సతీష్, సల్వేడర్ టిల్లు, ఎలాక్ట్రానిక్ మీడియా కార్యదర్శి విజయ్, ప్రవీణ్, షఫీ, జిల్లాలోని వివిధ ప్రెస్ క్లబ్ ల అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, రవీందర్, మల్లికార్జున్, జగన్, రాము యాదవ్, జిలానీ, జయంత్, మనోహర్, రమేష్, భాస్కర్, విష్ణు, మల్లికార్జున్, షాద్ నగర్, ఇబ్రహీంపట్నం, మహేశ్వరం, చేవెళ్ల, రాజేంద్ర నగర్, ఎల్ బీ నగర్, మహేశ్వరం నియోజకవర్గాలకు చెంది న జర్నలిస్టులు ఎం ప్రేమ్ రాజ్, గద్దె యాదగిరి, కోరని మహేష్, వినయ్ కుమార్, నరసింహ, లతో పాటు పెద్ద సంఖ్యలో జర్నలిస్టు లు పాల్గొన్నారు.

# జిల్లాలో 2 కోట్ల పని దినాలు కల్పించే లక్ష్యం

- జాబ్ కార్డు తీసుకున్న ప్రతీ ఒక్కరూ పనికి రావాలి
- మ్యాప్ లను పరిశీలించిన డీఆర్డీవో కొండపల్లి శ్రీరామ్





**ఖమ్మం, నేలకొండపల్లి, అక్టోబర్ 2, నేటి శుభోదయ** ఈ ఏడాది జిల్లాలో 2.6 కోట్ల పని దినాలు కల్పించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి (డీఆర్డీఓ) కొండపల్లి శ్రీరామ్ తెలిపారు. మండలం లోని కొత్తకొత్తూరు లో శుక్రవారం వీబీ జీ రాంజీ పథకం అవగాహన సదస్సు ను నిర్వహించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన విలేజ్ మ్యాప్, వనరుల మ్యాప్ లను పరిశీలించారు. వివిధ అంశాల పై అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లాలో ప్రతీ కుటుంబానికి 125.పని దినాలు, రోజుకు రూ.308 కూలీ వేతనాలు అందేలా కార్యచరణ ను రూపొందించినట్లు తెలిపారు. కూలీలకు సరిపడ పనులు కల్పించేలా పనులు ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు. దాదాపు జిల్లా వ్యాప్తంగా 6 వేల కోట్ల విలువైన పనులు కల్పించే విధంగా కసరత్తు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతీ ఇంటా ఇంకుడు గుంత, పోలానికి ఒక పంట కుంట, ఊరికో ఊట కుంట వంటి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.చెరువులు పునరుద్ధరణ, బోర్ల రీచార్జ్ వంటి పనులు చేయనున్నట్లు తెలిపారు. ఎల్నినో ప్రభావం కారణంగా జలసిరి కార్యక్రమం ను చేపడుతున్నట్లు తెలిపారు. వర్షాభావ పరిస్థితులలో వ్యవసాయాధికారుల సూచనలు మేరకు సాగు చేయాలని సూచించారు. 18 ఏళ్ల నిండిన ప్రతీ ఒక్కరూ జాబు కార్డు కు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న 15 రోజులలో కార్డులు అందిస్తామన్నారు. జాబ్ కార్డు పొందిన ప్రతీ ఒక్కరూ పని కి రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల వ్యవసాయాధికారి యం.రాధ, మండల పంచాయతీ అధికారి యం.శ్రీనివాసరావు, సర్పంచ్ కళావతి, ఉప సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ, ఈజీఎస్ ఏపీవో అమ్మజాన్, ఈసీ శేషగిరిరావు, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- టి యు డబ్ల్యూ జే (ఐజేయు) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్
- సమస్యల పరిష్కారం కోసం దశల వారి పోరాటం : జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు








**ఖమ్మం, అక్టోబర్ 2, నేటి శుభోదయ :**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు ఇవ్వాలని టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్ డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల ఆందోళనలో భాగంగా టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఖమ్మం జెడ్పీ సెంటర్లో అంబేద్కర్ విగ్రహం వద్ద, జెడ్పిలో మహాత్మా గాంధీ విగ్రహం వద్ద పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి పాత కలెక్టరేట్ మీదుగా జెడ్పిలోని మహాత్మా గాంధీ విగ్రహం వరకు జర్నలిస్టులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సమస్యలు, డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మహాత్మ గాంధీ విగ్రహానికి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మైస పాపారావు అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత పరిష్కరించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని మండిపడ్డారు. జర్నలిస్టుల సమస్యలు, డిమాండ్లు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం దశల వారి పోరాటాలకు కార్యాచరణ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు అందించాలని, ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు ఇవ్వాలని త్వరలో కలెక్టరేట్ ఎదుట జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులతో ధర్నా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సభలో యూనియన్ నేషనల్ కౌన్సిల్ మెంబర్ నలజాల వెంకటరావు, జిల్లా మాజీ అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష, కార్యదర్శులు మామిడాల భూపాల్, పసునూరి మహేందర్, జిల్లా హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, జిల్లా యూనియన్ కోశాధికారి నాగండ్ల శివానంద, ఖమ్మం నగర కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు చెరుకుపల్లి శ్రీనివాసరావు, నంచర్ల జనార్దన చారి, కోశాధికారి ఏలూరు వేణుగోపాలరావు, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నామ పురుషోత్తం, కార్యదర్శి శీలం శ్రీనివాస్, కోశాధికారి పిన్ని సత్యనారాయణ, కెమెరామెన్ అసోసియేషన్ అధ్యక్షులు ఆలస్యం అప్పారావు, ఫోటోగ్రాఫర్ల అసోసియేషన్ అధ్యక్షులు కమటం శ్రీనివాస్ తదితరులు జర్నలిస్టుల సమస్యలను ప్రస్తావిస్తూ పరిష్కరించాలని కోరారు. అనంతరం ఖమ్మం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ ను కలిసి రాష్ట్ర పతి ద్రౌపది ముర్ముకు పంపించాలని డిమాండ్లు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. పెద్ద ఎత్తున జరిగిన ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు మొయినుద్దీన్, పసుపులేటి సత్యనారాయణ, యెగినాటి మాధవరావు, మేడి రమేష్, గోసుల నాగేశ్వరరావు, ఈనాడు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, లాల సాహెబ్, శేషి రెడ్డి, రాజ్ కుమార్, పోటు శ్రీనివాస్, మహంకాళి వెంకట శ్రీనివాసరావు, రజనీ కుమార్ రెడ్డి, నన్నక అప్పారావు, సాక్షి ఉపేందర్, రామారావు, మల్లికార్జున్, ప్రజాపక్షం ప్రసాద్, వినాయక రావు తదితరులు పాల్గొన్నారు. --- పలువురు జర్నలిస్టులు యూనియన్ లో చేరిక ఈ సందర్భంగా చింతకాని మండలానికి చెందిన పలువురు జర్నలిస్టులు క్రాంతి సారధ్యంలో యూనియన్ లో చేరగా వారికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వరరావు, మైస పాపారావు కండువాలు కప్పి స్వాగతించారు. ఒక్కొక్కరిని పరిచయం చేసుకుని అభినందించారు.

# మక్తా మహబూబ్‌పేట్ డివిజన్‌లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు..

**మక్తా మహబూబ్‌పేట్, అక్టోబర్ 02, నేటి శుభోదయ :**
జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతిని పురస్కరించుకుని, మక్తా మహబూబ్‌పేట్ డివిజన్‌లో రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ గుండె గణేష్ ముదిరాజ్, మియాపూర్ డివిజన్ అధ్యక్షులు అకుల లక్ష్మణ్ ముదిరాజ్, మక్తా మహబూబ్‌పేట్ డివిజన్ అధ్యక్షులు "జాజెరావు శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ స్థానిక నాయకులు సుబ్బరాయుడు, రమణా రెడ్డి, రెడ్డమ్మ, శివకృష్ణ, సోను కుమార్ యాదవ్, శ్రీధర్, రాము, చిన్న, భవాని శంకర్, నాగులన్న, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సత్యం, అహింస, శాంతి మార్గాల ద్వారా దేశానికి స్వాతంత్ర్యం



సాధించిన మహనీయుడు గాంధీజీ అని కొనియాడారు. ఆయన చూపిన ఆదర్శాలు, స్వచ్ఛత, సేవాభావం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి దాయకమని, వాటిని అనుసరిస్తూ సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు.

# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు





**నేటి శుభోదయ :** ఇల్లందు ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో శుక్రవారం గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని 18వ వార్డు గాంధీ చౌక్ సెంటర్‌లో మహాత్మా గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్య మహాసభ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై మహాత్మా గాంధీజీకి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహాసభ మండల అధ్యక్షుడు పాబోలు మణికిరణ్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం మహాత్మా గాంధీజీ చేసిన సేవలు, అహింసా సిద్ధాంతం, సత్యాగ్రహ మార్గం దేశ ప్రజలకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మహాసభ పట్టణ అధ్యక్షుడు నరేంద్రుల అను బాబు, మాజీ మండల అధ్యక్షులు ప్రొద్దుటూరు నాగేశ్వర రావు, గౌరిశెట్టి కృష్ణ, మాజీ పట్టణ అధ్యక్షులు అర్వపల్లి రాధాకృష్ణ, చందా భద్రం, పసుమర్తి లక్ష్మణరావు, చందా నాని, రామిడి శంకర్, యెలుగూరి వినోద్, తాటిపల్లి సుబ్బారావు, సంకా సత్య నాగేంద్ర శ్యామ్, చారుగుండ్ల సుబ్బారావు, కొత్తగుండ్ల కుమార్, జొన్నల ఉపేందర్‌నాథ్, దొడ్డ రాజు, మైలవరపు బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ గాంధీ జయంతి వేడుకలలో పాల్గొన్న పి ఎ సి చైర్మన్ గాంధీ..



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 2, నేటి శుభోదయ :** చందానగర్ డివిజన్ పరిధిలోని పి జె ఆర్ స్టేడియంలో గాంధీ విగ్రహం వద్ద మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా సత్యం, అహింస అనే ఆయుధాలతో స్వాతంత్ర్యాన్ని సాధించిన మహనీయుడు, జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతి సందర్భంగా తాజా మాజీ కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి , నార్నెశ్రీనివాస రావు, ఉప్పలపాటి శ్రీకాంత్ లతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని ,గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ,జాతిపితకు ఘన నివాళ్లు అర్పించి ,గాంధీ జయంతి శుభాకాంక్షలు తెలియచేసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పి ఎ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాన్ని అందించిన జాతిపిత, దేశ ప్రజలకు గాంధీజీ అందించిన ఆశయాలు, సిద్ధాంతాలు, కార్యాచరణ, విజయాలను స్ఫూర్తిగా ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ..మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘన నివాళులు అర్పిస్తున్నాం అని గాంధీ తెలియచేశారు.ఆంగ్లేయుల పాలననుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకులలో అగ్రగణ్యుడు. ప్రజలు అతన్ని మహాత్ముడని, జాతిపిత గా గౌరవిస్తారు అని చైర్మన్ గాంధీ తెలియచేశారు. సత్యము, అహింసలు గాంధీ నమ్మే సిద్ధాంత మూలాలు. సహాయ నిరాకరణ, సత్యాగ్రహము అతని ఆయుధాలు. కొల్లాయి కట్టి, చేత కర్రబట్టి, నూలు వడకి, మురికివాడలు శుభ్రం చేసి అన్ని మతాలూ, కులాలూ ఒకటే అని చాటిన గొప్ప మహానుభావుడు అని పి ఎ సి చైర్మన్ గాంధీ కొనియాడారు.గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలు ఎల్లవేళలా అనుసరణీయమని తెలిపారు. దేశ పురోగతికి ఆయన అందించిన సేవలు, ఆశయాలను ప్రతి ఒక్కరూ పునికిపుచ్చుకోవాలని, నేటి యువత ఆయన బాటలో నడవాలని గాంధీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, నాయకులు,కార్యకర్తలు, అభిమానులు ,మహిళ సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620